వాచకం
గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 104 పేజీలు: 10+4 వెల: 6.50

ముంబయిలో భారీవర్షం: పోలింగ్‌కు అంతరాయం 5లో

బైక్‌ను ఢీకొన్న గరుడ బస్సు: ముగ్గురు మృతి, పలువురికి గాయాలు 7లో

## దాదాపు 70 శాతం ఓటింగ్

సాయంత్రం లైన్‌లో ఉన్న వారితో పెరిగిన ఓటింగ్ శాతం

ఇవిఎంల మొరాయింపు, కొన్ని చోట్ల ఆలస్యంగా మొదలు

పోల్ విధులకు 2 లక్షల 94 వేల మంది సిబ్బంది



సోమవారం సిరిసిల్లలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

# పోలింగ్ ప్రశాంతం



చింతమడకలో ఓటు వేసిన కెసిఆర్



మధిరలో ఓటేసిన డిప్యూటీ సిఎం భట్టి



కొడంగల్‌లో ఓటు వేసిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** రాష్ట్రవ్యాప్తంగా ఒకటి,రెండు ఘటనలు మినహా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ప్రజలు ఉత్సాహంగా ఓటేశారు. ఉదయం కాస్త మందకొడిగా పోలింగ్ కొనసాగినా, మధ్యాహ్నం తర్వాత కాస్త పుంజుకుంది. సాయంత్రం 5.30 గంటల వరకు 61.16శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 9.48శాతం పోలింగ్ నమోదైంది. తర్వాత క్రమేణ పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 11.30 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 24.31శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1.30 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 40.38శాతం పోలింగ్ నమోదైంది. తర్వాత 3.30 గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 52.34శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5.30 గంటల వరకు రాష్ట్రంలో 61.16 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల తర్వాత లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అవకాశం ఇవ్వడంతో >>2

## అంతటా మోడీ వ్యతిరేకత

### ఇండియా కూటమి సర్కార్ ఖాయం: సిఎం రేవంత్

**కొడంగల్,మే 13ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు సంభందించి పార్లమెంట్ ఎన్నికలు మా వందరోజుల పాలనకు రెఫరండంగా భావిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.సోమవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వంత నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఓటుహక్కును వినియోగించుకున్నారు.అనంతరం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.5శాతం ఓట్లు వచ్చాయి.ఈ ఎన్నికల్లో అంతకుమించి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు >>2

## సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

టెన్త్‌లో 93.60 %

12వ తరగతిలో 87.98% ఉత్తీర్ణత

రెండోస్థానంలో విజయవాడ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) 10వ, 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను సీబీఎస్‌సీ సోమవారం ప్రకటించింది. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. 12వ తరగతిలో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. విద్యార్థులకు సంబంధించిన ఫలితాల సీబీఎస్ఈ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు సీఈఎస్ఈ 10వ, 12వ తరగతి ఫలితాల కోసం ఎదురు చూస్తుండగా.. సోమవారం సీబీఎస్ఈ ఫలితాలను విడుదల చేసింది. సోమవారం ఉదయం 12వ తరగతి ఫలితాలను ప్రకటించగా.. సాయంత్రం >>2

## స్ట్రాంగ్‌రూమ్‌లలోకి ఇవిఎంలు



ఎక్కడైనా అవసరమైతే పోలింగ్

గతం కంటే పెరిగిన పోలింగ్ శాతం

సిఇఒ వికాస్ రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే13:** రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని, ఎన్నికలకు ప్రజల నుంచి నుంచి మంచి స్పందన లభించినట్లుగా తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ వెల్లడించారు. సోమవారం సాయంత్రం పోలింగ్ సమయం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతల సమస్య తలెత్తలేదని, రాష్ట్రంలో పోలింగ్ శాతం బాగానే నమోదైందని పేర్కొన్నారు. మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారీగా వచ్చారని,ఉదయం నుంచి కూడా పోలింగ్ మంచిగా జరిగిందన్నారు. లోక్‌సభ స్థానాల పరిధిలోని 106 అసెంబ్లీ సెగ్మెంటల్లో సాయంత్రం 6 గంటల తర్వాత కూడా పోలింగ్ జరిగిందని, క్యూలో ఉన్నవారు ఓటు వేసేందుకు అనుమతించామన్నారు. తుది ఓటింగ్ శాతం ఎంత అనేది మంగళవారం వెల్లడిస్తామన్నారు. జిపిఎస్ ఉన్న వాహనాల్లో ఈవీఎంలు తరలిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ అర్ధరాత్రి ఒంటి గంట వరకు జరుగుతుందని తెలిపారు. పోలింగ్ వేళ వివిధ కారణాలతో 38 కేసులు నమోదు చేశామని వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఉండే యాప్‌లలో 415 ఫిర్యాదులు వచ్చాయని, సీ విజిల్ యాప్ ద్వారా 225 ఫిర్యాదులు నమోదయ్యాని పేర్కొన్నారు.,ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.330 కోట్లు అక్రమ సొమ్ము స్వాధీనం చేసుకున్నట్లుగా వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13, 14 వందల కేంద్రాల్లో 6 గంటల తర్వాత పోలింగ్ కొనసాగిందని వెల్లడించారు. తెలంగాణలో సాయంత్రం 5 గంటల వరకు 61.16శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అత్యధికంగా మెదక్‌లో 71.33శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.17శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాట్లు చేసినట్లుగా వివరించారు. ఈవీఎంలు తెల్లవారు జాము వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరతాయని తెలిపారు. భారీ బందోబస్తుతో స్ట్రాంగ్ రూమ్స్‌లో ఈవీఎంలను భద్రపరుస్తున్నామన్నారు. 44 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే రీప్లేస్ చేశామని, సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ శాతం కేవలం అంచనా మాత్రమేని తెలిపారు. రాత్రి 7 గంటల వరకు కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. కచ్చితమైన పోలింగ్ శాతం రేపు మధ్యాహ్నం వరకు తెలుస్తుందన్నారు. జనరల్ అబ్జర్వర్స్ ఇచ్చే నివేదిక మేరకు పోలింగ్‌పై మంగళవారం స్క్రూట్నీ ఉంటుదని,ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమా లేదా అనేది నిర్ణయిస్తామని వివరించారు. గతం కంటే ఈసారి పోలింగ్ శాతం ఎక్కువగా ఉన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు.



సోమవారం పాట్నా సాహిబ్ గురుద్వారాలో సేవలందిస్తున్న ప్రధాని మోడీ

## రెండు ఎన్‌కౌంటర్లలో 11 మంది మృతి

### గడ్చిరోలిలో ముగ్గురు, ఛత్తీస్‌గఢ్‌లో 8 మంది

**గడ్చిరోలి(మహారాష్ట్ర), మే 13:** రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లాలో సోమవారం మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావెఓయిస్టులు మృతిచెందారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారురర. మావోయిస్టుల్లోని పెరిమిలి దళం సభ్యులు కాట్రన్‌గడ్డ గ్రామంలో బసచేసి ఉన్నట్లు సమాచారం అందుకోవడంతో పోలీసులు అటుగా బయలుదేరారు. భమ్రాగడ్‌తాలూకాలో స్థావరంగా ఉంటున్న మావోయిస్టులు తిరుగుబాటుకు పథక రచన చేస్తున్నట్లుగా ఉందని ఎస్‌పి నీలోత్పల్ తెలిపారు. సి-60 కమాండోలు, గడ్చిరోలి పోలీసులు వెంటనే >>2

## కాంగ్రెస్ కోసం పని చేసిన మజ్లిస్

### ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్‌లో ఓటు వేసిన కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,మే 13 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారని, ప్రతిదానికి ప్రధాన మంత్రి నరేంద్రమోడిని ఛాలెంజ్ చేస్తున్నారంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం అని, ఇలాంటి దేశంలో ఎన్నికలు పండగలాటివి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చి ఓట్లు వేశారన్నారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో 62.7శాతం జరిగిందన్నారు. ఈ సారి 65శాతం దాటుతుందని తెలుస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాలలో బిజెపికి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా మోడికి అండగా నిలిచారన్నారు. 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు వేసిన వారంతా ఈసారి బిజెపికి మద్దతుగా నిలిచారన్నారు. యువకులు, మహిళలు ఏకమై బిజెపిని ఆదరించారన్నారు. వాళ్ల నాయకులకే స్థిరత్వం లేదని, వాళ్లు మమ్మల్ని ప్రశ్నించడం హాస్యస్పదంగా ఉందన్నారు. ఎవరైనా తమ స్థాయిని చూసుకుని సవాల్ విసిరితే బాగుంటుందన్నారు. ఎవరనేది జూన్ 4వ తేదిన తెలిసిపోతుందన్నారు. డబ్బులు ఖర్చుపెట్టి దుష్ప్రచారం చేస్తే ప్రజలు హర్షించదన్నారు. మాటలు మేమే కూడా మాట్లాడవచ్చునని, కానీ మాకు కొన్ని పద్ధతులున్నాయని, అబద్దాలు మాట్లాడే అవసరం మాకు లేదన్నారు. ముందు గ్యారెంటీలను అమలు చేయమని చెప్పండి అన్నారు. ఓటింగ్ శాతంతో సంబంధం లేకుండా సికింద్రాబాద్‌లో బిజెపి విజయం సాధిస్తుందని, అందులో అనుమానం లేదన్నారు. అర్బన్ ఏరియాలో ఓటరు లిస్టుకు సంబంధించిన సంస్కరణలు జరగాలన్నారు. ఓటరు లిస్టులను ప్రభుత్వం వెరిఫికేషన్ చేయాలన్నారు. చనిపోయిన ఓటర్ల పేర్లు ఇచ్చినా తొలగించలేదన్నారు. కానీ ఈ రోజు జుబ్లిహిల్స్ నియోజకవర్గంలో వేల ఓట్లను తొలగించారన్నారు. వేల ఓట్లను డిలీట్‌న అని పేర్కొన్న జాబితాను నిన్నరాత్రే మాకు ఇచ్చారన్నారు. కుట్ర పూరితంగా ఈ తొలగింపు ప్రక్రియ జరిగిందన్నారు. ఆధార్‌కార్డుతో ఓటరు కార్డును అనుసంధానం చేస్తే బాగుటుందన్నారు. మా ఇంట్లో నా ఓటు ఒక దగ్గర, మా బాబు ఓటు మరొదగ్గర ఉందన్నారు. >>2



ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్

## ఎపిలో పలు చోట్ల పోలింగ్ హింసాత్మకం

### రెండు చోట్ల కాల్పులు, లాఠీఛార్జి

### బాహాబాహికి దిగిన వైసీపీ, టిడిపి శ్రేణులు

రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికీ కొన్ని ప్రాంతాలు మాత్రం రణరంగాన్ని తలపించాయి. భారీ ఎత్తున మోహరించిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చింది. ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో కాల్పులు జరిపారు. సరిహద్దు భద్రతా బలగాలను సమస్యాత్మక ప్రాంతాల్లో ముందుగానే మోహరింపచేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. గుంటూరు, ప్రకాశం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పలుప్రాంతాల్లో టిడిపి, వైసీపీ శ్రేణులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో ఇరువర్గాలకు చెందిన కార్లు ధ్వంసం అయ్యాయి. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన నేత కారుకు నిప్పు పెట్టారు. తిరుపతి నియోజకవర్గం రామచంద్రపురం బ్రాహ్మణకాలువ సమీపంలో వైసీపీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వారిని అడ్డుకునే ప్రయ్నతం చేశాయి. ఈ విషయం తెలిసిన ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు దాడులకు దిగడంతో సీఆర్‌పిఎఫ్ బలగాలు గాలిలోకి కాల్పులు జరిపాయి. ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేవిధంగా చర్యలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకూరులో వైసీపీ, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ, లాఠీ ఛార్జీ చేసినా ఫలితం లేకపోవడంతో మూడు రౌండ్ల కాల్పులు జరిపిన పోలీసులు. కానిస్టేబుల్‌తో పాటు ముగ్గురికి తీవ్రగాయాలు. సత్యసాయి >>7



సోమవారం కోదాడలో ఓటు వేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పులివెందులలో ఓటేసిన ఏపి సిఎం జగన్





మంగళగిరిలో సోమవారం ఓటేసి సిరా గుర్తు చూపుతున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు, జనసేన అధినేత పవన్ దంపతులు

# పోలింగ్ ప్రశాంతం

>> పోలింగ్ మరింత పెరిగింది. 65 నుంచి 70శాతం వరకు పోలింగ్ పెరగవచ్చునని అంచనా వేస్తున్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం చిన్న కొలువాయిలో ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. గ్రామంలో 100 శాతం ఓటు వేసి అక్కడి ప్రజలు అందరికీ ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో 110 ఓట్లు ఉండగా, ఎవరూ పనులకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉండి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వంద శాతం పోలింగ్ నమోదుపై జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా చిన్న కొలువాయి ఓటర్లను అభినందించారు. తొలిసారి ఓటు వేసేందుకు వచ్చిన యువ ఓటర్లకు ఎన్నికల అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని ఓ పోలింగ్ కేంద్రంలో స్వీప్ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారి ఓటు వేసేందుకు వచ్చిన యువతకు పుష్పగుచ్ఛాలందించి డప్పులతో స్వాగతం పలికారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో పోలింగ్ కేంద్రాలను అందంగా ముస్తాబు చేశారు. పూలతోరణాలు,బెలూన్లు కట్టి అలంకరించారు. ఆదర్శ పోలింగ్ కేంద్రం కావడంతో సరికొత్తగా తీర్చిదిద్దినట్లు అధికారులు వివరించారు. నల్లగొండలో పర్యావరణ రహితంగా కొబ్బరి,అరటి ఆకులు,చిలుకలు,మామిడి తోరణాలతో పర్యావరణ హితంగా పోలింగ్ కేంద్రాన్ని తీర్చిదిద్దారు.

**ఆ ప్రాంతాల్లో 4 గంటలకే ముగిసిన పోలింగ్**

మావోయిస్టుల ప్రాబల్యమున్న ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ (ఆసిఫాబాద్, సిర్పూర్,చెన్నూర్,బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని,భూపాలపల్లి, ములుగు, భద్రాచలం,పినపాక,ఇల్లందు. ఆశ్వరావుపేట, కొత్తగూడెం) సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియగా మిగతా 106 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల తర్వాత కూడా క్యూలో ఉన్నవారు ఓటేసేందుకు అనుమతించారు. దీంతో పలు చోట్ల రాత్రి పొద్దుపోయే వరకు కూడా పోలింగ్ జరిగింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 525 అభ్యర్థులు బరిలో నిలవగా వారిలో 50 మంది మహిళలు ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో 68 మంది జాతీయ,ప్రాంతీయ పార్టీల అభ్యర్థులు కాగా, 285 మంది స్వతంత్రులు ఉన్నారు. అధికంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి 45 మంది పోటీలో ఉండగా తక్కువగా ఆదిలాబాద్‌లో 12 మంది బరిలో నిలిచారు. కాగా, మెదక్ నుంచి 44 మంది.చేవెళ్ల నుంచి 43 మంది బరిలో ఉన్నారు. పెద్దపల్లి నుంచి 42,కరీంనగర్ నుంచి 28, నిజామాబాద్ నుంచి 29, మహబూబ్‌నగర్ నుంచి 31, నాగర్‌కర్నూల్ నుంచి 19, నల్లగొండ నుంచి 22, భువనగిరి నుంచి 39, వరంగల్ నుంచి 40,మహబూబాబాద్ నుంచి 23 మంది ఖమ్మం నుంచి 35 మంది, హైదరాబాద్ లోక్‌సభ సీటు నుంచి 30,మల్కాజ్‌గిరి నుంచి 22 మంది, జహీరాబాద్ నుంచి 19 మంది బరిలో ఉన్నారు. పోలింగ్ ప్రారంభంలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించగా అధికారులు ఎప్పటికప్పుడు సరి చేశారు. ఉదయం మొదట మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాతే... ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మొదట మంద కోడిగా సాగినా సాయంత్రం వరకు పోలింగ్ పుంజుకుంది. మొత్తంగా ప్రశాంతంగా పోలింగ్ సాగింది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 5వేల 19 ఈవీఎం యూనిట్లను ఎన్నికల సంఘం వినియోగించింది.

**ఇంటి వద్దే ఓటు వేసిన 21,690 మంది ఓటర్లు**

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 21,690 మంది ఇంటివద్దే ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ రోజున కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులంతా ఓటు వినియోగం చేసుకునేందుకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రైవేట్ కంపెనీలకు ఎన్నికల సంఘం ఆదేశాలు ఇవ్వడంతో జిల్లాలకు వెళ్లి కార్మికులు,ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది. బందోబస్తు కోసం రాష్ట్రానికి 160 కేంద్ర బలగాలు రాగా,, 60వేల మంది రాష్ట్ర పోలీసులు విధుల్లో ఉంచారు. పొరుగు రాష్ట్రాల నుంచి మరో 20వేల మంది పోలీసులు కూడా విధుల్లో ఉన్నారు. యునిఫామ్‌డ్ ఉద్యోగులు మరో 4వేల మంది అందుబాటులో ఉన్నారు. పోలింగ్ కోసం 87వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు, దాదాపు 20వేల బ్యాలెట్ యూనిట్లు స్పేర్‌గా ఉంచారు. ఎక్కడ ఏ బ్యాలెట్ మొరాయించినా వెంటనే బ్యాలెట్లను మార్చారు. పోలింగ్ విధుల్లో దాదాపు లక్షా 96వేల మంది ఉద్యోగులు పాల్గొన్నారు. సెక్టార్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు 3,522 మంది విధుల్లో ఉన్నారు, ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రంలో 35,809 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఆక్సీలరీ పోలింగ్ స్టేషన్లు 453 సిద్ధంగా ఉంచారు. అత్యల్పంగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కూడా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 25 ఓటర్లు మాత్రమే ఉన్న ప్రాంతాల్లో 11 పోలింగ్ స్టేషన్లు, 50 మంది ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 22 పోలింగ్ స్టేషన్లు, 100 ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో 54 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రాష్ట్రంలో మైక్రో అబ్జర్వర్లు 12,909 మంది విధులు నిర్వహించారు. మొత్తంగా పోల్ విధులు నిర్వహించిన వారు 2లక్షలా 94వేల మంది. అన్ని స్థానాల్లో స్వంత్రులతో పాటు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం ఒక్క హైదరాదాద్‌లోనే పోటీలో ఉంది. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3,32,32,318 ఓటర్లు ఉండగా, వారిలో పురుషులు 1,65,28,366, మహిళలు 1,67,01,192 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,760 మంది ఉన్నారు. మొత్తంగా ఓటర్లలో పరుషుల కన్నా మహిళలు 1,72,826 మంది ఎక్కువగా ఉన్నారు. ఇందులో ఎంత మంది ఓటు హక్కును వినియోగించుకున్నారో పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యాక విశ్లేషణ చేసిన తర్వాతే తెలుస్తోంది.

# కాంగ్రెస్ కోసం పని చేసిన మజ్లిస్

>> రానున్న రోజుల్లో దీనిపై ఆలోచన చేసి చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహించినన్ని రోజులు బిజెపికి ఢోకా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లీస్ కార్యకర్తలు పనిచేశా రన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారన్నారు. ఈ పండగను ప్రజాస్వామ్య పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోడి చెప్పారని, మోడి పేరును నిషేధించడం ఏమిటన్నారు. కాంగ్రెస్ పార్టీ ర్పజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ కుటిలయాత్నాలను ప్రజలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ కార్యకర్తలే వీరి మాటలను సీరియస్‌గా తీసుకోలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తగ్గినా బిజెపికి అనుకూలంగా ఉందని భావిస్తుందన్నారు. మేము ముందుగా చెప్పినట్లుగా, ఈ సారి ఎన్నికల్లో బిజెపికి మంచి ఫలితాలు రానున్నాయన్నారు. మా పార్టీ అభ్యర్థులపై తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేశారన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలే వారే నాయకుల మాటలను పట్టించుకోవడం లేదన్నారు. బిజెపి కార్యకర్తలకు ప్రత్యే దన్యవాదాలు అని తెలిపారు. ఎన్నికలకు ముందు బండి సంజయ్ నేతృత్వంలో వివిధ యాత్రలు చేశాం అన్నారు. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు, అనంతరం పార్లమెంటు ఎన్నికలకు శ్రమించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారన్నారు. ఈ పోలింగ్‌తో బిజెపి తెలంగాణలో కొత్తశక్తిగా నిలుస్తుందనడంతో సందేహం లేదన్నారు. కేంద్ర పార్టీ అనేక రకాలుగా మాకు సహకరించిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి నడ్డా నాయకత్వంలో సంపూర్ణం సహకారం ఉందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి తె.4.20, పుష్యమి మ.1.04,
వర్జ్యం రా.3.07-4.52
దు.ఉ.8.19-9.11, 2) రా.11.50-12.42
శుభసమయం ఉ.6.14-7.57,
సా.6.39-7.37
రాహుకాలం - మ.3.00-4.30

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 475985
2nd Prize Rs.7000/- 58048
3rd Prize Rs.3500/-
02192 07586 14317 19948 29542
57862 71833 81480 85964 90363
4th Prize Rs.200/-
0750 2129 3236 4202 6080 7199 7329
7607 7660 7667
5th Prize Rs.100/-
1309 3355 3503 3802 4284 4505 4531
4866 7708 7742
6th Prize Rs.50/-
0099 2033 3382 4976 6065 8186 9356
0173 2066 3414 5106 6312 8204 9470
0214 2232 3545 5160 6393 8309 9534
0215 2270 3564 5168 6406 8337 9555
0472 2392 3618 5247 7152 8351 9561
0495 2416 3697 5251 7187 8482 9831
0704 2463 3733 5350 7219 8649 9867
0717 2566 3833 5477 7231 8705 9962
1006 2593 4011 5521 7280 8828 9966
1008 2637 4294 5596 7470 8894 9980
1307 2647 4475 5627 7529 8902
1447 2933 4575 5673 7622 8915
1557 2994 4781 5899 7704 8923
1578 3219 4789 5994 7793 9002
1724 3264 4938 6036 7935 9216

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 236627
2nd Prize Rs.7000/- 08110
3rd Prize Rs.3500/-
07658 12976 42651 49296 61236
75206 76429 81226 84372 94857
4th Prize Rs.200/-
0930 1228 6487 7037 7101 7768 8284
8630 9319 9866
5th Prize Rs.100/-
0812 1616 1625 2590 3724 3839 4964
6597 7187 7774
6th Prize Rs.50/-
0141 1677 3468 4837 6339 7411 9204
0181 1789 3497 4849 6425 7544 9362
0206 1794 3620 5003 6452 7580 9387
0223 1813 3670 5062 6502 7594 9596
0340 1904 3723 5110 6591 7643 9615
0343 2009 3755 5143 6613 7843 9689
0351 2017 3782 5247 6616 7890 9701
0399 2041 3802 5381 6691 8278 9728
0595 2060 3837 5607 6788 8389 9759
0650 2300 3870 5726 6875 8493 9979
1052 2644 3980 5895 6958 8496
1134 2663 4417 5900 6979 8707
1201 2740 4503 5982 7055 9040
1371 2978 4732 6130 7212 9084
1489 3337 4757 6242 7391 9096

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 571432
2nd Prize Rs.7000/- 51777
3rd Prize Rs.3500/-
01258 03319 03665 42538 44972
76981 79474 82114 83107 90858
4th Prize Rs.200/-
0689 1758 2145 2945 3039 3418 5168
6571 7903 9575
5th Prize Rs.100/-
0647 2645 3846 4670 5997 7417 7805
8894 8911 9182
6th Prize Rs.50/-
0258 1797 2967 4198 5702 7758 9036
0283 1928 3038 4228 5727 7823 9157
0294 2001 3089 4230 6071 7997 9190
0535 2152 3122 4601 6096 8010 9211
0538 2159 3211 4655 6156 8060 9237
0773 2222 3284 4926 6344 8194 9382
0818 2417 3348 5005 6424 8302 9788
0832 2438 3489 5017 6521 8312 9925
0847 2478 3507 5144 6938 8327 9957
0984 2526 3698 5227 7135 8387 9998
1103 2591 3713 5238 7366 8406
1162 2664 3736 5278 7425 8507
1230 2666 3950 5427 7599 8618
1246 2908 4143 5617 7632 8703
1676 2930 4186 5678 7639 8941

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 742318
2nd Prize Rs.7000/- 61261
3rd Prize Rs.3500/-
00047 14951 18035 25932 26630
27677 49813 64501 64535 80406
4th Prize Rs.200/-
0879 2435 4182 4639 5094 5266 5518
5877 7108 8782
5th Prize Rs.100/-
0128 1410 1533 3008 3414 4077 4210
5810 8934 9876
6th Prize Rs.50/-
0062 1634 3054 4797 6204 7759 9038
0071 1680 3136 4870 6506 7853 9213
0078 1920 3826 5090 6555 7856 9294
0232 1943 3828 5351 6640 7874 9363
0444 1957 3989 5354 6962 7914 9474
0500 1965 4003 5422 7089 7942 9490
0804 1970 4009 5617 7241 8281 9543
0877 2352 4162 5748 7310 8283 9641
0881 2609 4231 5770 7322 8343 9657
0898 2689 4432 5874 7343 8344 9820
0915 2776 4456 5909 7455 8698
1084 2823 4505 5962 7483 8857
1179 2860 4710 5994 7530 8865
1337 2891 4769 6071 7574 8970
1592 2929 4791 6091 7710 8997

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 968404
2nd Prize Rs.7000/- 78846
3rd Prize Rs.3500/-
10859 27083 39046 52128 56158
58024 75994 91363 91957 92136
4th Prize Rs.200/-
0557 2044 5523 8098 8154 8205 8333
8674 9148 9646
5th Prize Rs.100/-
0281 0822 2106 2958 3148 3529 3999
6861 9247 9704
6th Prize Rs.50/-
0215 1464 3118 4121 5261 7391 8112
0385 1477 3119 4133 5448 7460 8239
0480 1509 3172 4173 5550 7561 8313
0722 1532 3181 4216 5558 7599 8628
0830 1577 3221 4270 6067 7631 8629
0907 1975 3254 4347 6181 7700 9245
0919 2025 3362 4375 6205 7756 9402
0920 2166 3438 4576 6262 7796 9686
1006 2320 3454 4635 6439 7797 9745
1026 2734 3480 4653 6751 7865 9770
1029 2786 3520 4848 6803 7911
1046 2812 3627 5067 6858 7929
1089 3008 3869 5080 7228 7930
1096 3071 3997 5148 7350 7989
1210 3092 4025 5223 7351 8104

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 139279
2nd Prize Rs.7000/- 85657
3rd Prize Rs.3500/-
04026 08581 21693 23816 28907
36927 37997 57371 64251 77553
4th Prize Rs.200/-
0493 2455 4335 5541 6094 6422 8351
8390 8482 8484
5th Prize Rs.100/-
0049 0484 0815 5329 5476 6889 7106
8914 9007 9900
6th Prize Rs.50/-
0005 1572 3022 4675 6140 7951 9351
0079 1829 3083 4819 6224 8034 9388
0129 1879 3229 4824 6274 8047 9458
0140 1898 3466 4888 6295 8056 9472
0266 1917 3468 5093 6455 8075 9589
0275 2055 3681 5137 6672 8109 9615
0507 2071 3891 5192 6773 8204 9806
0542 2546 3980 5413 6934 8207 9851
0652 2549 4056 5551 7120 8263 9876
0654 2628 4081 5640 7205 8407 9895
1014 2754 4425 5652 7258 8591
1084 2770 4437 5849 7332 8603
1223 2788 4513 5949 7504 9174
1225 2951 4528 6066 7668 9187
1400 2973 4554 6119 7919 9188

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 644341
2nd Prize Rs.7000/- 99113
3rd Prize Rs.3500/-
03164 17932 18831 25094 27943
42288 67218 74884 94292 98637
4th Prize Rs.200/-
3054 3066 3525 3819 4339 4345 5207
5909 6502 8218
5th Prize Rs.100/-
0087 0826 1996 2532 3736 4346 5255
6408 7723 9334
6th Prize Rs.50/-
0026 1546 3334 4738 6503 7351 9125
0133 1627 3466 5103 6504 7474 9130
0134 1665 3545 5127 6567 7603 9531
0265 1673 3555 5301 6615 7608 9642
0426 2015 3642 5351 6622 7631 9662
0427 2174 3726 5622 6651 7818 9715
0513 2389 3756 5628 6848 7948 9793
0605 2742 3848 5679 6870 8004 9795
0757 2867 3962 5736 6907 8137 9805
0932 2877 3985 5953 6922 8203 9924
0999 3185 4325 5999 7025 8362
1026 3187 4382 6103 7075 8602
1066 3219 4579 6350 7124 8727
1089 3327 4652 6462 7201 8761
1349 3329 4657 6501 7282 9046

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 417526
2nd Prize Rs.7000/- 65081
3rd Prize Rs.3500/-
07866 12798 40069 40103 42919
66550 73319 75906 76701 81309
4th Prize Rs.200/-
0124 0723 2035 2609 4043 5882 5971
6091 9336 9340
5th Prize Rs.100/-
0968 1316 1992 2849 2923 4783 6607
6928 7568 9970
6th Prize Rs.50/-
0174 1473 2735 4321 6278 7735 9096
0393 1609 2816 4483 6320 7844 9132
0450 1660 2907 4575 6450 7921 9181
0560 2030 2931 4786 6463 7986 9294
0625 2156 3017 4929 6486 8064 9297
0658 2172 3290 4977 6714 8085 9391
0711 2221 3426 5436 6779 8151 9595
0782 2239 3434 5546 6828 8328 9678
0866 2332 3941 5705 6877 8419 9739
0917 2338 3956 5805 6975 8480 9802
0924 2376 4024 5837 7021 8715
1068 2389 4053 5959 7046 8904
1109 2398 4056 6056 7080 8939
1325 2617 4166 6110 7127 9087
1379 2659 4174 6244 7310 9093

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 784893
2nd Prize Rs.7000/- 49203
3rd Prize Rs.3500/-
00720 04197 06698 50173 51538
52563 82276 86915 94582 94679
4th Prize Rs.200/-
0061 0630 3117 3936 4400 4999 5504
5794 6429 9062
5th Prize Rs.100/-
0005 0479 1785 4224 4577 5069 5360
5536 7983 9045
6th Prize Rs.50/-
0212 1684 2706 4952 6255 7574 8955
0218 1705 2799 5057 6300 7664 9150
0237 1715 2936 5084 6311 7835 9211
0335 1728 3010 5102 6346 7836 9220
0351 1805 3049 5155 6537 8017 9228
0448 1909 3053 5433 6555 8047 9251
0482 2052 3389 5465 6608 8126 9653
0707 2509 3763 5492 6626 8169 9726
0879 2564 3810 5641 6970 8309 9811
0885 2597 3989 5713 7038 8352 9977
1160 2635 4138 5833 7117 8392
1226 2636 4251 5903 7119 8753
1246 2670 4310 5981 7159 8802
1576 2683 4341 6071 7294 8852
1604 2695 4738 6079 7438 8889

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 334549
2nd Prize Rs.7000/- 73859
3rd Prize Rs.3500/-
04299 24165 34443 37308 49050
60491 65470 67815 74189 88496
4th Prize Rs.200/-
1269 2207 2417 3350 6615 7365 8765
9015 9206 9282
5th Prize Rs.100/-
0014 0802 1863 2203 2662 2887 3723
5610 6682 8593
6th Prize Rs.50/-
0054 1180 1973 3835 5619 7575 9399
0122 1247 2073 4046 5809 7602 9409
0220 1266 2102 4125 5942 7614 9426
0274 1282 2124 4414 5977 7884 9467
0279 1412 2320 4582 6119 7960 9478
0334 1424 2421 4681 6128 8316 9648
0390 1451 2533 4686 6175 8320 9721
0693 1467 2573 4747 6279 8503 9940
0721 1515 2606 4905 6429 8510 9963
0752 1538 2608 4991 6616 8573 9980
0816 1563 2630 4994 6745 8699
0823 1677 2925 5097 6904 8753
0841 1782 3284 5201 6950 8760
1106 1923 3351 5478 7363 8938
1174 1966 3380 5479 7553 9371

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 831857
2nd Prize Rs.7000/- 93728
3rd Prize Rs.3500/-
14632 27389 35480 48797 53637
62935 69638 74412 89505 96461
4th Prize Rs.200/-
0246 0847 3199 3311 5511 5530 5601
5785 6090 8432
5th Prize Rs.100/-
0562 1123 1414 2897 3051 5843 7504
9261 9558 9795
6th Prize Rs.50/-
0058 1588 3042 4912 6499 7514 9101
0084 1764 3075 4921 6527 7631 9463
0366 1878 3376 4984 6551 7664 9584
0408 1951 3791 5073 6644 7672 9629
0548 1967 3808 5189 6665 8008 9661
0603 1995 4141 5358 6810 8041 9704
0941 2322 4320 5377 6883 8115 9814
1019 2465 4411 5749 6979 8445 9900
1043 2488 4492 5756 6983 8548 9913
1054 2572 4535 5769 7005 8555 9925
1073 2588 4678 5837 7305 8590
1085 2708 4734 5894 7321 8645
1238 2809 4844 5928 7344 8710
1386 2951 4845 6081 7357 8963
1390 3019 4866 6150 7508 8987

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 574999
2nd Prize Rs.7000/- 24845
3rd Prize Rs.3500/-
14762 28906 35486 48568 57657
61154 71846 84930 88535 93578
4th Prize Rs.200/-
0301 1339 2264 2416 3372 3389 3721
4987 5033 6482
5th Prize Rs.100/-
1295 2306 3420 4806 5055 5363 6202
7202 7592 9812
6th Prize Rs.50/-
0252 1642 2680 3964 5706 6837 8801
0295 1947 2689 4000 5949 6970 8871
0296 2051 2764 4045 5997 7096 8931
0329 2103 2896 4326 6057 7218 8966
0334 2105 2950 4389 6099 7349 9095
0597 2123 2960 4465 6122 7570 9159
0831 2194 2997 4478 6248 7640 9245
0899 2295 3064 4678 6275 7729 9443
0992 2413 3109 4805 6304 7803 9561
1000 2460 3134 4844 6332 7807 9682
1185 2549 3183 5038 6594 7870
1197 2575 3352 5171 6606 8038
1222 2603 3867 5264 6654 8353
1291 2656 3936 5309 6689 8571
1299 2675 3952 5332 6784 8598

# సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

>> 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 2.12 లక్షల మందికి 90 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. 47,983 మందికి 95 శాతానికి పైగా స్కోరన సాధించారు. అత్యధికంగా తిరువనంతపురంలో 99.75 శాతం, విజయవాడలో 99.60 శాతం, చెన్నైలో 99.30 శాతం, బెంగళూరులో 99.26 %ఉత్తీర్నత నమోదైంది. సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వ తేది వరకు నిర్వహించారు. సీబీఎస్ఈ 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 91.52 శాతం అమ్మాయిలు ఉండగా.. 85.12 శాతం మంది బాలురు ఉన్నారు. పాసైన వారిలో 1.16 లక్షల మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 24,068 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోర్ సాధించారు.ఇక12వ తరగతిలోనూ తిరువనంతపురం మొదటి స్థానంలో నిలిచింది. తిరువనంతపురంలో 99.91%మంది ఉత్తీర్ణత సాధించారు. విజయవాడలో 99.04 శాతం, చెన్నైలో 98.47%,బెంగళూరులో 96.95%ఉత్తీర్ణత నమోదైనట్టు సీబీఎస్‌సీ బోర్డు ప్రకటించింది. సీబీఎస్ఈ 12వ తరగతి వార్షిక పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు నిర్వహించారు.

# రెండు ఎన్‌కౌంటర్లలో 11 మంది మృతి

>> ఆప్రాంతానికిచేరుకుని గాలింపు ప్రారంభించారు. మావోయిస్టులు వెంటనే తేరుకుని కాల్పులు ప్రారంభించారని, దీనితో సి-60 సిబ్బంది అందుకు తగ్గట్లుగా ప్రతిఘటించారని ఎస్‌పి వివరించారు. కాల్పులు విరమించిన తర్వాత ఒక పురుషుడు, ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలె స్పాట్‌నుంచి రికవరీచేసుకున్నట్లు తెలిపారు. వారిలో పరిమిలిదళం ఇన్‌ఛార్జి కమాండర్ వాసుకూడా ఉన్నట్లు చెప్పారు. ఎకె47 రైఫిల్, కార్బైన్, ఇన్సాస్ రైఫిల్, మావోయిస్టుసాహిత్యం వంటివి స్పాట్‌లో లభించాయి. మావోయిస్టులు మార్చి జూన్‌మధ్యకాలంలో తమ కేడర్‌ను పటిష్టం చేసి శక్తివంతం అయ్యేందుకుగాను భారీ దాడులు నిర్వహించేందుకు పథకం వేసారు. గ్రీన్‌కవర్ ఆసరగాచేసుకుని అటవీప్రాంతాల్లో మాటువేసిదాడులకు పాల్పడుతున్నారని ఎస్పీ నీలోత్పల్ తెలిపారు.

**ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మృతి..** ఛత్తీస్‌గడ్‌లోకొనసాగుతున్న మావోయిస్టు గాలింపు చర్యల్లో భాగంగా సోమవారం సెమ్రా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుదాడుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తేలింది. సుక్మాజిల్లా బోటెతెంగో ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు అక్కడికి వెళ్లి స్థానిక పోలీసులతో కూంబింగ్ నిర్వహించాయి. మావోయిస్టులు తారసపడటం ప్రత్యేక టీమ్‌ను చూడగానే కాల్పులు జరిపారని, ప్రతిఘటించేందుకు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది మరణించినట్లు చెపుతున్నారు. అయితే ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు మరికొంతమంది హతమయ్యే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. ఘటనా ప్రాంతంలోపోలీసులు భారీ ఆయుధ డంప్‌ను స్వాధీనంచేసుకున్నారు.

# అంతటా మోడీ వ్యతిరేకత

>> అమలు చేస్తున్నామని,ఆగష్టు 15 నాటికి రైతు రుణమాఫీ అమలు చేస్తామని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా మా వందరోజుల పాలనకు రెఫరెండంగా భావిస్తామన్నారు.బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందిని,సెప్టెంబర్ 17,2025తో మోదీ 75 ఏళ్ళు నిండుతాయని,ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తెల్చుకోవాలన్నారు.దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జోస్యం చెప్పారు.మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ,ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరని,బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తుంది..అలాంటప్పుడు 400 సీట్లు ఎట్లా సాధ్యమవుతుందని ప్రశ్నించారు.13 ఏళ్ళు సీఎంగా,10 ఏళ్ళు పీఎంగా పని చేసిన మోదీ..మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్ధం చేసుకోలేదని విమర్శించారు.దేశంలో మత పరమైన రిజర్వేషన్‌లు లేవని,సామాజికంగా వెనుబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్‌లు అమలులో ఉన్నాయని తెలిపారు.ముస్లీం రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడం లేదని,దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు.ఇండియా కూటమి పేరుతో మేము ప్రజలను ఓట్లు అడుగుతుంటే..మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతుందని,ఎవరు నామ్ దార్..ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తుందన్నారు.ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.దేశంలో మోదీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని,మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు.బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ ఫిర్యాదు చేయదని,కానీ ఒక వీడియో వైరల్ కేసులో మాపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని,ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు.బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా అని ప్రశ్నించారు.కాంగ్రెస్‌కు అదాని,అంబానీ డబ్బులు ఇస్తున్నారని అంటున్న మోదీని ఒక్కటే అడుగుతున్నా..ఈడీ,సీబీఐ,ఐటీ అధికారులను పంపి అదానీ,అంబానీల ఆఫీసులు,ఇళ్ళపై సోదాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.రైతు బంధు ఎలా ఇచా్చమో..ఆగష్టు 15లోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు.రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదని,పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తుందని ఆరోపించారు.

## వార్తాఫలం

**మేషం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.

**వృషభం :** దూరపు బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మిథునం:** బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తగాదాలకు దూరంగా వుండడం మంచిది.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.వస్త్రాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కన్య :** దగ్గర వ్యక్తులు కీలక విషయంలో సహకరిస్తారు. సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి.

**తుల :** స్నేహ పరిచయ బాంధవ్యాలు మెరుగుపడతాయి. కుటుంబ సభ్యులతో కొన్ని ముఖ్య విషయాలు చర్చిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది.

**ధనుస్సు:** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. క్రీడల యందు ఆసక్తి కలిగివుంటారు.

**మకరం :**ఆర్థిక సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. తగాదాలకు దూరంగా వుండండి.

**కుంభం :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం పొందుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం హైదరాబాద్‌లో ఓటేసి సిరాగుర్తును చూపిస్తున్న చిరంజీవి దంపతులు, మోహన్‌బాబు, రామ్‌చరణ్, అల్లుఅర్జున్, ఎన్టీఆర్, రాజమౌళి దంపతులు

# ఓటు వేసిన సినీ ప్రముఖులు

## ఓటు హక్కు కాదు, బాధ్యత అని వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్‌లో పలువురు సినీ ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో సినీ నటులు, దర్శకులు, నిర్మాతలు, ఇతర విభాగాలకు చెందిన వారు తమ కుటుంబాలతో కలిసి వచ్చి ఓటు వేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.
ఆయనతో పాటు, సతీమణి సురేఖ, కుమార్తె సష్మిత కూడా ఓటు వేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటు మన హక్కే కాదన్న చిరంజీవి అది మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఓటు వేశారు. దేశ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాని సూచించారు. సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్ వాకర్స్ టౌన్ హాల్‌లో దర్శకుడు కమ్ముల శేఖర్ కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. ప్రతీ పౌరుడు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. నానక్‌రామ్‌గూడలో హీరో నరేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ ఓబులరెడ్డి పాఠశాలలో నటుడు జూనియర్ ఎన్టీ రామారావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో సినీ దర్శకులు రాఘవేంద్రరావవు, సినీ నటుడు మంచు మనోజ్ ఓటు వేశారు. అలాగే మంచు మోహన్‌బాబు, మంచు విష్ణువర్ధన్, నటుడు నాగచైతన్య, దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి దంపతులు, దర్శకుడు తేజా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఎపి, ఒడిశాలోనూ ఘర్షణలు, ఉద్రిక్తత

## బెంగాల్‌లో బిజెపి అభ్యర్థి కాన్వాయ్‌పై రాళ్లదాడి

### పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు

### పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయని అల్లరిమూకలు

### సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31% పోలింగ్




# నాలుగో విడత హింసాత్మకం

**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో విడత జరిగిన 96 నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31శాతం పోలింగ్‌నమోదయింది. పదిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 నియోజకవర్గాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలోని కొన్ని నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో అక్కడక్కడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇవిఎంలను ఎత్తుకెళ్లడం, కొన్ని చోట్ల ఇవిఎంలు మొరాయించడం, రాజకీయ పార్టీల కార్యకర్తలు గ్రామాల్లో పరస్పరం దాడులకు దిగడం వంటి సంఘటనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సంఘం వివరాలప్రకారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతానికి 62.31శాతం పోలింగ్‌జరిగిందని తేలింది. జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ ఓటింగ్ నమోదయింది. 35.75శాతం మాత్రమే ఉన్నాయి. పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా అంటే 75.66శాతం పోలింగ్ జరిగింది. ఇతర రాష్ట్రాలపరంగా ఆంధ్రప్రదేశ్‌లో సాయంత్రం ఐదు గంటలప్రాంతానికి 68.04 శాతం, బీహార్‌లో 54.14 శాతం, జార్ఖండ్‌లో 63.14శాతం, మధ్యప్రదేశ్‌లో 68.01శాతం, మహారాష్ట్రలో 52.49శాతం, ఒడిశాలో 62.96శాతం, తెలంగాణలో 61.16శాతం, ఉత్తరప్రదేశ్‌లో 56.35శాతం చొప్పున నమోదయ్యాయి. హైదరాబాద్‌లో బిజెపి అభ్యర్థి మాధవీలత ఓటర్ల స్లిప్పులను తనిఖీచేయడం, వారిని బురఖాలు తీయాలని ఒత్తిడిచేయడంతో రిటర్నింగ్ అధికారి ఆమెపై కేసునమోదుచేయాలని ఆదేశించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే టిడిపి వైఎస్సార్సీపీ పరస్పరం దాడులకు దిగాయి. పల్నాడు, కడప, అన్నమయ్య, చిత్తూరు, కోనసీమ వంటి జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి. వేమూరు, దర్శి, ఇచ్ఛాపురం, కుప్పం, మాచెర్ల, మార్కాపురం, పాలకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో అల్లర్లు జరిగాయి. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ ఓటరుపై చేయిచేసుకోవడంతో కేసునమోదుచేసి పోలింగ్‌ముగిసేంతవరకూ గృహనిర్భంధంలో ఉంచాలని ఆదేశాల జారీ అయ్యాయి. రైల్వే కోడూరులో దళవాయిపల్లిగ్రామంలో ఇవిఎంను ధ్వంసంచేసారు. ఇదేవిధంగా ఆంధ్రలో పలుచోట్ల హింసాత్మక సంఘటనలకు దారితీసాయి. ఉత్తరప్రదేశ్‌లలో కొన్ని చోట్ల పోలింగ్‌ను బహిషనకరించారు. షాజహాన్‌పూర్‌లోని కొన్ని గ్రామాల్లో రోడ్లసౌకర్యంలేదని, అభివృద్ధిలేదని నిరసన తెలుపుతూ పోలింగ్‌బహిష్కరించారు. పశ్చిమబెంగాల్‌లోని ఎనిమిది నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగాయి. టిఎంసి బిజెపి అభ్యర్థుల మద్దతుదారులు పలుచోట్ల ఘర్షణలకు దిగారు. బీర్‌భుమ్, బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభస్థానాలపరిధిలో భారీ ఎత్తున అల్లర్లు జరిగాయి. బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగింది. ఎన్నికల సంఘం ఇక్కడ 1088 ఫిర్యాదులు వచ్చాయని, ఇవిఎంల పనిచేయకపోవడం ఏజెంట్లను బూత్‌ల్లోకి రానీయకపోవడం వంటి ఫిర్యాదులువచ్చినట్లు ఎన్నికలసంఘంప్రకటించింది. బర్ధమాన్ దుర్గాపూర్ అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రెండుచోట్ల రాళ్లదాడిజరిగింది. బీర్‌భుమ్ పరిధిలోకి వచ్చే నానూర్‌లో బిజెపి కార్యకర్తలు టిఎంసి కేడర్‌తో ఘర్షణకు దిగారు. పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయడంలేదని వాదులాట జరిగింది. కృష్ణనగర్ నియోజకవర్గంలోని చాప్రా ప్రాంతంలో బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్దతుదారులను దాడిచేసి కొట్టినట్లు ఫిర్యాదులు వచ్చాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ ఇద్దరు గాయాలయిన వ్యక్తులను చాప్రా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి ఫిర్యాదుచేసారు. టిఎంసి, బిజెపి, కాంగ్రెస్ సిపిఐఎం కూటమి వేరువేరుగా ఫిర్యాదులు చేసాయి. ఓటర్లను భయపెట్టి భౌతిక దాడులకు దిగి ఏజెంట్లను రానీయకుండాచేసారని పలుచోట్ల ఫిర్యాదులుచేసుకున్నారు.
ఒడిశాలో కూడా అనేక చోట్ల ఇవిఎంలు మొరాయించాయి. 65 బ్యాలట్ యూనిట్లు 83 కంట్రోల్ యూనిట్లు, 110 వివిపాట్‌లను మార్చినట్లు ఎనినకల అధికారులు తెలిపారు. ఒడిశాలో విధినిర్వహణలో అలక్ష్యం ప్రదర్శించినందుకుగాను ఇద్దరు పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సంఘం సస్పెండ్‌చేసింది. జార్ఖండ్‌లో సెక్యూరిటీ దళాలు మావోయిస్టుల కట్టడిని భగ్నంచేసాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా అడ్డుకుంటున్నారన్న వార్తలతోఅప్రమత్తం అయ్యారు. సోనాపి, మోరాంగ్‌పాంగా ప్రాంతాల్లో వెస్ట్ సింఘ్‌భుమ్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మావోయిస్టుల అలికిడి సమాచారంరావడంతో రక్షణ దళాలు అప్రమత్తం అయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఓటింగ్‌ప్రశాతంగంగాముగిసింది. అబ్దుల్లా కుటంబీకులు మొత్తం శ్రీనగర్ నియోజకవర్గంలో ఓటువేసారు. నాలుగో విడతలో తెలంగాణలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 25, ఉత్తరప్రదేశ్ 13, బీహార్ ఐదు, జార్ఖండ్ నాలుగు, మధ్యప్రదేశ్ ఎనిమిది, మహారాష్ట్రలో 11, ఒడిశాలో నాలుగు, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానంలో ఎన్నికలు జరిగాయి. నాలుగు విడతలు పూర్తయ్యేసరికి మొత్తం 379 స్థానాల్లో పోలింగ్ పూర్తి అయింది. మిగిలిన స్థానాలకు ఈనెల 29, 25, జూన్ ఒకటి తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి మూడుదశల్లో పోలింగ్‌శాతం తొలతి విడత 66.14శాతం, రెండో విడత 66.71శాతం, మూడో విడత 65.68శాతం చొప్పుననమోదయింది.



## కొడంగల్‌లో ఓటు వేసిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**కొడంగల్,మే 13ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొడంగల్ నియోజకవర్గంలోని కొనసాగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకరవ్గంలోని మద్దూర్ మండలం లోని పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించగా పోలింగ్‌కు కొద్దిసేపు అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల దాకా కొనసాగింది. మధ్యాహ్నం 1 గంట వరకు 45శాతం పోలింగ్ కొనసాగగా సాయంత్రం 5 గంటల వరకు 65.54శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు. కాగా సీఎం రేవంత్‌రెడ్డి భార్య, కూతురుతో కలిసి హైద్రాబాద్ నుంచి నేరుగా కొడంగల్‌కు చేరుకొని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల 237 పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకోగా మాజీ ఎమ్మెల్యే పట్నం నపనరేందర్‌రెడ్డి కోస్గి మండలంలోని మీర్జాపూర్‌లో భార్యతో కలిసి ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ఇదిలావుండగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణమ్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. కాగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డిలు ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కొడంగల్ పట్టణానికి చెందిన అశోక్‌కుమార్ కులకర్ణి, శీలాదేవి దంపతుల పెద్ద కుమారుడు కర్నాల్ రవికుమార్ మొదటిసారి కొడంగల్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆర్మీలో ప్రస్తుతం శ్రీనగర్‌లో కర్నాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన గతంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోగా ప్రస్తుతం ఓటు వేసే సమయానికి కొడంగల్‌కు రావడంతో మొదటిసారి ప్రత ్యక్షంగా ఓటుహక్కును వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



సోమవారం ఓటేసి సిరా గుర్తును చూపుతున్న మంత్రి పొన్నం దంపతులు, మాజీ మంత్రులు కెటిఆర్ దంపతులు, హరీశ్‌రావు దంపతులు, ఈటల రాజేందర్ దంపతులు

## దేశ భవితకు భరోసానిచ్చేది ఓటు హక్కు

### టిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం కుల మత వర్గాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ సమానంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిందని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం ఆయన హైదరాబాద్ చిరాక్ పబ్లిక్ స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితకు భరోసానిచ్చే ఓటును నిస్వార్థంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకుని సమర్థ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించి ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలనీ, ముందు ఓటు వేసిన తరువాతనే ఇతర పనులు చూసుకోవాలని చెప్పారు. కాగా, ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. తిరుగు ప్రయాణంలోనూ అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా సజ్జన్నార్ వెల్లడించారు.

## హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు

**మలక్‌పేట, మే 13 ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు అయిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సైదాబాద్ డివిజన్ అస్మాన్‌ఘడ్‌లోని హోలీ మదర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 64 కేంద్రానికి హైదరాబాద్ పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవిలత విచ్చేసి పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి వచ్చిన మైనార్టీ మహిళ నిఖాబ్‌ను తీయమని చెప్పడంతో బిఎల్ఓ అభ్యంతరం వ్యక్తం చేస్తూ మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. క్రైం నెంబర్ 186/2024, అండర్ సెక్షన్ 186, 171(సి), 505(1)(సి) ఐపిసి సెక్షన్ 132 ఆఫ్ ఆర్‌పి యాక్ట్ క్రింద కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు..

### హైదరాబాద్‌లో మాధవీలత, అక్బరుద్దీన్ ఒవైసీ


### మల్కాజ్‌గిరిలో సునీత... చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్, మే13,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థులకు విచిత్ర పరిస్థితి నెలకొంది. తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు. దీనికి కారణం వేరే నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉండటమే. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున అభ్యర్థిగా పోటీ చేసిన మాధవీలత తమ సొంత నియోజకవర్గంలో ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. మాధవీలత ఇళ్లు ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని మహేంద్ర హిల్స్‌లో ఉండటమే కారణం. ఇది మల్కాజ్‌గిరి నియోజవకర్గంలోకి వస్తుంది. ఫలితాంగా ఈమె తన ఓటును తనకు వేసుకోలేకపోయారు.
అలాగే హైదరాబాద్ ఎంపి అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ నివాసం రాజేంద్రనగర్ పరిధిలో ఉంది. ఈప్రాంతం చేవెళ్ల నియోజకవర్గంలోకి వస్తుంది. అక్కడ ఎంఐఎం పార్టీ అభ్యర్థి ఎవరూ బరిలో లేరు. దీంతో తన ఓటు వేరొకరికి వేయాల్సి న పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. ఆమె ఓటు తాండూరు అసెంబ్లీ పరిధిలో ఉంది. ఆప్రాంతం చేవేళ్ల నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నందున తన ఓటు తాను వేసుకోకుండా ఇతరులకు వేయాల్సి న పరిస్థితి నెలకొంది. అలాగే చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు ఉంది. ఇది మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గంలోకి రావడంతో తన ఓటును వేరే వారికి వేయాల్సి న పరిస్థితి నెలకొంది.



సోమవారం కాగజ్‌నగర్‌లో కాలితో ఓటు వేస్తున్న దివ్యాంగుడు

## దున్నపోతుపై వచ్చి తొలి ఓటువేసిన యువకుడు



**పాట్నా, మే 13:** జీవితంలో తొలి ఓటు వేసిన ఒక యువకుడు ఈ సందర్భం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోఎవాలనివనిఊత్నరీతిలోపోలింగ్‌కేంద్రానికి వెళ్లాడు. దున్నపోతుపై పోలింగ్‌కేంద్రానికిచేరుకుని ఓటు హక్కు వినియోగించుకున్నాడు. బీహార్ రాష్ట్రంలోనిఉజియార్‌పూర్ లోక్‌సభ స్థానంలో ఈఘటన చోటుచేసుకుంది. సమస్తిపూర్‌జిల్లాలోని ఉజియార్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికిచెందిన యువకుడికి ఇటీవలే ఓటుహక్కువచ్చింది. దాంతో తన తొలి ఓటు ఎప్పటికీ గుర్తుండిపోవాలని కొత్తగా ఆలోచించాడు. నల్లచొక్కాగ్రేకల్ ప్యాంట్‌ధరించి తనకు ఆకుపచ్చ తలపాగా చుట్టి దున్నపోతుపై పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటువేసాడు. దున్నపోతు తలకు కూడా ఆకుపచ్చ తలపాగా చుట్టాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దానితో నెటిజన్లు పోస్టులు కూడా వెల్లువెత్తించారు.

వార్త

ఒక మంచి పనిచేసి ఊరుకో. దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ఇదేనా ప్రజాస్వామ్యం?

ఎలాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచి వారుగా జీవించాలని త్రికరణశుద్ధిగా కొందరు భావించేవారు ఉన్నా పరిస్థితుల ప్రభావం వారిపై కూడా అలాంటి ముద్ర పడుతున్నది. ఇక మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను ఎలా మోసం చేద్దామా? అనే ఆలోచనలతో ఉన్నా వారికి ఆ అవకాశాలు రాక మంచి వారిగా మిగిలిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల తీరు పరిశీలిస్తే కొందరు నేతలు వ్యవహరించిన తీరు ముఖ్యంగా పోలింగ్ రోజు కోట్లాది రూపాయలు పంపిణీ చేసిన తీరు చూస్తే ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది. దౌర్జన్యాలకు కూడా వెనుకాడలేదు. ఒకపక్క ఎన్నికల అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినా, ఎప్పటికప్పుడు సిసికెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నా ఈ దురాగాతాలు ఆగలేదనే చెప్పాలి. ఓటుకు వెలకట్టి వేలాదిరూపాయలు చెల్లించేదుస్సంస్కృతి ఈసారి కూడా ఈ ఎన్నికల్లో బయటపడింది. కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా బెరుకు, జంకు లేకుండా పంపిణీ కార్యక్రమాలు యధేచ్ఛగా కొన్ని ప్రాంతాల్లో కొనసాగించారు. ఎన్నికల నిబంధనలను అధికారంలో ఉన్నవారు సైతం పట్టించుకోవడం లేదనే వార్తలు వెలువడుతున్నాయి. మద్యం ఏరులా పారించారు. వాహనాలు ఇష్టానుసారంగా తిప్పారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు కొన్ని పార్టీలకు కార్యకర్తల్లాగా వ్యవహరించడం ఆవేదన కలిగిస్తున్నది. ఒకపక్క ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటున్నా పదవుల నుంచి తప్పించి ఇతర జిల్లాలకు బదలీ చేయడమో లేక సస్పెండ్ చేయడం లాంటి తీవ్ర చర్యలకు ఒడిగడుతున్నా వెనుకడుగు వేయడంలేదు. ఇక ప్రజలు కూడా ఓటు వేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచనవైపు మొగ్గుచూపేవారు పెరిగిపోతున్నారు. అనేక ప్రాంతాల్లో పలానా పార్టీవారు ఓటుకు ఇంత డబ్బు ఇచ్చారు? మీరెంత ఇస్తారని ప్రత్యర్థి పార్టీని డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారు. ఇక రవాణా ఖర్చుల కోసం ఇతర వ్యయాల కోసం కూడా డిమాండ్ చేసి తీసుకునే వారు మరికొందరు.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన దానికన్నా ఇరవై, ముప్పైరెట్లు ఖర్చు పెట్టాల్సివస్తుందని అభ్యర్థులే వాపోతున్నారు. యాభైవేల రూపాయల కట్ట ఇప్పినంత సేపు కూడా ఉండడం లేదని క్షణాల్లో పంపిణీ అయిపోతున్నదని అభ్యర్థి వ్యాఖ్యానిస్తున్నారు. ఒకరిని చూసి ఒకరు పోటీ పడి ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో వందకోట్ల రూపాయలు వ్యయం దాటిన విషయం కూడా చెప్తున్నారు. ఇలా డబ్బులు పంపిణీ చేసిన వారు కొన్ని నియోజకవర్గాల్లో డబ్బులు తీసుకున్నవారితో దేవునిపై ప్రమాణం చేయిస్తున్నారు. మరికొందరు ఏకంగా దేవాలయాలకే తీసుకువెళ్లి అక్కడ దీపం వెలిగించి దీపం పై ఒట్టుపెట్టిస్తున్నారు. మరి కొందరు పసుపు బియ్యంతో ప్రమాణాలు చేయిస్తున్నారు. మొత్తం మీద ఎన్నికలఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం మంచిదికాదు. కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టినవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడంసహజం. ఇలా రాజకీయ అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలు కూడా కారకులని విమర్శించే వారూ ఉన్నారు. 'పసరంబు దొంగదైనా పసరికాపరి తప్పు, ప్రభువు దుష్టుడైనాప్రజల తప్పు' అన్నట్టుగానే ఇలా కోట్లాది రూపాయలు వ్యయంచేసి నేరచరితులు, అవినీతి పరులు అందలం ఎక్కడంలో ప్రజల పాత్ర కీలకమని భావించేవారు ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలంటే హింసకు లైసెన్సుగా మారిపోయింది. రాజకీయానికి, రౌడీయిజానికి ఆయా ప్రాంతాల్లో విడదీయరాని బంధం ఏర్పడుతున్నది. దీంతో కొన్ని ప్రాంతాల్లో నిజాయితీగా ఓటు వేయాలనుకుంటూ డబ్బు తీసుకోవడానికి నిరాకరిస్తే ప్రత్యర్థి పార్టీకి చెందినవారిగా భావిస్తూదాడులకు తెగబడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ప్రభుత్వం ప్రజలకు ఓటు విలువ గూర్చి అవగాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణులకు అంతగా చేరడంలేదనే చెప్పొచ్చు. ఎన్నికలు వస్తే ఓట్ల పండుగగా భావించి తమకు డబ్బులు ఇస్తారు అనేభావన ఇప్పటికీ ఎంతోమంది అమాయక గ్రామీణుల్లో నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో డబ్బు కోసం ధర్నాలు కూడా చేస్తున్నారు. ఇక మధ్య తరగతి, ఆపై తరగతులకు చెందిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. మనం ఒక్కరం ఓటు వేయకపోతే జరిగేదేముంది? అన్నట్లుగా ఓటింగ్‌కు రావడం లేదు. అందుకే గత పదిహేడు సార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఇప్పటివరకు డెబ్భై శాతం పోలింగ్‌కు చేరుకోలేదు. ముప్పైశాతం మంది ఓటర్లు పోలింగ్‌కు దూరంగానే ఉంటున్నారు. విద్యార్థులు, యువత పోలింగ్ రోజును సెలవు దినంగా భావించి విహారయాత్రలకు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. వారికి అధికారాన్ని ఇచ్చేది ఓటుహక్కు.దాన్ని యుక్తాయుక్త విచక్షణతో తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత గురించి, ఓటు విలువను గూర్చి ప్రజల్లో చైతన్యం మరింతగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా కొత్తచట్టాలు, నిబంధనలు రూపొందించకపోయినా ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటు ప్రజల్లో చైతన్యం, ఇటు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా శిక్షల నుంచి తప్పించుకోలేరనే సంకేతాలు పంపగలిగితే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

# ప్రజల సమస్యలా, రాజకీయాలా! ఏవి ముఖ్యం?

**ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

బి. లలితానంద ప్రసాద్

ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారానికి ఎన్నికలు తప్పని సరి. ఎన్నికలు రాజకీయాలు అవిభాజ్యం. వీటి పరమార్థం ప్రజల సమస్యల పరిష్కారం. తద్వారా వారి జీవన ప్రమాణాల మెరుగుదల. ప్రజలందరి అందునా మరీ ముఖ్యంగా అట్టడుగు వారి జీవన స్థితిగతుల్ని మరింత ఉత్తమంగా ఉన్నతంగా ఉండేందుకు ప్రయత్నించడం.ఆయా రాజకీయ పక్షాల వారి నేతల సమస్త ఆలోచనలు, విధానాలు, ఆచరణలు ఈ లక్ష్యం దిశగాఉండాలి. ఎప్పటిలాగానే గత సంవత్సరం కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల ముందు తర్వాత ఇప్పుడు ఈ సాధారణ ఎన్నికలలో సర్వత్ర జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ప్రజలు వారి సమస్యలు పూర్తిగా పక్కకు వెళ్లాయి. సమస్తం కేవలం రాజకీయాల కేంద్రంగా అనుక్షణం పరిభ్రమిస్తున్నాయి.దీనికి ఏదో ఒకటి, అరా వామపక్షాలు లాంటివి తప్ప ఏరాజకీయ పక్షం మినహాయింపు కాదనేది కటికవాస్తవం. ఆఖరికి ప్రజాప్రయోజనాలు పరిరక్షించాల్సిన మీడియా సైతం దీనికి అతీతం కాకపోవడం ఎంతైనా విచారకరం. అవి ఎవరి చేతుల్లో ఉన్నాయో వారికి అనుగుణంగానే అన్నివిధాలా ప్రవర్తిస్తాయి అనడానికి ఇవి నిదర్శనం. నిజానికి నేడు మనదేశంలో సమస్యలకు కొదవలేదు. అవి పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ధరల పెరుగుదల, సరైన పోషకాహారం, విద్య, వైద్యం లాంటి అత్యవసరాలు కొరత, సర్వత్రా నెలకొన్న అవినీతి, అలసత్వం, ద్విగుణీకృతం అవుతున్న ప్రాంతీయ సమానతలు, మౌలిక సదుపాయాల కొరత, నానాటికీ పెరుగుతున్న రుణభారం, పౌర జీవనంలో శృతిమించిన వివక్షతలు, సామాజిక జీవనంలో అవాంఛిత మత ప్రమేయం, ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం హరించడం, అమాయకులపై నిర్హేతుక దాష్టికం, ప్రభుత్వ అంగాల దుర్వినియోగం, సహజీవనం సమ భావనలకు తూట్లు పొడవడం, ఆశ్రిత కుబేరులని కాపాడిపెంచడం, నిష్కారణంగా అమాయకులపై దమన కాండ, నిరంకుశ ఏక వ్యక్తిస్వామ్యం, సమస్త విలువల నైతికత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడం లాంటివి అనేక ప్రజల బతుకులను అతలాకుతలం చేస్తున్నాయి నిత్యం. వారి దైనందిన జీవనాన్ని పలు రూపాల్లో దుర్భరం గావిస్తున్నాయి. వెరసి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికతత్వం, సమాఖ్యవ్యవస్థలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాటి పట్ల రాజకీయపక్షాల వైఖరి ఏమిటి? అసలు వీటి పట్ల వారికి ఏమైనా అవగాహన ఉందా? ఉంటే ఏమిటి? వీటిని గాని వీటిలో కొన్నింటినైనా వీరు ఏవిధంగా పరిష్కరించాలి అనుకుంటున్నారు? ప్రస్తుతం ఉన్న వాటికి ఎలాంటి మెరుగైన ప్రత్యామ్నాయాలు చూపించదలుచుకున్నారు? వీటిని తగు రీతిలో పరిశీలించి, విశ్లేషించి నివారణకు అవసరమైన తరుణోపాయాల విధానాలు ఏమిటి? వాటిని అమలుపరచడానికి తగిన కార్యాచరణ, అవసరమైన నిధులు సమకూర్చుకోవడం లాంటి వాటికి ఏ రాజకీయపక్షం అయినా ఏమాత్రమైనా సమగ్రంగా నిర్మాణాత్మక ప్రయత్నాలు చేస్తుందా? కానప్పుడు చేయనప్పుడు వీరి రాజకీయాలకు వీటి అస్తిత్వానికి అర్థం ఏమిటి? ఇలాంటి సవాలక్ష నిలదీసే ప్రశ్నలకు వీరి బదులు ఏమిటి? ప్రజాసమస్యలు పట్టని ఈ రాజకీయాలకు పరమార్థం ఏమిటి? రాజకీయాలు కేవలం అధికార కైవసం, అక్రమంగానైనా నిలబెట్టుకోవడం కోసమేనా?వీటి పర్యవసానంగా అంతర్జాతీయంగా వివిధ రకాల సూచికలలో మనదేశం అట్టడుగున ఉండడం సర్వసాధారణం అయింది. అది మానవ అభివృద్ధి సూచిక అయినా, బాలలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్యం, పౌష్టికాహార అందుబాటు,బాలల వయసు, ఎత్తు, బరువుల దామాషాలకు సంబంధించింది ఏదైనా, మీడియా స్వేచ్ఛ అయినా, ఆర్థిక అంతరాలకు సంబంధించినా అదే అత్యంత కింది స్థాయి. పర్యవసానంగా తలసరి ఆదాయం, వినియోగం,



ఉత్పత్తిలో కూడా ఇదే అధ్వాన్నపరిస్థితి. ఇదిఅది అనికాదు. అన్నింటా ఒకే తీరు. పొరుగు చిన్న దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువన ఉండడం శోచనీయం. తలసరి ఆదాయం పరంగా 2022-23లో 189 దేశాల సరసన మన దేశం 147వ స్థానంలో నిలిచింది. అయితే ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశ సంపదలు 40శాతం అపర కుబేరులు అయిన ఒకశాతం జనాభా దగ్గర పోగుపడింది. కొందరి సంపద అందరిది ఎలా అవుతుంది? సరైన పోషకాహారం లభించక దేశీయంగా యేటా 17లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. వీటిని సవాలుగా తీసుకొని దిద్దుకొని మెరుగుపరుచుకునే ప్రయత్నాలు మాని అందరికీ వర్తింపచేయు వాటి ప్రమాణాలను ఆక్షేపించడం కొంతకాలం నుంచి ఆనవాయితీగా మారింది. తద్వారా దేశ ప్రతిష్టను పూర్తిగా మంట కలుపుతున్నారు. వీటికి సంబంధించి ఏ రాజకీయ పక్షాలు వారికి వంత పాడే మేధావులు అంతగా పట్టించుకోరు. వారి దృష్టిలో బహుశా ఇవి ప్రజలకు సమాజానికి సంబంధించినవి కావేమో!మనిషి జీవనం ఆహారంతో ముడిపడి ఉంటుంది. ఆహారం ఉపాధికి అనుసంధానం. రెండోది ఉంటే గాని మొదటిది ఉండదు. మొదటిది దానిపైఆరోగ్యం ఆయు ప్రమాణాలు ఆధారపడి ఉంటాయి. వీటికి అనుగుణంగా ఆయా సమాజాల సక్రమ మనుగడ, జీవన ప్రమాణాలు నిర్దేశితం అవుతాయి. ఈ రీత్యా దేశమంతట ప్రస్తుతం ప్రబలి ఉన్న నిరుద్యోగం, ప్రస్తుత భావితరాలను నిర్వీర్యంగావిస్తుంది. దీనికి పరిష్కారాలు ఎవరు పట్టించుకోరు. ఉన్న శ్రామిక శక్తి వినియోగంలో కూడా అసంఘటిత రంగం అత్యంత ఎక్కువగా ఉండటం గమనార్హం. అంటే దానిలో వారంతా ఉపాధి కల్పించువారి దయాదాక్షిణ్యాలపై పూర్తిగా ఆధారపడి ఉంటారు.వారి పనికి ఉపాధికి ఎలాంటి రక్షణ భద్రత ఆశించిన మేర ఉండవు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులలో 83శాతం యువతే అంటూ ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ వెల్లడించింది.ఇక సంఘటిత రంగంలో కూడా అవసరమైన విద్య, నైపుణ్యాల కొరత కారణంగా అవకాశాలు అనర్హుల మధ్యఅంతరాన్ని అంతకంతకు పెంచుతున్నాయి. దేశం మొత్తంమీద కేవలం ఏడుశాతం కళాశాలలో నూరుశాతం ప్రాంగణ నియమాలకు నోచుకుంటున్నాయి. ప్రాంగణ నియామకాలు తగ్గడానికి నైపుణ్యాల కొరత ముఖ్యకారణమని 66శాతం నియామక సంస్థలు చెబుతున్నాయి. వీటి ప్రభావం తయారీ రంగంపై పడుతుంది. ఆ సంస్థల తాజా విశ్లేషణ తక్షణ దిద్దుబాటు అవశ్యకత తెలుపుతుంది. దేశంలోని ప్రతి నలుగురు ఎంబిఏలలో ఒకరు, ఐదుగురు ఇంజినీర్లలో ఒకరు, ప్రతి మంది పట్టభద్రులలో ఒక్కరే ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారంటే వాటి నాణ్యతకు ప్రతీకలివి. యేటా ఉద్యోగాల వేటలో కొత్తగా చేరే కోటి 30 లక్షల మందిలో అత్యధికులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు. 25యేళ్లలోపు పట్టభద్రులు 42శాతం పైగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఒక అధ్యయనంలో తేలింది. డిగ్రీలు, స్నాతకోత్సవ పట్టాలతో ఉద్యోగ అర్హతలేని కొత్త తరం సృష్టిలో తప్పు ఎవరిది? పది కోట్ల ఉద్యోగాలు ఉన్న అందిపుచ్చుకోవడానికి నైపుణ్య యువత లేదని అఖిలభారత సాంకేతిక విద్యామండలి స్వీయ విద్యుక్త ధర్మాన్ని గాలికి వదిలేసింది. రాజకీయాలకు ఇచ్చే ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి ఇవ్వని ప్రభుత్వాల దశాబ్దాల వైఫల్యాలకు తరతరాలు మూల్యం చెల్లిస్తున్నాయి. ఇటీవల యూపిలో ఐదవ తరగతి అర్హత గల పోలీసు ఉద్యోగాలకు 3700 మంది పిహెచ్‌డిలు అప్లై చేశారంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో తెలుస్తుంది. నిరద్యోగానికి సంబంధించి మరో దయనీయ పార్శ్వ ఉంది.మనదేశంలో ఎంతగానో అభివృద్ధి చెందినదని ప్రచారంలో ఉన్న గుజరాత్‌తో సహా హర్యానా, పంజాబ్‌లతోసహా ఇతర రాష్ట్రాల నుండి ప్రాణాలకు తెగించి మరీ వేలాదిమంది ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వలసపోతున్నారు. పలు రూపాల్లో దళారుల వంచనకు గురవుతున్నారు. వెళ్లిన చోట హింసల పాలవుతున్నారు.వీరిలో ఇటీవల యుద్ధ కేంద్రాలైన ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లకు వెళ్లడం గమనార్హం. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ●

శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీరమణ మహర్షి

# మానవ జీవితంలో టెక్నాలజీ పాత్ర

ఐ.పి.రావు

పెరుగుట విరుగుట కొరకే అని పెద్దలు చెబుతారు. ఆ మాట నిజమే అని ప్రస్తుత టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థలో వాస్తవంగా కనపడుతుంది. టెలిఫోన్, టెలివిజన్, సెల్, కంప్యూటర్ వంటి వివిధ సాంకేతిక గాడ్జెట్లు అందుబాటులోకి రావడంతో భూమి మీద మానవుని మనుగడ పురోగతి నాగరికత చేతికి అందనంత ఎత్తులో ఎదిగింది.ఎంతో ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధి జరిగింది.అయితే, సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ రోజురోజుకు పెరిగి రోబొట్లు రావడంతో మానవుని జీవిత గమనంలో మానవుడు అవసరం లేని ఉత్పత్తి ఊపు అందుకుంది. దీంతో ఉద్యోగ అవకాశాలు మందగమనం పట్టడం ప్రారంభం కాగా నేడు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎ.ఐ)తో మొత్తం మానవ సమాజంలో మానవ రహిత వస్తు, సేవారంగం ఉత్పత్తులు పెరుగుతూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి, భవిష్యత్తులో మానవుని భవిష్యత్తును, జీవితాలను పెను ప్రమాదంలో పడేసే పరిస్థితి మన కళ్లముందు కనపడుతున్నాయి. దీనికి ప్రత్యక్ష సాక్షిగా ఈ 2024 జనవరి నుంచి మే మొదటివారంలో వివిధ కంపెనీలు 1,15,000వేల ఉద్యోగాలను టెర్మినేట్ చేసింది. ఇక భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి మరి! ఇటు వంటి సమయంలో ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే జరుపుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ 1865 మే 17వ తేదీన పారిస్‌లో జరిగి ఐ.టి.ఇ (ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్) సంస్థ స్థాపన తేదీని 1969 నుండి ప్రపంచ టెలికాం దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ మానవాళికి అనేక విధాలుగా సమాచారం అందించి అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఐ.టి.ఇలో 193 దేశాలు సభ్యత్వం కలిగి,900 బిజినెస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాయి. అందులో భాగంగానే ఈ 2024 సంవత్సరాన్ని 'ది పవర్ ఆఫ్ డిజిటల్ ఇన్నోవేషన్ ఫర్ సస్టెయినబుల్ డెవ లప్మెంట్ అండ్ ప్రోస్పరటీ ఫర్ ఆల్' అనే థీమ్‌తో జరుపుతున్నారు. మొదట్లో టెలిగ్రాఫ్ నెట్‌వర్క్, రేడియో సమాచారాలకే పరిమితమైన ఈ వ్యవస్థ ప్రస్తుతం శాటిలైట్ వ్యవస్థ. బ్రాండ్‌బాండ్, వైర్లెస్, ఇంటర్నెట్, ఏరోనాటి కల్, మెట్రోలాజికల్, టి.వి బ్రాండ్ కాస్టింగ్ తదితర అంశాల్లో ప్రముఖపాత్ర వహిస్తుంది. ఇటీవల కరోనా కాలంలో డిజిటల్ సమాచారమే ప్రపంచానికి, వివిధ దేశాల్లో రాష్ట్రాల మధ్య ప్రముఖపాత్ర పోషించింది. డిజిటల్ రూపంలోనే మానవుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక సంబంధమైన కార్యక్రమాలు ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్‌లు, పర్చేజ్లు, ఆర్డర్లు, ప్రతీ దైనందిన కార్యక్రమాలు ఈరోజు డిజిటల్ రూపం సంతరించుకుని మానవుని అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రపంచంలోని అన్నిదేశాల అభివృద్ధికి,అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పడుతూ కొత్తకొత్త పరిశోధనలతో కొత్తపుంతలు తొక్కుతోంది. ఫైనాన్స్, పారిశ్రామిక, మౌలిక రంగాలు, విద్యుత్, విద్య, పర్యావరణ, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఇలా అనేక రంగాల్లో అభివృద్ధితోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. ●

# ప్రజావాక్కు



## ఆర్థిక సంక్షోభం దిశగా రాష్ట్రం

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న జూన్ నెలలో కొత్తగా ఏర్పాటు కానున్న ప్రభుత్వం అమలు చేయబోయే ఉచిత సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే అవకాశం ఉంది. అధికారమే పరమావధిగా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరిని మించి మరొకరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పక్కకు పెట్టి ఆచరణసాధ్యంకాని అనేక హామీలను మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రవిభజన జరిగిన పదేళ్లు కావొస్తున్నా ఇప్పటివరకు అనేక అంశాల్లో వెనుకబడే ఉన్నాం.పూర్తిస్థాయిలో విద్య,వైద్యసదుపాయాలు, సాగునీటిప్రాజెక్టులు, భారీపరిశ్రమలు అందుబాటులోకి రాలేదు.రహదారుల నిర్వహణ అధ్వాన్నంగాఉంది.నగదు బదలీద్వారా వివిధసంక్షేమ పథకాలకు రూపకల్పన చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## సరిహద్దు గొడవలు

**భారత్ మయన్మార్** మధ్య ప్రారంభించిన కాలాడాన్ మల్టీ మోడ్ ప్రాజెక్టుగా ఉంది. ఇది చికెన్ నేక్‌గా పిలిచే ఈశాన్య భారతాన్ని మిగితా భూభాగంతో సన్నని ప్రాంతం చికెన్ నేక్‌గా పిలువబడుతుంది. ఇది భారతదేశాన్ని లేక భారత దేశ వ్యాపారాన్ని తూర్పు ఉత్తర ఆసియాతో కల్పుతుంది. ఇలా మయన్మార్‌తో దాదాపు 1600 కిలో మీటర్ల సరిహద్దు పంచుకుంటున్న భారత్‌లోని కోల్‌కత్తాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌తో మయన్మార్‌లోని స్విటెక్ పోర్టుతో కలుప బోతుంది. మధ్యన పలేట్వాపోర్టు జోయిన్ పూరి నుండి మొదలైన కోల్‌కత్తా పోర్ట్ స్విటెక్ పోర్టుల వరకుఉన్న ఈ బృహత్తర ప్రాజెక్టు వ్యాపారపరంగా చాలా ముఖ్యమైనది.

-భారత అవినాష్, జనగామ

## పత్రికలు విలువైనవి

దైనందిన జీవితాలలో పత్రికలు చాలా విలువైనవి. అవినీతి, లంచాలు,స్కాంలు వగైరా ప్రచురించి,అవినీతి నీచులను మంచితనం ముసుగులో చెడ్డవారిని భయటకు తీసేవిపత్రికలు మాత్రమే.కానీ ఇప్పుడు పరిస్థితుల ప్రభావం వల్ల డబ్బున్న వారికి దాసోహం అంటున్నాయి. తప్పు చేసిన వాళ్లు ఎవరైనాసరే బయటకు లాగి,వారిని ప్రజల మధ్య నిలబెట్టాలి. అప్పుడు ఆ పత్రికకి విలువ.

-వి.వివేక్, విశాఖపట్నం

## బోర్డులు ఏర్పాటు చేయాలి

**పట్టణీకరణ** నగరీకరణ ముందు అప్పట్లో మన పెద్దలు అన్ని రకాల సామానులు వస్తువులు విక్రయించే దుకాణాలు ప్రాంతాలు ప్రదేశాలు, గుడి, మసీదు, బడి దవఖానాలకు పోయే దారులు, ఇతర పేరొందిన ప్రాంతాల దగ్గర ఉంటాయని బండ గుర్తుగా చెప్పేవారు. అందువలన ప్రజలకు దుకాణాలు ఎక్కడ ఉన్నవో తెలుసుకొనుటకు చాలా సౌకర్యవంతంగా ఉండేది. కానీ ప్రపంచీకరణ మొదలైన తర్వాత ప్రతి పల్లె, గ్రామం, పట్టణం నగరాలు మహానగరాలలో విస్తృతస్థాయిలో అత్యంత ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యాపార వాణిజ్య సముదాయాలు విరివిగా వెలసిల్లినవి, వెలసిల్లుతూనే ఉన్నాయి. అత్యధిక విక్రయించే సామాన్లు వస్తువులు దుకాణాల పేర్లతో కూడిన బోర్డులు ఉంటున్నాయి. కానీ ప్రదేశం, ప్రాంతం సూచించే విధంగా బోర్డులు లేకపోవడం వలన అయోమయ పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## విశ్వసనీయత కోల్పోయిన రేడియో

**రేడియోలో** ఏదైనా ప్రోగ్రామ్ మొదలయ్యే ముందు మోడీ గొంతు వినిపిస్తుంది. ప్రోగ్రామ్ మధ్యలో మోడీ పథకాల గురించిన ప్రకటన ఓ ఐదునిమిషాల పాటు వస్తుంది. మోడీ దేశంలో ఏ చిన్న గల్లీలో తిరిగినా దాని గురించిన ప్రత్యేక కార్యక్రమం ప్రసారమవుతుంది.రేడియో అంటే మోడీ అంటే రేడియో అన్నట్టుగాఉంది.మోడీ ఒక్కడే సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు ప్రజల కోసం కష్టపడుతున్నట్టు ప్రచారం చేస్తున్నారు. 24 గంటలు మోడీ భజనే చేస్తోంది రేడియో. దేశంలో మోడీ కాకుండా ఇంకా ఎంతో మంది నాయకులున్నారు వారేం పాపం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

నిరుద్యోగ సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీఆగిపోతాయి.ఆదాయం చాలాఅవసరం.వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి. ఇలా ట్రైనింగ్ ఇచ్చిన వారికి ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి.

-శశిధర్, విశాఖపట్నం

# చేనేతకు చేయూత అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారతదేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయ సాంస్కృతిక కళలో ముఖ్యమైనది, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే కళ దేశానికి గర్వకారణం. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న రోజులలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో, స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కోలకత్తాలోని టౌన్‌హాల్లో సభ్యులంతా కలిసి ఆగస్టు ఏడున భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటు దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. భారతీయ చేనేతకు వేలసంవత్సరాల చరిత్ర ఉంది. ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనతఉంది. పురాతన కాలం నుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారత దేశంలో అతి భారత ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు తెచ్చిన, డబ్బు తెచ్చిన వందల ఏళ్ల క్రితం నుంచి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కు ఎగుమతి అయిన ఆధారాలున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస డిజైన్‌లో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టులో కైరో నగరంలో మొదలయ్యాయి. కాలక్రమేణ బ్రిటిష్ పాలనలో, తర్వాత పారిశ్రామీకరణలో భాగంగా ఈ రంగంబాగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతదిరెండవ స్థానం. కుటీర పరిశ్రమ కింద కోట్లాది మందికిపైగా ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది. వీరు మగ్గాల మీద వేసిన వస్త్రాలు దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20 శాతానికిపైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలతో 90 శాతంపైగా భారతదేశంలో నేయబడతాయి. భారతదేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలున్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భు



తమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు. 2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నది. 2008 ఆగస్టు 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారథ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, అవశ్యకతను వివరిస్తూ, స్వదేశీయం, సంగీత నృత్యరూపకం ప్రదర్శించారు. 2012 ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్‌ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్‌ఘాట్‌లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖమంత్రి ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కేంద్ర ప్రభుత్వ అంగీకారంతో 2015, జులై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడిసరుకు అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్లపూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్లాల్సి రావడం ముడిసరుకు ధరలు పెరుగుదల, కాటన్,నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం, ఎరువులు, పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడం, ఎన్నో ప్రాంతాలలో పరిశ్రమ కనీస అవసరాలైన నీరు, స్థలం, విద్యుత్ కూడా అందుబాటులో లేని స్థితి. రంగులు, డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్లు రిస్క్ లేకుండా వ్యాపారం చేయాలనుకోవడం కారణం. మార్కెట్ల సదుపాయాలు లేకపోవడం వల్ల చేనేత పరిశ్రమకు పేటెంట్ హక్కులు లేకపోవడంవల్ల రక్షణ లేదు. అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్లు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యంవల్ల అవినీతి వల్ల నష్టాల పాలు అయ్యాయి.కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, డిజైన్లు నకలు,కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అనిచెప్పుకుని చెలామణి అవుతున్నాయి. తెలంగాణలో చేనేతలో 40వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలాపూర్, ఆర్మూర్, వెల్దూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటయ్యాయి. బతుకమ్మ కోసం మహిళలకు ప్రభుత్వం చీరెలు అందించే పనికి సిరిసిల్ల నేత కార్మికులకు బాధ్యత అప్పగించి ప్రోత్సహిస్తున్నది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ. 15 కోట్లు కేటాయించారు. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతోపాటు ప్రతిభారతీయుడు తాను కొనే దుప్పట్లు, తువాళ్లు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో కనీసం 15-20 శాతం చేనేత తయారీలు చేనేత వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మనగలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించగలుగుతాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కూటమి అధికారంలోకి వస్తే జూన్5న జైలు నుంచి బయటకు..

## ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయమని, కూటమి అధికారంలోకి వస్తుందని, జూన్ ఐదవ తేదీనే తాను తీహార్ జైలునుంచి బయటికి వస్తానని, ఎన్నికల ఫలితాలు వెల్లడి అయినవెంటనే ఎన్డీయే భవిష్యత్తు తేలిపోతుందని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులు అరెస్టు అయిన కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ రావడంతో ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. జూన్ ఒకటవ తేదీ ప్రచారం ముగిసేంతవరకూ బెయిల్ మంజూరు చేసిన కోర్టు ఒకటవ తేదీ తర్వాత లొంగిపోవాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒకటవ తేదీ ఏడుదశల ఎన్నికలకు చివరి రోజు అని జూన్4వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని అన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కౌన్సిలర్ల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ జైలు కస్టడీలో తనను మానసిక ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. రెండు సిసిటివి కేమేరాలు తన సెల్‌లో ఏర్పాటు చేసారని, తన ఆహారాన్ని 13 మంది అధికారులు పరిశీలించేవారని, సిసిటివి ఫుటేజిని పిఎంఒకు పంపించేవారని, మోడీజీ తనను పర్యవేక్షించేవారని, మోడీకి తనపై అంత కక్ష ఎందుకో అర్థం కావడంలేద న్నారు. ఆప్ నాయకులను ప్రజలు గౌరవిస్తారని, బిజెపి అంటే ప్రజలకు భయమేనని, మా అభివృద్ధి పనులతో బిజెపికి కూడా భయమేనన్నారు. తాను రెండో తేదీ జైలుకు వెళతానని, ఎన్నికల ఫలితాలను జైలులో నుంచే పరిశీలిస్తానని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తాను ఐదో తేదీనే బయటకు వచ్చేస్తానని అన్నారు. తన అరెస్టు తర్వాత ఎమ్మెల్యేలు చీలిపోకుండా ఎంతో ఐకమత్యంతో మెలగడంపై వారిని అభినందించారు. చీలిక తెచ్చేందుకు ఎంత ప్రయత్నించినా మా ఎమ్మెల్యేలు మరింత శక్తివంతంగాను ఐక్యంగాను నిలిచారని ఆయన కొనియాడారు.

**సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు మరోసారి ఊరట**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సర్వోన్నత న్యాయస్థానంలో మరోసారి ఊరట లభించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గత నెలలో కాంతి భాటీ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా చర్య తీసుకుంటారని, ఈ విషయంలో తాము జోక్యం చేసు కోలేమని స్పష్టం చేసింది. చట్టపరంగా ఈ పిటిషన్‌కు ఎటువంటి అర్హత లేదని ధర్మాసనం ఉద్ఘాటించింది.

## కేన్సర్ వెంటాడినా స్ట్రెచర్‌పై వచ్చి ఓటువేసిన మహిళ

**పాట్నా, మే 13:** బీహార్‌కు చెందిన సుభద్రాదేవి తన ఓటు హక్కును వినియోగించుకుని పౌరులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమె కొన్నాళ్లుగా కేన్సర్‌తో పోరాడుతూ లేవలేని స్థితిలో ఉంది. బీహార్‌లోని దర్భాంగా స్థానిక పాఠశాలలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటుచేసారు. చౌగ్మా ప్రాంతానికి చెందిన సుభద్రా దేవి తన ఓటు హక్కు వినియోగించుకోవాలనుకున్నారు. ప్రస్తుతంకేన్సర్‌తో బాధపడుతున్న ఆమె నడవలేని స్థితిలో ఉన్నారు. అయినా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనే ఆశయంతో కుటుంబ సభ్యుల సహాయంతోస్ట్రెచర్‌పై వచ్చి ఓటు వేసారు. ఆమె కుమారుడు విజయ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ తన తల్లి చాలా కాలంగా కేన్సర్‌తో బాధపడుతోందని, ఎక్కువ కాలం బతకనని తెలిసినా తన జీవితంలోని చివరి రోజుల్లో కూడా తన కర్తవ్యం మరిచిపోలేదు. ఈ రోజు మా అమ్మ ఓటువేసింది. ఆమె గత కొద్ది రోజులుగా నీరుమాత్రమే తీసుకుంటోంది. తన చివరికోరికగా ఓటు వేయడానికి తీసుకెళ్లమని అడిగిందని, అధికారుల సాయంతో ఆమె ఆశయం నెరవేర్చామని తెలిపారు. ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అభ్యర్థించారు.


## నిజ్జర్ హత్య కేసులో ఆధారాల్లేవ్: జైశంకర్



**న్యూఢిల్లీ, మే 13:** నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి పనికొచ్చే సమాచారం ఏదీ భారత్ చేతికి అందలేదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి కెనడా ప్రభుత్వం నాలుగో అరెస్టు చేయడంపై సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో స్పందించారు. నిజ్జర హత్యపై కెనడా నుంచి ఎటువంటి విలువైన సమాచారం అందినా భారత్ కచ్చితంగా దానిపై దర్యాప్తు చేసేదన్నారు. 'అసలు మాకు ఇంత వరకు ఏ సమాచారం అందలేదు. ఆ కేసుకు సంబంధించి గత కొన్ని రోజుల్లో ఏ కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయో నాకు తెలియదు. సాధారణంగా విదేశీయులను అరెస్టు చేస్తే కాన్సులర్ విధానాల్లో భాగంగా ఆ దేశ దౌత్య కార్యాలయానికి సమాచారం అందించాలి. వాస్తవానికి భారత్–కెనడా మధ్య చర్చలు జరిగాయి. మీరు వేర్పాటువాదులు, నేరగాళ్లు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పాం. వారిలో చాలా మందిని భారత్‌కు అప్పటించాలని కోరాం. మా దౌత్య వేత్తలకు పొంచి ఉన్న ముప్పుపై వారి వదనద పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాం' అని జై శంకర్ పేర్కొన్నారు. నెహ్రూ వైఖరి కారణంగా చైనాతో తలెత్తిన సరిహద్దు వివాదానికి కాంగ్రెస్ మోడీని నిందిస్తోందని జై శంకర్ పేర్కొన్నారు. 'భారత్ నుంచి 1958–62లో లాక్కొన్న భూమి అని వెల్లడించరు. వారి తప్పు లేదన్నట్లే ఉంటారు. చైనా వైపు నుంచి సవాళ్లున్నాయి. ఆ దేశం ఒప్పందాలను ఉల్లంఘిస్తోంది. సరిహద్దుల్లో భారీగా సైనికులను మోహరించింది. ఓ పక్క కొవిడ్‌ను ఎదుర్కొంటూనే మన దేశం సరిహద్దుల్లో మోహరింపులు జరిపింది. దేశం మన సైన్యానికి మద్దతుగా ఉండాలి. మీ సైనికులను, ప్రజలను తక్కువ చేయడం బాధాకరం' అని వెల్లడించారు. భారత్‌కు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వచ్చే విషయంపై జై శంకర్ ఆశాభావంగా ఉన్నట్లు వెల్లడించారు. దానిపై చర్చలు ఊపందుకొన్నాయని చెప్పారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలకు ప్రపంచ దేశాలు అనుకూలంగా ఉన్నాయి. భారత అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్నాయని అన్నారు.

## రష్యా రక్షణ మంత్రిని మార్చిన పుతిన్

**మాస్కో, మే 13:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక నిర్ణయం ప్రకటించారు. రక్షణ మంత్రి సెర్గేయి షోయిగును పదవినుంచి తప్పించారు. ఆయనను జాతీయ భద్రతా మండలి కార్యదర్శిగా నియమించారు. షోయిగుస



స్థానంలో ఆండ్రీ బెలౌసోవ్‌కు రక్షణశాఖ బాధ్యతలు అప్పగించారు. ఐదోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత పుతిన్ తీసుకున్న కీలక నిర్ణయం ఇదే మొదటిది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం ఇంకా కొనసాగుతున్న తరుణంలో ఆయన్ని తొలగించడంప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్‌ప్రమాణ స్వీకారం తర్వాత రష్యా రాజ్యాంగంప్రకారం మంగళవారం కేబినెట్ మొత్తం రాజీనామాచేసింది. ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలో రష్యా భూతల దాడులను మరింత తీవ్రంచేసింది. దీనితో వేలాదిమంది పౌరులు ఆప్రాంతాలు ఖాళీచేసి వెళ్లిపోయారు. మరోవైపు ఖర్కీవ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉక్రెయిన్ తమ దళాలను ఉపసంహరించుకుంది. దీనితోగ్రేజోన్‌లోని మరింతభూభాగం రష్యా చేతుల్లోకి వెళ్లింది. ఈ తరుణంలో రక్షణ మంత్రి మార్పు జరగడం గమనార్హం.

## త్వరగా పెళ్లి చేసుకోక తప్పేలా లేదు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మే 13:** రాహుల్ గాంధీ పెళ్లి ఎప్పుడు చేసుకుంటారనే విషయంపై సరదాగా స్పందించారు. జనం దీనిని ప్రస్తావించగా, ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని పేర్కొన్నారు. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీలో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలోనే సభకు హాజరైన కొందరు జనం, రాహుల్ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారంటూ నినాదాలు చేశారు. అప్పటి వరకూ సీరియస్‌గా సాగిన ప్రసంగాన్ని ముగిస్తూ, రాహుల్ దీనిపై స్పందించారు. 'ఇప్పుడిక నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు) అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో పక్కనే ఉన్న ప్రియాంకా గాంధీ కూడా నవ్వుతూ కనిపించారు.

# దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చేస్తున్నాం..

## సిఐఎస్ఎఫ్‌కు బెదరింపు ఇ-మెయిల్



**న్యూఢిల్లీ, మే 13:** దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చి వేస్తున్నామంటూ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) కార్యాలయానికి ఇ-మెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిఐఎస్ఎఫ్ తనిఖీలు ప్రారంభించింది. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. లక్నోలోని చౌదరీ చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం, భోపాల్, పాట్నా, జమ్మూకశ్మీర్, జైపూర్ తదితర విమానాశ్రయాలకు ఈ బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే బాంబు బెదిరింపు ఉత్తదేనని బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ ప్రకటించింది.


కాగా అంతకుముందు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పది ఆసుపత్రులకు కూడా ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. దర్యాప్తు అనంతరం ఆ ఇ-మెయిల్స్ ఉత్తవేని తేల్చారు. ఇ-మెయిల్స్ పంపిన నిందితుల గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 1న ఢిల్లీలోని 100 స్కూళ్లు, నోయిడాలోని రెండు, లక్నో ఒక స్కూలుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి.

## మోడీ ప్రసంగాలపై పిటిషన్‌ను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 13:** లోక్‌సభ ఎన్నికల్లో 'మతపరమైన విభజన ప్రసంగాలు' చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం నాటు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు. పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని కోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బిజెపి నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈ నెల 21న ప్రధాన మంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితాబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.


# ముంబయిని చుట్టుముట్టిన తుఫాన్

## ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పలు చోట్ల పోలింగ్‌కు అంతరాయం



**ముంబయి, మే 13:** ముంబయి మహానగరం ఈ సీజన్‌లో మొట్టమొదటి వర్షాలను చవిచూసింది. తీవ్రస్థాయిలో దుమ్ముతుపాను చెలరేగింది. ఆకాశం మొత్తం చీకటిమయంగా మారిపోయింది. వేసవి తాపంతో అట్టుడికిపోయిన ముంబయి నగర వాసులకు ఈవర్షం ఎంతో ఊరటనిచినచంది. అయితే నగరం మొత్తం దుమ్ముతోకూడిన ఈదురుగాలులతో నగరం నిండిపోయింది. ఈ ఆకస్మిక పరిణామంతో నగర ట్రాఫిక్ మొత్తం అస్తవ్యస్తం అయిపోయింది. తుపానుమాదిరిగా ఒక్కసారి విరుచుకుపడటంతో బాటసారులు ఎక్కడికక్కడ షెల్టర్లలో ఆశ్రయం పొందారు. ఘట్కోపర్, బాంద్రా కుర్లా, ధారావి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురుగాలులు, వర్షం కురిసింది. ముంబయి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ టేకాఫ్ ఆపరేషన్లు కూడా స్తంభించాయి. 30 నిమి షాలపాటు విమానాశ్రయ అధికారులు విమానాల టేకాఫ్ ల్యాండింగ్‌లను సస్పెండ్‌చేసారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం, పెద్ద ఎత్తున ఈదురుగాలులలతో దుమ్ముకూడా లేస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పాలఘర్, థాణె ప్రాంతాల్లో రానున్న నాలుగు గంటల్లో భారీ స్థాయిలో వర్షం కురిసే ప్రమాదం ఉందనిహెచ్చరించింది. దీనితో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో భారీ పవనాలు అనేకప్రాంతాల్లో పోలింగ్‌కు తీవ్ర అంతరాయం కలిగించాయి. ముంబయి పొరుగుననే ఉన్న నవీ ముంబయిలో అనేకచోట్ల వృక్షాలునేలకొరిగాయి. అరోలి సెక్టార్‌ఐదు ప్రాంతంలో చెట్లు కూలి పడ్డాయి. అయితే ఎవ్వరికీ గాయాలు కాలేదు. ట్రాఫిక్‌కు మాత్రం తీవ్ర అంతరాయం కలిగింది. ప్రయాణీకులు తమ వాహనాలను సుదూరంగా పార్కుచేయడంతో వృక్షాలు వాటిపై పడలేదు. భారీ ఎత్తున గాలులు వీచడంతో పోలింగ్‌కు అనేకచోట్ల అంతరాయం ఏర్పడింది.

# బ్రెజిల్‌లో ఆగని వర్షాలు..145కు చేరిన మృతులు



**బ్రెజిల్, మే 13:** ఉత్తర అమెరికా దేశం బ్రెజిల్‌లో గత రెండు వారాలుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం విదితమే. దీంతో ఇప్పటి వరకు పలు ఘటనల్లో మృతి చెందిన వారి సంఖ్య 145కు చేరుకుంది. అలాగే మరో 132 మంది అదృశ్యమైనట్లు ఆ దేశ పౌర రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా వర్షాల వల్ల రియో గ్రాండే దో సుల్ రాష్ట్రం తీవ్రంగా ప్రభావి తమైనట్లు పేర్కొంది. వరద భారీగా వస్తుండడంతో నదులన్నీ ప్రమాదకరం గా ప్రవహిస్తున్నాయి. దీంతో 6,19,000 మందిని సుర క్షిత ప్రాంతాలకు తరలించారు. రెస్క్యూ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అత్యవసర వ్యయాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అ సందర్భంగా బ్రెజిల్ ప్రెసిడెంట్ లులా డా సిల్వా మాట్లాడుతూ త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూస్తామని తెలిపారు. తీవ్ర వర్షాల కారణంగా అన్నీ తిరిగి పొందలేదని మాకు తెలుసు. తల్లులు తమ పిల్లలను కోల్పోయారు. పిల్లలు తమ తల్లులను కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెస్క్యూ కార్య కలాపాలను వేగవంతం చేశామని స్పష్టం చేశారు. అయితే భారీ వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని అక్కడి వాతావరణ శాఖ హెచ్చరించింది. బ్రెజిల్‌లోని పరిస్థితిపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. బ్రెజిల్‌కు సహాయం అందించడానికి అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

## ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై సిఎం సహాయకుని దాడి



**న్యూఢిల్లీ, మే 13:** మద్యం కుంభకోణం కేసులో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆప్ మరో వివాదంలో చిక్కుకుంది. ఆప్ రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ సంచలన ఆరోపణలుచేసారు. ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసారని ఆరోపించారు. అందుకు సీఎం నివాసమే వేదిక కావడంప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్య మంత్రి నివాసంనుంచి ఉదయం 9.30 గంటల సమయంలో పోలీసులకు ఫోన్‌కాల్ వచ్చింది. కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్‌కుమార్ తనపై దాడిచేసారని స్వాతి ఫోన్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకే ఈ దాడి జరిగిందని ఆమె వెల్లడించినట్లు తేలింది. దాంతో పోలీసులు సివిల్ లైన్స్‌లో ఉన్న సీఎం నివాసానికి చేరు కున్నారు. అయితే అక్కడ ఆమె కనిపించలేదు కొద్దిసేపటికి స్టేషన్‌కు వచ్చిన ఆమె తర్వాత ఫిర్యాదు చేస్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారని పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో బిభవ్ కుమార్ వార్తల్లోనిలిచారు. ఆయన నియామకంచట్టవిరుద్ధమని పేర్కొంటూ సీఎం వ్యక్తిగత కార్యదర్శి హోదానుంచి ఢిల్లీ విజిలెన్స్ విభాగం కుమార్‌ను తొలగించింది. అలాగే లిక్కర్ కేసులోను ఈడీ ఆయనకు సమన్లు కూడా ఇచ్చింది.

## నన్ను, నాతల్లి పైనా ప్రజ్వల్ అత్యాచారం చేసాడు

### పోలీసులకు బాధితురాలి వాంగ్మూలం



**బెంగళూరు, మే 13:** లోక్‌సభ ఎన్నికలవేళ హసన్ సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు కూడా ముమ్మరంచేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన మహిళ హసన ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించి షాకింగ్ అంశాలు వెల్లడించింది తన తల్లిపై నాలుగైదేళ్లక్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్‌రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. అంతేకాకుండా ప్రజ్వల్ విడియోకాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. ఆయన మా అమ్మకు ఫోన్‌కాల్‌చేసి విడియోకాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతంచేసే వాడని, నా దుస్తులు విప్పాలని అడిగేవాడని, నేను నిరాకరిస్తే నాకు మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఫిర్యాదులో వివరించింది. ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ కూడా తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది.

# 'పోల్' పదనిసలు



రాయ్‌బరేలి ఎన్నికల సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

## రాయ్‌బరేలితో విడదీయలేని బంధం: రాహుల్

**రాయ్‌బరేలి, మే 13:** గాంధీ కుటుంబం నిరంతరం రాయ్‌బరేలి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందని, ప్రధాని మోడీ మాత్రం ఆదాని అంబానిల సంక్షేమానికి పాటుపడతారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎద్దేవా చేసారు. నామినేషన్ వేసిన తర్వాత మొట్టమొదటి ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. రాయ్‌బరేలి ప్రజలతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని అందుకే తాను స్వయంగా ఇక్కడి నుంచి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తిన రాహుల్ సుమారు 16 లక్షల కోట్లరూపాయల రుణాలను పారిశ్రామికవేత్తలకోసం రద్దు చేసారని, ఈ మొత్తం 24 ఏళ్లపాటు ఎంజిఎన్‌రేగా కార్మికులుకు ఇచ్చే ఉపాధి వేతనంతో సమానమని, కేవలం 22నుంచి 25 మంది టాప్ పారిశ్రామికవేత్తల రుణాలను మొత్తంరద్దుచేసి వారి శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడుతున్నారన్నారు. తనబామ్మ ఇందిరాగాంధీ, తన తండ్రి రాజీవ్ గాంధీ, తన తల్లి సోనియా గాంధీలు రాయ్‌బరేలి ప్రజల జీవనస్థితిగతులు మెరుగుపరిచేందుకు ఎంతో కృషిచేసారన్నారు. 2004నుంచి తన తల్లి ఈనియోజకవర్గం నుంచి ప్రాంతినిధ్యం వహిస్తున్నారని, అంతకు ముందు మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాతినిధ్యం వహించారన్నారు. రైతులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఫోకస్‌చేయడంలో మీడియా కూడా విఫలం అయిందని కేవలం బడా పారిశ్రామికవేత్తల పెళ్లి వేడుకలను ప్రసారంచేసేందుకే ప్రాధాన్యతనిచ్చాయన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను రూపొందించి సాలీనా లక్ష రూపాయలు లేదా 8500 నెలసరి మొత్తం బ్యాంకు ఖాతాలకే బదలీ చేస్తామని, కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళ ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సన్న చిన్నకారు రైతుల రుణాలను రద్దుచేస్తామని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత తెస్తామన్నారు. అగ్నివీర్ స్కీంను మొత్తం రద్దుచేస్తామని, యువతకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ కల్పన ఉంటుందని, పింఛను సదుపాయంతో సైన్యంలో నియామకాలుంటాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లోయువకులకు ఏడాదిపాటు అప్రెంటిస్‌షిప్ కల్పిస్తామని, వారిమెరిట్ ఆధారంగా శాశ్వత ఉద్యోగాలు అందుతాయన్నారు. ఐదోదశలో రాయ్ బరేలి ఎన్నికలు జరుగుతున్నాయి. మే 20వ తేదీ పోలింగ్ ఉన్న ఈనియోజకవర్గంలో బిజెపి ఉత్తరప్రదేశ్ మంత్రి దినేశ్‌ప్రతాప్ సింగ్‌ను ఈస్థానం నుంచి పోటీకి దించింది.

## దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడి

**కోల్‌కత్తా, మే 13:** సార్వత్రిక ఎన్నికలపరంగా పశ్చిమబెంగాల్‌లో అనేక చోట్ల ఉద్రిక్త వాతావరణం, ఘర్షణలు జరిగాయి. ఎనిమిది నియోజకవర్గాల్లో పోలింగ్ సందర్భంగా టిఎంసి, బిజెపి కేడర్‌మధ్య అనేక చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా 1088 ఫిర్యాదులు ఇవిఎంలు పనిచేయక పోవడంపైనే అందాయి. పోలింగ్ కేంద్రాల్లోకి ఏజెంట్లను అనుమతించకపోవడంపైనా ఫిర్యాదులు అందాయి. అధికార టిఎంసి, బిజెపి కొన్ని చోట్ల తీవ్రస్థాయి ఘర్షణలకు దిగారు. బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎక్కువ ఘర్షణలు చెలరేగాయి. కాల్నాగేట్‌లో బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. ఫిరానయదులు రావడంతో పోలింగ్ బూత్‌లోకి వెళుతున్న తరుణంలోనే టిఎంసి మద్దతుదారులు ఆయన్ను అడ్డుకుని నిరసన ప్రదర్శనచేసారు. గోబాక్ నినాదాలుచేసారు. బిజెపి నేత కాన్వాయ్‌పై రాళ్లదాడి చేసారు. కొన్ని కార్లు ధ్వంసం అయ్యాయి. పారా మిలిటరీ దళాలు అల్లరమూకను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. వెనువెంటనే ఘోష్ కార్‌పై రాళ్ల వర్షం కురిపించారు. సెక్యూరిటీ సిబ్బందికిపైతీ తీవ్రగాయాలయ్యాయి. తృణ మూల ్కు చెందిన కీర్తి ఆజాద్, దిలీప్‌ఘోష్ కేడర్‌ల మధ్యనే వాగ్వా దాలు అనేకచోట్ల జరిగాయి. అయితే ఇద్దరు అభ్యర్థులు కూడా ఒక పోలింగ్‌బూత్‌వద్ద పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. అంతకు ముందు దిలీప్‌ఘోష్ మాట్లాడుతూ టిఎంసి గూండాలు పోలింగ్ ఏజంట్లను బూత్‌లలోకి వెళ్లనీయడంలేదని ఆరోపించారు. గ్రామాల్లోకి వెళుతుండగా మహిళలు తనకు ఎదురువచ్చి మేం ఓటు వేయగలమా అని ప్రశ్నిస్తున్నా రని, ఓటర్లను బెదిరించడం టిఎంసికి అలవాటేనని ఆరోపించారు. ప్రిసైడింగ్ అధికా రులతోపాటు ఏజెంట్లను కూడా టిఎంసి గూండాలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదన్నారు. ఓటమిని ముందే పసిగట్టిన దిలీప్‌ఘోష్ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని టిఎంసి కూడా ఆరోపించింది. బీర్‌భుమ్; కృష్ణనగర్ నియోజకవర్గాల్లో కూడా ఘర్షణలు జరిగాయి. బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్ద తుదారులకు అనేకచోట్ల పరస్పర దాడులు జరిగాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ టిఎంసి ఫైర్‌బ్రాండ్ మహువా మోయిత్రాపై కృష్ణనగర్‌లో పోటీచేస్తున్నారు. ఆమె ఇద్దరు గాయపడినకార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం కనిపించింది.

తెహట్టా ప్రాం తంలో సిపిఎం కార్యకర్త టిఎంసి మద్దతు దారులతో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డాడు. కేంద్రబలగాలు ఓటర్లను భయపెడుతున్నాయని బీర్‌భుమ్ పరిసర ప్రాంతాల్లో టిఎంసి కేడర్ నిరసన తెలిపారు.

## బెంగాల్ మహిళల ఆత్మగౌరవంతో ఆటలొద్దు:మమత



**బోంగాంవ్(బెంగాల్), మే 13:** బెంగాల్ మహిళల ఆత్మగౌరవం, మహిళల హుందాతనంతో ఆటలాడుకోవద్దని అవాస్తవాలు, అరాచకాలతో మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టవద్దని ప్రధాని మోడీపై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బోన్‌గాంవ్ ప్రాంతంలో ఎన్నికల రాయలీలో మాట్లాడిన టిఎంసి సుప్రీమో బిజెపి పాలిత రాష్ట్రాల మాదిరిగా బెంగాల్‌లో ఉండదని గుర్తుంచుకోవాలని మోడీకి హితవుపలికారు. మహిళల ఆత్మగౌరవంతో ఆటలాడుకోవవద్దని, మా తల్లులు, సోదరిల హుందతనాన్ని రచ్చకీడ్చ వద్దంటూ ధ్వజమెత్తారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన విడియోలో బిజెపి నాయకుడు ఒకరు విపక్ష నేత ఆదేశాలమేరకే మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారని, మొత్తం కుట్రవెనుక సువేందు అధికారి ఉన్నారని స్వయంగా బిజెపి నాయకుడు చెప్పడంతో వివాదం మరింత తీవ్రస్థాయికి చేరింది. మరో విడియోలో ఒక మహిళల బృందం గతంలో అత్యాచారం ఫిర్యాదులుచేసిన వారు బిజెపి నాయకులు తమపై ఖాళీ కాగితాలపై సంతకాలు తీసుకున్నారని, ఫిర్యాదులు చేస్తామని వాటిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని ఫిర్యాదులు చేయడం కనిపించింది. మా మహిళల జోలికి రావద్దని మీ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కాదని, బెంగాల్ మహి ళలు ఆత్మగౌరవంతో జీవిస్తారని పేర్కొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన మీసా భారతి

**పాట్నా, మే 13:** భారతదేశంలో నాలుగో దశ లోక్‌సభ ఎన్నికలు తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మొత్తం 96 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతోంది. ఇంకా మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాష్ట్రీయ జనతాదళ్ అభ్యర్థి 'మిసా భారతి' సోమవారం లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. 'మిసా భారతి' లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ సమయంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్, ఆర్జేడీనేత తేజ్ ప్రతాప్‌యాదవ్ కూడా పాల్గొన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీహార్‌కు ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిందేమీలేదని ఆరోపించారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో

# సాఫీగా సాగిన ఎన్నికలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మావోయిస్టుల హెచ్చరికలు, రాజకీయ పార్టీల హోరాహోరీ ప్రచారం నేపథ్యంలో పోలీసులు చేబట్టిన భారీ బందోబస్తు సత్ఫలితాలనిచ్చింది. ఇతర ప్రాంతాలతో పోలిస్తే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసె ంబ్లీ సెగ్మెంట్లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడడంలో పోలీసులు విజయం సాధించారు. మావోయిస్టు ప్రభావిత అసెంబ్లీ సెగ్మెంట్లు మంచి ర్యాల, మంథని, భూపాలపల్లి, ఇల్లందు, పినపాక, సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, కొత్తగూడెం. అశ్వారావుపేట, ములుగు, భద్రాచలం, చెన్నూరులలో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ప్రక్రియను ముగించి ఆ సమయానికి క్యూలైన్‌లో వున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. కాగా పార్లమెంటు ఎన్నికలను నగరంలోని డిజిపి కార్యాలయం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుంచి డిజిపి రవిగుప్తా సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

తెలంగాణలో ఐదు నెలల వ్యవధిలో రెండుసార్లు జరిగిన ఓట్ల పండగ సాఫీగా ముగిసింది. నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు పోలీసు శాఖను ఉరుకులు, పరుగులు పెట్టించడం తెలిసిందే. తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలను పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని పగడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. ఇదే స మయంలో ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలో మావోయిస్టులు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునివ్వడం, వాల్ పోస్టర్లు అంటించడం కలకలం రేపాయి. పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌ఘడ్‌లో వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్లలో వంద మందికి పైగా మావోయిస్టులు హతమవడంతో దాని ప్రభావం తెలంగాణపై పడకుండా వుండేందుకు పోలీసులు సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో పాటు పోలింగ్‌కు ముందు పోలీసులు చేబట్టిన వ్యూహాత్మక బందోబస్తు మంచి ఫలితాలను ఇవ్వడంతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు దోహదం చేశాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎదురైన సవాళ్లను పోలీసులు ధైర్యంగా ఎదురొ్కనడం, మావోయిస్టు ప్రభావిత పొరుగు రాష్ట్రాలు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర పోలీసులతో సమన్వయంగా వ్యవహరించడం కలిసివచ్చాయి. ఇలా అసెంబ్లీ ఎన్నికలు సాఫీ గా ముగిసేలా పటిష్టంగా వ్యవహరించిన పోలీసులు సోమవారం నాటి పార్లమెంటు ఎన్నికల వేళ ఇదే వ్యూహాన్ని అమలు చేశారు. పార్లమెంటు ఎన్నికల కోసం పోలీ సులకు తగినంత సమయం చిక్కలేదు. అసెంబ్లీ ఎన్నికలకు పోలీసులకు రెండున్నర నెలల సమయం చిక్కగా పార్లమెంటు ఎన్నికలకు కేవలం నెల రోజుల సమయం మాత్రమే అందడంతో పోలీసులు ఈ కాస్త సమయంలోనే బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఇక అసెంబ్లీ ఎన్నికల వేళ లక్ష మందికి పైగా పోలీసు బలగాలను బందోబస్తు కోసం మోహరించగా పార్లమెంటు ఎన్నికల వేళ 90 వేల మంది మాత్రమే వుండడం గమనార్హం. పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి జరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి అదనపు బలగాలను తరలించడం కష్టమైంది. ఇదే సమయంలో పారా మిలటరీ బలగాలు కూడా ఈ సారి కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో రాలేదు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే పార్లమెంటు ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పాటు ప్రతిపక్ష టిఆర్ఎస్‌తో కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిలు హోరాహోరీగా తలపడ్డాయి. ఇదే సమయంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో నక్సలైట్లు ఎన్నికల బహిష్కరణ కోసం పిలుపునివ్వడంతో పాటు వాల్‌పోస్టర్లు అంటించి తమ మాటను కాదనే వారిపై దాడులు చేస్తాం అని హెచ్చరించారు. ఇదే సమయంలో ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్నికల వేళ రెండు నెలల వ్యవధిలో పలు ఎన్‌కౌంటర్లు జరిగి వంద మందికి పైగా న క్సలైట్లు మరణించడం సంచలనం రేపింది. దీంతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఎన్నికలకు పోలీసులు మరింత భద్రతను కల్పించాల్సి వచ్చింది. మ హారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దులో గల ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలలోని నియోజిక వర్గాలలో ఎన్నికలు సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగించేలా చర్యలు తీసుకుంది. మావోయిస్టు ప్రభావిత 13 అసెంబ్లీ సెగ్మెంట్ల లో మావోయిస్టుల కదలికలు వుండడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతాలలో పోలింగ్ సిబ్బందిని ఎన్నికలు ముగిశాక భారీ రక్షణ మధ్య సురక్షిత ప్రాంతా లకు తరలించారు. ఇక రాష్ట్రంలోని పలు నియోజికవర్గాలలో ప్రముఖులు పోటీ చేయడం, ఇక్కడ 30 నుంచి 40 మంది అంతకు పైగా పోటీలో వుండడంతో పోలీ సు శాఖ అదనపు భద్రతను సమకూర్చింది. దీంతో పాటు ఈ ప్రాంతాలలో పోలింగ్ సరళిని స్వయంగా పర్యవేక్షించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేబట్టడంతో పాటు కీలక ప్రాంతాలలో సాయుధ బలగాలను రంగంలో దించారు. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో లక్షల సంఖ్యలో వున్న సిసి కెమెరాలను పోలీసు లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ప్రతీ జిల్లాలలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఈ సమాచారాన్ని డిజిపి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు చేరవేశారు. ఇదే సమయంలో డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుంచి డిజిపి రవి గుప్తా ఇతర ఉన్నతాధికారులు ఎన్నికల సరళిని నిరంతరం గమనిస్తూ ఆయా ప్రాంతాల పోలీసులకు తగిన సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ సాఫీగా ముగియంతో పోలింగ్ కేంద్రాలోని ఈవిఎంలను పోలీసు భద్రత మధ్య కౌంటింగ్ కేంద్రాలకు రాత్రి పొద్దుపోయే వరకు తరలించారు. కొన్నిచోట్ల ఆరు గంటల సమయంలో ఓటింగ్ కోసం కూ ్యలైన్‌లో వున్న వారికి ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం ఇవ్వడంతో పోలింగ్ రాత్రి ఎనిమిది గంటల వరకు సాగింది. మొత్తం మీద రాష్ట్రంలోని అన్ని చోట్ల, ఆఖరుకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆహార ధాన్యాల్లో తెలంగాణకు అగ్రస్థానం

### వెల్లడించిన రిజర్వ్ బ్యాంక్ నివేదిక

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధి రేటులో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. 2014-15తో పోలిస్తే 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తెలంగాణ 11.6 శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్‌లో తాజాగా వెల్లడించింది. వ్యవసాయ రాష్ట్రాలైన పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లోనూ ఆహార ధాన్యాల వృద్ధి రేటు తక్కువగానే ఉండటం విశేషం. అయితే తెలంగాణలో ఆహార ధాన్యాల వృద్ధి రేటు జాతీయ సగటు వృద్ధి రేటు కన్నా రెంటింపు నమోదైంది. జాతీయ సగటు వృద్ధి రేటు 3.288 శాతం కాగా, తెలంగాణ వృద్ధి రేటు అంతకన్నా రెట్టింపు ఎక్కువగా చోటు చేసుకుంది. ఆహార ధాన్యాల వృద్ధి రేటులో వివిధ రాష్ట్రాల వివరాలను పరిశీలిస్తే తెలంగాణలో 2014-15లో 71.14 లక్షల టన్నులు ఉండగా, 2021-22లో అది 1.53 కోట్ల టన్నులకు పెరిగింది. అలాగే పంజాబ్ 2.66 కోట్ల టన్నుల నుండి 2.82 కోట్ల టన్నులకు, ఒడిశా 89.80 లక్షల టన్నుల నుండి 95.23 లక్షల టన్నులు, ఛత్తీస్‌గఢ్ 74.63 లక్షల టన్నుల నుండి 90.23 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్ 1.04 కోట్ల టన్నుల నుండి 1.10 కోట్ల టన్నులకు పెరుగుదల నమోదైంది.

### ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీపై

## అభ్యంతరాలకు ముగిసిన గడువు

### నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత ఫైనల్ కీ విడుదల

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్- 2024 పరీక్షలు ఈ నెల 7 నుంచి 11 వరకు రెండు తెలుగు రాష్ట్రా ల్లోనూ ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 7, 8 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. అగ్రికల్చర్, ఫార్మసీకి రెండు రాష్ట్రాల నుంచి 99,890 దరఖాస్తులు వచ్చాయి. వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకి హాజంయ్యారు. వారికి ప్రాథమకి కీని శనివారమే(మే 11) నుంచే అందుబాటులో ఉంచారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే సోమవారం ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సోమవారంతో అభ్యంతరాల గడువు ముగిసింది. ఇక ఇంజినీరింగ్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు కొనసాగాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి 94శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్ తోపాటు ప్రాథమిక కీని ఆదివారం (మే12న)న ఎప్ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు ప్రాథమిక కీపై ఉన్న అభ్యంతరాలను నేడు(మంగళవారం) ఉదయం 10 గంటల లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యంతరాలు వచ్చిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటీ అభ్యంతరా లను పరిశీలించి.. ఫైనల్ కీ ని ఇవ్వనుంది. ఫైనల్ కీ ఆధారంగా ఫలితాలను విడుదల చేయనుంది.

## ఇసికి ఫిర్యాదుల వెల్లువ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** ఎన్నికల వేళ ఈసీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మూడు పార్టీలు పోటీలు పడి ఫిర్యాదులు చేసుకున్నాయి. సోమవారం ఉదయం ఓటేసేందుకు వచ్చిన సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి కిషన్‌రెడ్డి మోడీ పేరును ప్రస్తావించారంటూ కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావుపై కూడా ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. వారు పోలింగ్ స్టేషన్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రెస్ మీట్ పెట్టడం కోడ్ ఉల్లంఘణ కిందకే వస్తుందని పేర్కొంటూ బిజెపి నాయకుడు,మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆజంపురాలోని ఓ పోలింగ్ బూత్‌కు వెళ్లిన హైదరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఓటర్ల ఐడెంటిఫికేషన్ చెక్ చేశారు. బురఖాలు తీసి మరీ చూడడం వారిని అవమానించడమేనని పేర్కొంటూ ఎంఐఎం ఈసీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా గోషామహల్ రాజాసింగ్ ఆయన ఓటును వినియోగించుకునేందుకు మంగళ్‌హాట్ పరిధిలోని ఎస్ఎస్‌కే జూనియర్ కాలేజీకి వెళ్లారు. ఓటు వేసేందుకు పోలింగ్‌బూత్‌లోకి వెళ్లిన ఆయన పోలింగ్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎన్నికల స్క్వాడ్ ఫిర్యాదు మేరకు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రాజాసింగ్‌పై కేసు నమోదు చేశారు.

## డిజిపిసహా ఓటుహక్కు వినియోగించుకున్న పోలీసు ఉన్నతాధికారులు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో డిజిపి రవిగుప్తా సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. నగరంలోని జూబ్లీ హిల్స్‌లో గల సెంట్రల్ నర్సరీలో డిజిపి రవి గుప్తా కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎసిబి డిజి సి.వి. ఆనంద్ జూబ్లీ హిల్స్‌లో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగం చుకున్నారు. నిఘా విభాగం అధిపతి బి. శివధర్‌రెడ్డి తన సతీమణితో కలిసి గోపన్‌పల్లిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగం చుకున్నారు. సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మణికొండలో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ వెంకటగిరిలో గల వాల్టర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగం చుకున్నారు. రైల్వే అదనపు డిజిపి మహేష్ భగవత్ కుందన్‌బాగ్‌లో గల చిన్మయ



పాఠశాలలో కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు.

## కిషన్‌రెడ్డి, కెటిఆర్‌పై ఇసి చర్యలు తీసుకోవాలి

### నిబంధనలు ఉల్లంఘించడం బాధ్యతారాహిత్యం

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీ రామారావుపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఉంటూ వారు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని నారాయణ మండి పడ్డారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై ఇసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నాగపట్నం ఎంపి సెల్వరాజన్ మృతికి నారాయణ, కూనంనేని సంతాపం**

తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం ఎంపీగా కొనసాగుతున్న సీపీఐ పార్టీకి చెందిన సెల్వరాజన్ సోమవారం ఉదయం మరణించారని.. ఆయన మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సెల్వరాజన్ మృతి దళిత, బహుజనులకు, సీపీఐ పార్టీకి తీరని లోటన్నారు. మంగళవారం నాగపట్నంలో జరిగే సెల్వరాజన్ అంత్యక్రియలకు తాను హాజరుకానున్నట్టు నారాయణ సోమవారం ఒక వీడియో ప్రకటనలో తెలిపారు.

### సమస్యలు పరిష్కరించాలంటూ..

## ఎన్నికల బహిష్కరణ

### పలుచోట్ల రోడ్లపై బైఠాయింపు

### తాగునీరు, రోడ్లు, విద్యుత్, మైనింగ్‌లపై ఆందోళన

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఓటర్లు లోక్ సభ ఎన్నిల పోలింగ్‌ను బహిష్కరించారు. తమ సమస్యలను తీర్చితేనే కాని ఓటు వేసేది లేదని కరాఖండితంగా చెబుతున్నారు. వాళ్లను బుజ్జగించి ఓట్లు వేసేలా అధికారులు సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నా పలు చోట్ల వాటిని ఖాతరు చేయడం లేదు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నాగర్‌కర్నూలు, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లోని ఓటర్లు ఓటు వేయకుండా నిరసన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజీపేట్ గ్రామంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. గ్రామానికి రోడ్లు వేయాలని, త్రీఫేజ్ విద్యుత్ అందించాలని డిమాండ్ చేవ్శారు. అధికారులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా, తమ సమస్యలు పరిష్కరించిన తదుపరే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామ వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి రోడ్డుపై బైఠాయించారు. కొత్తూరు తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని నిరసన చేస్తున్న వారితో సంప్రదింపులు జరిపారు. రాబోయే ఎన్నికలకు ప్రత్యేక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని రాయమాదారం గ్రామసుథలు ఎన్నికలను బహిష్కరించారు. ఉదయం ఆ గ్రామం నుండి ఓటు వేయడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. తమ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేశారు. రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎస్ఎస్పీ కాలువపై వంతెన లేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని రహదారిపై గ్రామస్థులు బైఠాయించారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత గంట సమయం పూర్తి అయినా ఎవరూ ఓటు వేయకపోవడంతో మండల అధికారులు అక్కడకు చేరుకున్నారు. తొలుత పోలింగ్ కేంద్రం ఎదుట ఆందోళన చేసిన వారిని దూరంగా పంపించారు. గ్రామ శివారుకు వెళ్లి అక్కడ ఆందోళన చేస్తున్న గ్రామస్థులతో తహశీల్దారు, ఎంపీడీఓ, ఎస్సై సంప్రదింపులు జరిపారు. ఎన్నికల తర్వాత తమ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని నచ్చచెప్పి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తదుపరి గ్రామస్థులు ఓట్లు వేశారు. కాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అమరగిరిలో తాగు నీరు, విద్యుత్, రహదారుల సమస్యలను పరిష్కారం చేయాలని గిరిజనులు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని బల్మూర్ మండలం మైలారంలో ప్రజలు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేవారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న ఐనింగ్‌కు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఓటింగ్‌ను బహిష్కరించారు. పోలింగ్ బూత్‌లలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తరపున ఒక్క ఏజెంట్ కూడా రాలేదు,

## సిఎం రేవంత్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ



కొడంగల్‌లో పోలింగ్ సరళిపై వివరాలు తెలుసుకుంటున్న డి.కె.అరుణ

**కొడంగల్, మే 13, ప్రభాతవార్త:** కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించడంపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబుబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డి.కె.అరుణమ్మ తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం కొడంగల్‌లో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ కొడంగల్‌లో సిఎం ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించారని, ఓటమి భయంతో ముఖ్యమంత్రి అసహనంతో ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని చెప్పారు.

పోలింగ్ కొనసాగుతున్న సమయంలో ప్రెస్‌మీట్ పెట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీని తిట్టడం, రాజకీయాలు మాట్లాడడం కరెక్ట్ కాదని, ఇది ఇసి నిబంధనలకు విరుద్ధమని, ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిఎం స్థాయిలో ఉండి ఈ విషయం తెలుసుకోకపోవడం అవగాహన రాహిత్యమేనన్నారు. ఎంపిగా గెలువగానే మహబుబ్‌నగర్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, ఓటమి భయంతోనే రేవంత్ అబద్ధపు మాటలు, టైంపాస్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. 69 జిఒ కోసం రేవంత్‌రెడ్డి ఎందుకు పోరాటాలు చేయలేదని ప్రశ్నించారు. దమ్ముంటే జూరాల నుంచి పాలమూరు ప్రాజెక్టుకు నీళ్ల తీసుకునేలా అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టులు, కమీషన్లు రేవంత్‌కు అలవాటని, దశాబ్దాల తరబడి రాజకీయాల్లో ఉన్న తాను రేవంత్ రెడ్డిలాగా ఆలోచిస్తే దేశంలో కోటీశ్వరులుగా ఉండేటోళ్లమన్నారు. ప్రజలకు ఏమిచేస్తారో చెప్పకుండా ఓటుకు డబ్బు అని ప్రజల్ని అలవాటు చేయడం కరెక్ట్ కాదని మెడికల్ కాలేజీ కావాలంటే సెంట్రల్ గవర్నమెంట్ నిబంధనలు, మార్గదర్శకాలు లేకుండా ఎలా ఇస్తారని అన్నారు. ఎన్నికల్లో తాను గెలిస్తే కొడంగల్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు.

## రేపు సిపిజిఇటి-2024 నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న రాష్ట్ర విశ్వవిద్యాలయాలతోపాటు తెలంగాణ మహిళా యూనివర్సిటీ, జేఎన్‌టీయూ, జేఎన్ఏఎఫ్ఏయులోని ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2024 నోటిఫికేషన్ రేపు (బుధవారం) వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లోని పీజీ కోర్సులైన ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో సుమారు 40వేల వరకు పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. బుధవారం

**జూన్‌లో పరీక్షలు**

నోటిఫికేషన్‌ను జారీ చేసి దరఖాస్తులను స్వీకరించిన అనంతరం జూన్‌లో పరీక్షలను నిర్వహించనున్నారు. సీపీజీఈటీ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. రాష్ట్రంలోని పీజీ కోర్సులను అందించే యూనివర్సిటీల వీసీల సమావేశాన్ని బుధవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో నిర్వహించి.. వీసీలతో చర్చించిన అనంతరం నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజీల్లో అడ్మిషన్లను ఈ ప్రవేశపరీక్ష ద్వారా 2024-25 విద్యా సంవత్సరంలో పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను చేపట్టనున్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ పొందడం ఇకపై ఈజీ

### రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** ద్విచక్ర, మూడు చక్రాల లేదా నాలుగు చక్రాల వాహనాలను లైసెన్స్ ఇకపై సులభంగా లభిస్తుంది. ఈ మేరకు రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. 2024 తాజా డ్రైవింగ్ లైసెన్స్ అప్‌డేట్ నియమాలతో ఈ మార్పులు అన్ని ప్రైవేట్ డ్రైవింగ్ పాఠశాలలు, సంస్థలకు వర్తిస్తాయి. లైసెన్స్ పొందాలనుకుంటే డ్రైవింగ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో చేరి పరీక్షలో ఉత్తీర్ణులైతే సర్టిఫికెట్ ఇస్తారు. శిక్షణ ప్రమాణ పత్రం ఆధారంగా లైసెన్స్‌ను జారీ చేస్తారు.

## ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు

### బరిలో కాంగ్రెస్-తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్-రాకేశ్‌రెడ్డి, బిజెపి-ప్రేమేందర్‌రెడ్డి

### 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్, అదేరోజు సాయంత్రం ఫలితాల వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమ వారంతో ముగిసింది. మే 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించగా. ఈ నెల 13 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువు విధించారు. తాజాగా నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో అభ్యర్థులు పోలింగ్‌పై దృష్టి పెట్టారు. ఈనెల 27న పోలింగ్ జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. జూన్ 5న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. అదేరోజున ఫలితాల వెల్లడి ఉంటుంది. అయితే,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పల్ల రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన విష యం తెలిసిందే. దీంతో ఆయన ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్ని కల అనివార్యవమైంది. కాగా, ఈ నియోజకవర్గంలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బరిలో ఉన్నారు. శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, స్వతంత్ర అభ్యర్థులుగా పిడిశెట్టి రాజు, పూజారి సత్యనారాయణ, భీమా గుగులోతు, పెంచాల శ్రీనివాస్, కంటే సాయన్న, అల్వాల కనకరాజులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. ఉప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్‌గా పోటీచేసి రెండోస్థానంలో నిలిచారు. ప్రైవేటు టీచర్లు,టీచర్ల సం ఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ తమకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాగా, రాష్ట్రం లోని ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటుహక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలువురు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రాన్స్‌జెండర్ జనని ఓటు వినియోగించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును విజ్ఞతతో ఆలోచించి వినియోగించు కోవాలన్నారు. అన్నివిధాలుగా అండగా ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలని వారు సూచించారు. ఓటువేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,760 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కును పొంది ఉన్నారు. ఆదిలాబాద్‌లో 87 మంది, పెద్దపల్లిలో 103 మంది, కరీంనగర్‌లో 102 మంది, నిజామాబాద్‌లో 90 మంది, జహీరాబాద్‌లో 59 మంది, మెదక్‌లో 209 మంది, మల్కాజ్‌గిరిలో 542 మంది, సికిందరాబాద్‌లో 130మంది, హైదరాబాద్‌లో 196 మంది, చేవెళ్లలో 280మంది, మహబూబ్ నగర్‌లో 42 మంది, నాగర్‌కర్నూల్‌లో 39 మంది, నల్లగొండలో 169 మంది, భువనగిరిలో 79 మంది, వరంగల్‌లో 397మంది, మహబూబాబాద్‌లో106 మంది, ఖమ్మంలో 130 మంది ట్రాన్స్‌జెండర్లు ఓటు హక్కును కలిగి ఉన్నారు.

# కట్టుతప్పుతున్న పబ్‌లపై ఏవీ చర్యలు?

హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త: జంట నగరాల్లో పబ్‌లలో కొనసాగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా పూర్తిగా కొరవడింది. ఆయా ప్రాంతాల శాంతిభద్రతల పోలీసులు పబ్‌లలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలతో పాటు మాదకద్రవ్యాల వాడకంపై చూసీ చూడనట్లుగా ఉండడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసినపుడు కానీ ఈ గోల్‌మాల్ బయటపడడం లేదు. మూడేళ్ల క్రితం జూబ్లీ హిల్స్‌లోని అమ్నేషియా పబ్‌లో రొమేనియాకు చెందిన బాలిక (17)పై జరిగిన సామూహిక అత్యాచార ఘటన, అంతకుముందు ఆ తరువాత నగరంలోని పలు పబ్‌లలో వెలుగుచూసిన మాదకద్రవ్యాల విక్రయాలు, అశ్లీలనృత్యాల వ్యవహారం పబ్‌లలో కట్టుదాటుతున్న గబ్బు కల్చర్‌ను తేటతెల్లం చేయసాగింది. తాజాగా వారంరోజుల క్రితం జూబ్లీహిల్స్‌లో అఫ్టర్ 9 పబ్‌లో అశ్లీల నృత్యాల కేసుకు సంబంధించి 172 మంది అరెస్టయిన ఘటన సంచలనం రేపగా దీనిని తీవ్రంగా పరిగణించిన అబ్కారీ శాఖ సదరు పబ్‌ను మూసివేసింది.

హైదరాబాద్‌లో పబ్ కల్చర్ 1990 దశకంలోనే వచ్చినా 2000 తరువాతే వీటికి ఊపు వచ్చిందని చెప్పాలి. ఐటి పరిశ్రమ హైదరాబాద్‌లో వేళ్లూను కోవడం, లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగాలు లభించడంతో పబ్ కల్చర్‌కు మరింత ఊతం లభించింది. రియల్ ఎస్టేట్ రంగంతోపాటు మరి కొన్ని రంగాలు బలపడిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని పశ్చిమ మండలం, సైబరాబాద్‌లోని మాదాపూర్ జోన్‌లో వేల సంఖ్యలో సంపన్న కుటుంబాలు, అంతే సంఖ్యలో ఉద్యోగులు స్థిరపడ్డారు. ఒకప్పుడు పదిలోపే వున్న పబ్‌లు నేడు హైదరాబాద్‌లో 30కిపైగా వుండగా మాదాపూర్‌లో మరో పది వరకు వున్నాయి. పబ్‌ల ఏర్పాటుకు అబ్కారీ శాఖ అనుమతులే కీలకంగా వుండడం, ఇందులో అనేక కఠిన నిబంధనలున్నా కొందరు వ్యాపారులు పబ్‌లను ఏర్పాటు చేస్తూనే ఉన్నారు. సంపన్న వర్గాలకు చెందిన వారితోపాటు సినిమా రంగానికి చెందిన వారు సైతం పబ్‌లకు వెళ్లడం ఫ్యాషన్‌గా మారింది. కొన్ని పబ్‌లకు రెగ్యులర్ కస్టమర్లు వుంటున్నారు. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. పబ్‌లలో మైనర్లకు మద్యం అలవాటు చేస్తున్న ఘటనలు పెరిగిపోతుండగా మరోవైపు మాదకద్రవ్యాల వినియోగం కూడా పెరిగింది. రెగ్యులర్ కస్టమర్లకు నిర్వాహకులు రహస్యంగా అందిస్తున్న ఘటనలు అనేకం వెలుగు చూశాయి. రెండేళ్ల క్రితం బంజారాహిల్స్‌లోని పుడింగ్ అండ్ మింక్ పబ్‌లో నిర్వాహకులు కొందరు కస్టమర్లకు కొకైన్ సరఫరా చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లో రట్టయ్యింది. పబ్‌లలో మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు గతంలో ఆరోపణలు వచ్చినా ఇప్పటివరకు పోలీసుల దాడుల్లో ఎక్కడా ఇవి పట్టుబడలేదు. తొలిసారిగా పుడింగ్ అండ్ మింక్ పబ్‌లో కొకైన్ లభ్యమయ్యింది. మరో వైపు పబ్‌లకు జంటలుగా వస్తున్న వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించే వీలు కల్పిస్తున్నారనే ఆరోపణలు కూడా వున్నాయి. మూడేళ్ల క్రితం బంజారాహిల్స్ పరిధిలో గల అమ్నేషియా పబ్‌కు వచ్చిన 17 ఏళ్ల విదేశీ మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్‌రేప్ దేశ వ్యాప్తంగా సంచలనం రేపగా దీనికి కారకులైన నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మైనర్లు కూడా వుండగా ఇందులో కొందరు బడా బాబుల పిల్లలున్నారు.

దీంతో సమీపబస్తీల ప్రజలకు ఇక్కడి కార్యకలాపాల వల్ల నిత్యం సమస్యలే. తాజాగా అఫ్టర్ 9 పబ్‌లో అశ్లీల నృత్యాలు చేస్తున్న అమ్మాయిలతోపాటు నిర్వాహకులు, కస్టమర్లు మొత్తం 172 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేయగా ఈ నేపథ్యంలో ఈ పబ్‌ను అబ్కారీ శాఖ తాజాగా మూసివేసింది. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన ఆయా ప్రాంతాల శాంతిభద్రతల పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే బలమైన ఆరోపణలు వున్నాయి.

**మద్యంతో పాటు మాదకద్రవ్యాల సరఫరా, అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు**

**చూసీచూడనట్లుగా ఉంటున్న పోలీసులు**

**మూడేళ్లలో అనేక పబ్‌లు సీజ్.. తాజాగా ఆఫ్టర్ 9 పబ్ మూసివేత**

### టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసినపుడే కేసులు లేదంటే అంతా అయారాం...గయారాం

కాగా నగరంలోని పబ్‌లలో జరుగుతున్న అడ్డగోలు వ్యవహారాలపై ఆయా ప్రాంతాల శాంతి భద్రతల పోలీసులు చర్యలు తీసుకోవాల్సి వున్నా వారు ఉదాసీనంగా వుంటున్నారు. ఈ క్రమంలోనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి మరీ పబ్‌లలో జరుగుతున్న గబ్బు కల్చర్‌ను రట్టు చేసే వరకు ఇక్కడి అసాంఘిక వ్యవహారాలు బాహ్య ప్రపంచానికి తెలియడం లేదు. 2021 సెప్టెంబర్ నెలలో బేగంపేట్‌లోని లిబ్బన్ పబ్‌లో సాగిన గోల్‌మాల్ కార్యకలాపాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రట్టు చేయడం తెలిసిందే. దీంతో ఈ పబ్‌ను మూసివేశారు. దీని తరువాత పుడింగ్ అండ్ మింక్ పబ్ పైనా పశ్చిమ, ఉత్తర, మధ్య మండలాల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కాగా వ్యవహరించి దాడులు చేసి, మొత్తం గోల్‌మాల్‌ను రట్టుచేయడంతో పాటు ఏకంగా కొకైన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు బిజెపి నేతలు

## బర్కత్‌పురలో కిషన్‌రెడ్డి, జ్యోతినగర్‌లో బండి సంజయ్

## సలీంనగర్‌లో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో పలువురు బిజెపి అగ్రనేతలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని బర్కత్‌పురలో కేంద్ర మంత్రి, బిజెపి ఎంపి అభ్యర్థి కిషన్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోకి వచ్చే దీక్షా మోడల్ స్కూల్‌లో కిషన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్ జ్యోతినగర్‌లో పోలింగ్‌బూత్ నెంబరు.174లో కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకోగా, ముషీరాబాద్‌లోని శాంతి నికేత్ కో ఆపరేటీవ్ హౌజింగ్ సొసైటీ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ఎంపి డా.లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు. త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఉదయం 7గంటలకు మలక్‌పేట సలీంగనగర్ పరిధిలోని జిహెచ్‌ఎంసి కమ్యునిటీ హాల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగామాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు జుబ్లీహిల్స్‌లోని ఓబుల్‌రెడ్డి స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగర్‌కర్నూల్‌లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారశృతి, తార్నాకలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, హిమాయత్‌నగర్ పరిధజలో వాసవి స్కూల్ బూత్‌నెంబరు.31లో పార్టీ అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్‌లో జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ బూత్‌నెంబరు.113లో పార్టీ అభ్యర్థి డికె అరుణ డికె అరుణ తన ఓటు హక్కును వినియోగించుకోగా, చేవెళ్ల మండలంలోని గొల్లపల్లి ధర్మసాగర్ మండల పరిషత్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది

## మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో ఎంపీ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అత్యధిక స్థానాలలో విజయం సాధించి ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి రానుందని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బుధవారం కొల్లాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలన చేసిన గత బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పాతరేశారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందనీ, అలాగే, కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం మత రాజకీయాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ జోడో, న్యాయ్ యాత్ర చేయడం వల్ల ప్రజల ఆలోచన ధోరణిలో మార్పు వచ్చిందనీ, దేశవ్యాప్తంగా ఇండియా కూటమి మెజార్టీ సీట్లను గెలుచుకుంటుందని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.

# వర్షంతో గుజరాత్, కెకెఆర్ జట్ల మ్యాచ్ రద్దు

అహ్మదాబాద్, మే 13: ఐపిఎల్ 17వ సీజన్‌లో భాగంగా సోమవారం గుజరాత్ టైటాన్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వరుణుడు అంతరాయం కలిగించడంతో ఒక్క బంతికూడా



పడకుండానే రద్దుచేసినట్లు అంపైర్లు ప్రకటించారు. అహ్మదాబాద్‌లో ఉరుములు, మెరుపులతోకూడిన వర్షం వల్ల అసలు టాస్ వేయడమే సాధ్యం కాలేదు. కనీసం ఐదు ఓవర్ల ఆటను నిర్వహించాలని చూసినా వర్షం పలుమార్లు అంతరాయం కలిగించింది. దీనితో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించి గుజరాత్, కోల్‌కత్తాలకు చెరొక పాయింట్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలనుకున్న గుజరాత్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. ఈ మ్యాచ్ రద్దుకావడంతో గుజరాత్ 11 పాయింట్లు అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమించింది. కోల్‌కత్తాప్రస్తుతం 19 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. రాజస్థాన్‌తన చివరి లీగ్‌మ్యాచ్‌లో ఓడినా కోల్‌కత్తా టాప్2లో నిలుస్తుంది. మరే ఇతర జట్టుకు మొదటి రెండుస్థానాల్లో నిలిచే ఛాన్స్ లేదు.

# చింతమడకలో కెసిఆర్, నందినగర్‌లో కెటిఆర్ ఓటు

## తొలిసారి ఓటేసిన హిమాన్ష్, మిస్ అయిన కవిత

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13: బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. సిద్దిపేట జిల్లా చింతమడకలో తన సతీమణితో కలిసి చంద్రశేఖరరావు ఓటు వేశారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

అంతకు ముందు ఎర్రవెల్లి నివాసం నుంచి చింతమడకకు చేరుకున్న బిఆర్‌ఎస్ అధినేతకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మాజీ సిఎం కావడంతో అధికారులు సైతం అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నందినగర్‌లో జిహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తన సతీమణితో కలిసి ఓటు వేశారు.

కెటిఆర్ కుమారుడు హిమాన్ష్ మొదటిసారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లకోసారి ప్రభుత్వాలను ఎన్నుకునే అరుదైన అవకాశం ఎన్నికలు కల్పిస్తాయని, ఎలాంటి ప్రభుత్వం కావాలో రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశం ఓటు హక్కు అని కెటిఆర్ పేర్కొన్నారు.

మన ప్రభుత్వాలను మనం నిర్ణయించే అధికారం ప్రజల చేతుల్లోనే ఉన్నప్పుడు ఓటు వేయకుండా తర్వాత నిందిస్తే లాభం లేదని హితవు పలికారు. మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్ధిపేటలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సతీసమేతంగా ఓటు వేసిన ఆయన ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాకలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. అయితే ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి తిహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈసారి తన ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. తన ఓటు హక్కును వినియోగించుకోవడంలో మిస్ అయ్యారు.

# కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్‌రెడ్డి

## ఆర్టీసీ బస్సులో వెళ్లి ఓటువేసిన పొన్నం

## మధిరలో భట్టి విక్రమార్క, ఖమ్మంలో తుమ్మల

## నారాయణపురంలో పొంగులేటి, ములుగులో సీతక్క

## భూపాలపల్లిలో లైన్‌లో నిల్చుని ఓటేసిన శ్రీధర్‌బాబు



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13: వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలోని బాలుర ఉన్న పాఠశాలలో సిఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఖమ్మం గొల్లగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కల్లూరు మండలం నారాయణపురంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ములుగు జిల్లా జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, సంగారెడ్డి జోగిపేటలో మంత్రి దామోదర రాజనర్సింహ, వంచనగిరిలో మంత్రి కొండా సురేఖ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ కేంద్రమైన సుందరయ్య నగర్ పోలింగ్ బూత్‌లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్ట విక్రమార్కతో పాటు ఆయన సతీమణి నందని, కుమారుడితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ అత్యంత పవిత్రమైనదని, మంచి నాయకులను ఎన్నుకొని ఓటు విలువకు సార్థకత చేకూర్చాలని పిలుపు నిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 151 బూత్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ఓటు వేశారు. అందరితో పాటు సాదాసీదాగా వరుస క్రమంలో నిల్చుని అందర్నీ పలకరిస్తూ తన ఓటును వినియోగించుకున్నారు. అంతకు ముందు మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల,బాలుర ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో ఎన్నికల సందర్భంగా ఓటర్లతో కలిసి సరదాగా ముచ్చటించారు.

### ఆర్టీసీ బస్సులోవెళ్లి ఓటు వేసిన మంత్రి పొన్నం

ఎన్నికల కమిషన్ చెప్పినట్లుగా భారత పౌరుడిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి తన ఓటు హక్కును వినియోగించుకున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో కుటుంబ సమేతంగా ఆర్టీసి బస్సులో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మత తత్వానికో, ప్రాంతీయత్వానికో, కుల తత్వానికో, ప్రలోభాలకో లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి పౌరుడు ఎన్ని పనులు ఉన్నా బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### దేశంలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలి : మంత్రి ఉత్తమ్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని దేశంలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యపేట జిల్లా కోదాడ పట్టణంలోని 182వ పోలింగ్ బూత్‌లో ఆయన సతీమణి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం పెరిగేలా ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం అన్నారు.

### ఓటంటే అంటే ప్రశ్నించే ధిక్కార స్వరం: మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. ఓటు అంటే ప్రశ్నిం ధిక్కార స్వరమని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అది ఉపయోగించుకున్నప్పుడే ప్రశ్నించే హక్కు ఉంటుందని వ్యాఖ్యానించారు. ఓటు వేస్తే మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి అది దోహదపడుతుందని పేర్కొన్నారు.

# ఎపిలో పలు చోట్ల పోలింగ్ హింసాత్మకం

>> జిల్లాలో నల్లమాడ మండలం నల్లసింగయ్యగారిపల్లిలోని పోలింగ్ కేంద్రం వద్ద రిగ్గింగ్ జరుగుతోందని ప్రచారం జరగడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు హుటాహుటిని అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దీనితో కొందరు వారిద్దరిపై దాడికి యత్నించడంతో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భద్రతాబలగాలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అనంతపురంం తాడిపత్రిలో కమాన్ సర్కిల్‌లో వైసీపీ, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరస్పరం రాళ్లతో దాడి చేసుకోవడంతో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పలు వాహనాలను ధ్వంసం చేశారు.

సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. అన్నమయ్య జిల్లా పుల్లంపేటలో వైసీపీ జనసేన ఏజెంట్ల మధ్య వివాదం తలెత్తింది. వీరి ఘర్షణతో విసుగు చెందిన ఓటర్లు ఈవీఎంలను పగులగొట్టారు. దీనితో కొద్దిసేపు పోలింగ్ నిలిచి పోయింది. వెంటనే అధికారులు ఈవీఎం లను తీసుకువచ్చి పోలింగ్ కొనసాగించారు. కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీ కూటమి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు వెంటనే భారీగా మోహరించి పరిస్థితిని అదుపుచేశారు. పల్నాడు జిల్లా క్రోసూరులో కూడా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం గొట్టిపాడు వద్ద జనసేన నేత కారుకు ప్రత్యర్థి వర్గం కార్యకర్తలు నిప్పు పెట్టారు. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ కారుపై దాడి చేయడంతో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. రెంటాలలో కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా పాల్వాయిగేటు దగ్గర సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కారుపై జరిగిన దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. మాచర్ల నియోజవర్గం రెంటచింతల మండలం తుమ్మూరు కోటలో ఒక వర్గం వారు ఈవీఎంలను ధంసం చేయడంతో సుమారు రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. కృష్ణాజిల్లా పోరంకిలోని ఒక కేంద్రంలో దొంగ ఓట్లు పోల్ చేస్తున్నారని వైసీపీ, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.

# బీహార్ మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌మోడీ కన్నుమూత



పాట్నా, మే 13: బీహార్ మాజీ ఉపముఖ్య మంత్రి సీనియర్ బిజెపి నాయకుడు సుశీల్‌మోడీ కన్నుమూసారు. బీహార్ ప్రస్తుత డిప్యూటీ సిఎం విజయ్‌కుమార్ సిన్హా తన ఎక్స్ పోస్టులో ఆయన మరణవార్తను ధృవీకరించారు. ఆరునెలలక్రితమే ఆయనకు కేన్సర్ ఉందని వైద్యులు ధ్రువీకరించారు. అందువల్లనే ఆయన 17వ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉన్నారు. 72 ఏళ్ల సుశీల్‌మోడీని బిజెపి తన స్టార్‌క్యాంపెనర్ల జాబితాలో ఒకరిగా ప్రకటించింది. అంతే కాకుండా మేనిఫెస్టోకమిటీ సభ్యునిగా కూడా నియమించింది. మూడుదశాబ్దాల రాజకీయ కెరీర్‌లో మోడీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, లోక్‌సభ, రాజ్యసభ ఎంపిగా కూడా కొనసాగారు. 2005 నుంచి 2013వరకూ ఒకపర్యాయం, 2017 నుంచి 2020 వరకూ రెండోపర్యాయం డిప్యూటి సిఎంగా పనిచేసారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో మాకు గొప్ప ఫలితాలు వస్తాయి

## పోరాట పటిమ ప్రదర్శించిన శ్రేణులకు ధన్యవాదాలు: మాజీ మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13: లోక్‌సభ ఎన్నికల్లో మాకు గొప్ప ఫలితాలు వస్తాయని, ఈ ఎన్నికల్లో అద్భుతమైన పోరాటపటిమ ప్రదర్శించిన క్షేత్ర స్థాయి బిఆర్‌ఎస్ శ్రేణులు అందరికీ, పార్టీ నాయకులకు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టాలు అన్నది కాకుండా.... ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా సవాళ్ళు ఎదుర్కొని తిరిగి నిలబడి పోరాటం చేశామన్నదే ముఖ్యం అన్న నానుడిని నిజం చేసిన పార్టీ కార్యకర్తలకు కెటిఆర్ అభినందనలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడటం ఆషామాషి వ్యవహారం కాదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో పార్టీ అధ్యక్షులు కెసిఆర్ వెంట నడిచి, ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతం అన్నారు. గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన,ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కెటిఆర్‌కు సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ సోషల్ మీడియా



వారియర్లకు,కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరి ఎలాంటి చెల్లింపులు చేయకుండా... పార్టీ మీద తెలంగాణ మీద ప్రేమతో పని చేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ కెసిఆర్‌పై ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించి, అద్భుతంగా కొట్లాడారన్నారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం గొప్ప ఫలితాలనను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో పాటు తమ వెంట నిలిచిన తెలంగాణ ప్రజలందరికీ కెటిఆర్ ధన్యవాదాలు తెలియజేశారు.

# బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ గరుడ బస్సు

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

## మరోముగ్గురికి తీవ్రగాయాలు

రఘునాథపల్లి, మే 13, ప్రభాతవార్త : ఆర్‌టీసీ గరుడ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ ఎస్‌ఆర్‌ఆర్ తోటకు చెందిన తెలుకలపల్లి రవీందర్ (35) తన భార్య జ్యోతి(30), కుమారుడు భావేష్(10)లతో కలిసి హైదరాబాద్ నుంచి తన టీఎస్ 30బి 2801నంబరుగల స్కూటీపై వస్తున్నాడు. ఇదే క్రమంలో మండలకేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో గల మొబైల్ టిఫిన్‌సెంటర్ వద్ద ఆగి టిఫిన్ చేస్తున్నారు. అదేసమయంలో హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లుతున్న వరంగల్-1 డిపోకు చెందిన టీఎస్ 09 జడ్ 8051నంబరుగల గరుడ బస్సు అతివేగంగా వచ్చి టిఫిన్ చేస్తున్న వారిపై నుంచి దూసుకపోవడంతోపాటు టిఫిన్‌సెంటర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో జ్యోతి అక్కడికక్కడే దుర్మరణం చెందగా రవీందర్, అతని కుమారుడు భావేష్ తవ్రంగా గాయపడ్డారు. దీంతోస్థానికులు చికిత్స నిమిత్తం వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఎంజీఎంకు తరలించే క్రమంలో వారు ఇద్దరు మృతిచెందారు. అదేవిధంగా సోమయ్యకుంట తండాకు చెందిన టిఫిన్‌సెంటర్ నిర్వాహకులు నునావత్ సంతోష్‌కుమార్, శ్రీకాంత్‌లకు గాయాలు కాగా, చికిత్సనిమిత్తం వారిని



హైదరాబాద్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం వాటిల్లకుండా చర్యలు తీసుకొని కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌హెచ్ 163 హైదరాబాద్-భూపాలపట్నం రోడ్డుపై మొబైల్ టిఫిన్ సెంటర్లు నెలకొల్పడంతో జనాలు గుమ్మిగూడి వాహనాలు పార్కుచేయడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై పోలీసు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాగా, ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన భర్త రవీందర్‌తోపాటు భార్య జ్యోతి, కుమారుడు భావేష్ మృతి చెందడంతో అక్కడి స్థానికులు కంటతడిపెట్టారు.

# అశ్వారావుపేటలో ఎన్నికలవేళ విషాదం

## ఓటరు, ఎన్నికల ఉద్యోగి మృతి

అశ్వారావుపేట రూరల్, మే 13, ప్రభాతవార్త: ఖమ్మం పార్లమెంట్ స్థానానికి గాను అశ్వారావుపేటలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ విషాదం నెలకొంది. పేరాయిగూడెం పంచాయతీలోని నెహ్రూనగర్ 165వ పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న చిన్నికృష్ణ అనే ఉద్యోగి గుండెపోటుతో మరణించారు. ఈయన కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కృష్ణ మృతితో పలువురు ఉద్యోగులు తీవ్ర సంతాపం తెలిపారు. అదే విధంగా మండలంలోని వేదాంతపురం గ్రామంలో కాశి నాగేశ్వరరావు(54) అనే ఓటర్ ఓటు వేసేందుకు వాగొడ్డుగూడెం పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు.



కాశి నాగేశ్వరరావు (ఫైల్)


రాజంపేట పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు


ఓటు వేసిన నాదెండ్ల మనోహర్


ఓటు వేస్తున్న విజయసాయి రెడ్డి


ఓటు వేసిన వైఎస్ భారతి

# తిరుపతి జిల్లాలో దొంగ ఓటర్ల కలకలం

## వైఎస్సార్సీ, టిడిపి మధ్య ఉద్రిక్తత

## ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువలో గాల్లోకి పోలీసు కాల్పులు


దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దొంగ ఓటర్ల కలకలం రేకెత్తించడం తప్ప 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోప్రశాంతంగాముగిసింది.సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ కేంద్రాల్లో క్యూలో నిల బడిన ఓటర్లందరికీ రాత్రి 8గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం 7గంటలకుప్రారంభమైనఎన్నికల ఓటింగ్ సరళి ఒకటిరెండు పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంలు మొరాయించడం తప్ప మిగిలిన అన్ని చోట్ల సకాలంలో ఓటింగ్ మొదలైంది. ఉదయం 6గంటలకే క్యూలో నిలబడిన ఓటర్లు పోలింగ్ ప్రక్రియ మొదలవడంతో ఓటు హక్కు వినియో గించుకున్నారు. తిరుపతి జిల్లా అంతటా పూర్తిస్థాయిలో భారీగా పోలీసుబలగాలు మొహ రింపజేసి, భద్రత కల్పించడంతో అంతా ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 6గంటల సమ యానికి తిరుపతి జిల్లాలో 65శాతం పోలింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట, సత్యవేడు,చంద్రగిరి నియోజక వర్గాల్లోని అనేకపోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సాయంత్రం 6గంటలకు కూడాబారులుతీరి వున్నారు. రాత్రి వరకు పోలింగ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2,140పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 1,461 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో నడిచాయి. తిరుపతిజిల్లాలో పట్టణ ప్రాంతాల్లోనే గాక గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ సారి ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఉదయం నుండి ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు.రాష్ట్రంలోనే తిరుపతి అసెంబ్లీకి అత్యధికంగా 46మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఓటర్లు కూడా తమ అభ్యర్థికి ఓటు వేసేందుకు కొంత సమయం పట్టింది.తిరుపతి జిల్లాలో 18,12,980మంది ఓటర్లు ఉండగా ఇటీవలకొత్తగా 41,993మంది యువత ఓటు హక్కు ఏర్పరచు కున్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 3,02,503 మంది ఓటర్లు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2,48,536మంది ఓటర్లు, వెంకటగిరి నియోజకవర్గంలో మొత్తం 2,43, 582 మందిఓటర్లు, గూడూరు నియోజక వర్గంలో మొత్తం 2,45,205మంది ఓటర్లు, సూళ్ళూరుపేట నియోజకవర్గంలో 2,42,610 మంది ఓటర్లు ,చంద్రగిరి నియోజక వర్గంలో 3,155,159మంది ఓటర్లు,సత్యవేడు నియోజక వర్గంలో 2,15,385మంది ఓటర్లు ఉన్నారు.

**ఉత్సాహంగా ఓటేసిన ఓటర్లు:**

తిరుపతి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవరా ్గల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు ఉత్సాహంతో వచ్చి ఓటు వేయడం కనిపించింది. ఉదయం పోలింగ్ ప్రారంభమైన గంటసమ యంలో 2శాతంఓటింగ్ నమోదైంది.ఉదయం 9గంటలసమయానికి తిరుపతి అసెంబ్లీలో 10.15శాతం,శ్రీకాళహస్తి8.2శాతం,వెంకటగిరి10 .శాతం, గూడూరు 4.67 శాతం,సూళ్ళూరుపేట 10.25శాతం,చంద్రగిరి 11.1శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1గంటసమయానికి తిరుపతిలో 30.34శాతం, శ్రీకాళహస్తి 46.85, వెంటకగిరి41.14శాతం,గూడూరు35.66,సూళ ్ళూరుపేట 41.12, చంద్రగిరి 44.83,సత్యవేడు 33.75 శాతం ఓటింగ్ నమోదైంది.

కాగా సాయంత్రం 5గంటలవరకు తిరుపతి పార్లమెంట్‌కు 65.91శాతం ఓట్లు నమోద య్యాయి. ఇకతిరుపతిఅసెంబ్లీకి 52.37శాతం, వెంకటగిరి 69.2శాతం, శ్రీకాళహస్తి 72.34 శాతం, గూడూరు 63.56శాతం, చంద్రగిరి 70.9శాతం, సత్యవేడు అసెంబ్లీకి 65.34శాతం ఓటింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలో 65.88 శాతంకాగా పోలింగ్ ప్రక్రియ ముగిసే సమయా నికి 69శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తోంది.

**వైఎస్సార్సీ దొంగ ఓటర్లతో గందరగోళం:**

తిరుపతి జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రశాంతంగా జరిగిన ఎన్నికల పోలింగ్ తిరుపతి నగరంలోని జీవకోన, దొడ్డాపురంవీధి, కెటిరోడ్డులోని ఓరియంటల్ కళాశాల పోలింగ్ కేంద్రం, సుంద రయ్యనగర్, దొడ్డాపురం వీధి,పల్లెవీధిలోని పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని టిడిపి, జనసేన,బిజెపి కూటమి నాయకులు పట్టుకుని పోలీసులకు అప్పగిం చారు. బిఎస్ఎఫ్ బలగాలు వారికి తగిన రీతిలో గుణపాఠం చెప్పారు. తిరుపతి కరణాల వీధిలో వైకాపాకు ఓటు వేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీని తొలగించాలని ఎన్డీఎ కూటమి ఎన్నికల అధికారులకు ఫిర్యాదుచేయగా,దానిని తొలగించారు. కాగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువ పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన కొందరు వైసిపి వారిని పట్టుకున్నారు. టిడిపి కార్యకర్తలు పట్టుకున్నారనే నెపంతో అక్కడ ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. చివరకు సిఆర్‌పిఎఫ్ బలగాలు కలుగజేసుకుని ఇరువర్గాలను తరిమేయడానికి గాల్లోకి కాల్పులుజరిపారు. దీంతోపూర్తిగా పోలీసులు మోహరించారు. తిరుపతినగరంలో కూడావైసిపినాయకులు దొంగఓట్లకు ప్రయత్నించ డంతో కూటమి నేతలు అడ్డుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న

# సిఎం దంపతులు

### ఇడుపులపాయలో ఓటువేసిన షర్మిల, కసనూరులో బిటెక్ రవి


కసనూరులో ఓటువేసిన బిటెక్‌రవి

**పులివెందుల, మే 13, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డిలు బాకరాపురంలోని 138వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళరెడ్డి ఇడుపులపాయలోని 268వ పోలింగ్ కేంద్రంలో, టిడిపిఅభ్యర్థి బిటెక్ రవి సింహాద్రి పురం మండలంలోని కసనూరులో వారి వారి అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకు న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వస్థలం పులివెందులలో ఓటువేశారు. ఆ సమయంలో క్యూలో నిల్చున్న ఓటర్లను ఆయన అభివాదం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. మరోవైపు ఆయన సతీమణి వైఎస్ భారతి అక్కడ ఉన్న చిన్నారులు, అభిమానులతో ఫోటోలు దిగి సందడి చేశారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా బయలుదేరి గన్నవరం వెళ్లారు. అలాగే వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులు, పలువురు ప్రము ఖులు వారి ఓటుహక్కును వినియోగించుకు న్నారు. వైఎస్‌షర్మిళ, బిటెక్ రవిలు నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు.

# గుడివాడలో 75.40 % పోలింగ్!



గుడివాడలో ఓటు వేస్తున్న కొడాలి నాని

**గుడివాడ, మే 13 ప్రభాతవార్త:** గుడివాడల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుండి ఓటర్లు పోలింగ్ స్టేషన్‌ల వద్ద బారులు తీరారు. ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం 6గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని ఎన్నికల అధికారులు వెల్లడించారు. కూటమి అభ్యర్ధి వెలిగండ్ల రాము గుడివాడ టౌన్ హైస్కూల్ 63వ నెంబర్ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సడలిని పరిశీలించారు. అలాగే వైఎస్సార్సీపీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) గుడివాడ రాజేంద్రనగర్ 64వ నెంబర్ పోలింగ్ బూత్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల పోలింగ్‌లో ఎక్కువశాతం మహిళలు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఓటు వేసిన విజయసాయిరెడ్డి

**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త:** రూరల్ నియోజకవర్గం కొండయపాలెం, 191 పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అతనితో పాటుగా ఆయన సతీమణి సునంద రెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు వేసిన విపిఆర్ దంపతులు

**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త- వైద్యం :** నగరంలో ఉన్న ఎస్ఆర్‌కె స్కూల్ పోటింగ్ బూత్‌లో రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన మితి మీరి పోయిందని, ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన సమయం అసన్నమైందన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం కావాలంటే అది టిడిపికే సాధ్యమవుతుంద న్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఓటు వేసి రామరాజ్యానికి స్వాగతంపలకాలని కోరారు.

## పల్లంలో టిడిపి, వైఎస్సార్సీ వర్గాల కొట్లాట, గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 13, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా చెదురుముదురు సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముమ్మిడివరం నియోజక వర్గం పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల కొట్లాటకు దారితీసింది. ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా నిలిచా రంటూ రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పలువురు గాయపడ్డారు. విషయం తెలిసి పోలీసు బలగాలు హుటాహుటీన చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. నియోజకవర్గంలో అత్యంత సమ స్యాత్మక గ్రామాల్లో ఒకటైన పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఈ కొట్లాట జరిగింది. మత్స్యకార వర్గాలకు చెందిన ఇరువర్గాలు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో మరో వర్గానికి చెందిన వ్యక్తులకు తీవ్ర గాయాల య్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో రక్షణ బలగాలు హుటాహుటీన చేరుకున్నాయి.

# ఉమ్మడి పశ్చిమలో భారీగా పోలింగ్

### • తీర్పు సుస్పష్టం • అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ • నరసాపురంలో ఎస్సైదాష్టీకం


ఓటు వేసిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఓటింగ్ సరళి ఉదయం నుండి పెరుగుతూ వెళ్ళింది. చెదురుమదురు సంఘటనలు మినహా ఎక్కడ ఉధృక్తత పరిస్థితులు లేవు.పోలింగ్ దూరం పాటించే నిబంధనల మేర అక్కడ ఎస్సై పోలీస్ మార్క్ జులుం చూపించడంతో కుటుంబ సభ్యులు ఎస్సైపై కేసుపెట్టారు. ఉండిలో రఘురామకృష్ణరాజు,శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు భీమవరంలో,రాష్ట్రప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు నరసా పురంలో, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనా రాయణ తాడేపల్లిగుడెంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

దివ్యాంగులు,వృద్ధులు ఎండను లెక్కచెయికుండా ఓటును వేశారు. చింతలపూడిలో 69శాతం, దెందులూరులో 75శాతం,ఏలూరులో 65శాతం, కైకలూరులో 74శాతం,నూజివీడులో 77శాతం, పోలవరంలో 73శాతం, ఉంగుటూరులో 74 శాతం ఓట్లు పోలైనట్లు ప్రాధమిక సమాచా రంలో వెల్లడించారు.పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధికంగా భీమవరంలో 1,71,507 ఓట్లు పోలయ్యాయి అంటే 88శాతం ఓట్లు పోల య్యాయి. ఉండిలో 78శాతం,తణుకులో 49శాతం, నరసాపురంలో 62శాతం ఓట్లు పోలుకాగా పాలకొల్లు,తాడేపల్లిగుడెంలో ప్రాధ మిక సమాచారం మేర 60శాతం లోపు ఓట్లు పోలైనట్లు పేర్కొన్నారు అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా ఫైనల్ పర్సెంటేజ్ మారే అవకాశం లేకపోలేదు. పశ్చిమ జిల్లాల్లో 14,72,923 ఓట్లుకు గాను 10,05,370 ఓట్లు పోలైన్నట్లు జిల్లా మొత్తం 68.26గా చూపించారు.

కొన్ని నియోజకవర్గాల్లో వడగాల్పు ఎక్కువుగా వుండటం,రైతులు ధాన్యం పనుల్లో నిమగ్నమై నట్లు భావిస్తున్నారు. ఈ 7 నియోజకవర్గాల్లోను మహిళా ఓటర్లే అధిక శాతం పోలింగ్‌లో పాల్గొన్నారు.తాడేపల్లిగుడెం నియోజకవర్గంలో పురుషుల ఓట్లశాతం కేవలం 56.23గా నమో దయ్యింది.ఓట్ల శాతం సరళను బట్టి అభ్యర్థులు ఎవరికి వారు గెలుపు అంచనాలు కడుతున్నారు. ప్రాధమిక సమాచారం మేరకు పౌరులు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం చేపట్టపోతున్నది ఎవరికి గెలుపు అవకాశాలున్నాయి అనే అంశాలపై చర్చ సాగుతున్నాయి.

# అన్నమయ్య జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతం

### పులివెందులలో ఓటు వేసిన సిఎం జగన్, కలికిరిలో కిరణ్ కుమార్, ఇడుపులపాయలో షర్మిల

**కడప, మే 13 ప్రభాతవార్త బ్యూరో :** స్వల్ప సంఘటనలు మినహా, కడప, అన్నమయ్య జిల్లాల్లో సోమవారం జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసా గింది. ఉదయం నుంచే ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కడప, రాజంపేట పార్లమెంటు పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, కడప, కమలాపురం, రైల్వేకోడూరు, రాజంపేట రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు. పులివెందులలోని భాకరాపురం పోలింగ్‌కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతితో కలిసి ఓటు హక్కులు వినియోగించుకున్నారు, పిసిసి చీఫ్ షర్మిల ఆమె భర్త అనిల్‌తో కలిసి ఇడుపుల పాయలో ఓటు వేశారు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం నగిరిపల్లెలో తన ఓటు హక్కు వినియోగించుకోగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా కడపలో ఓటు వేశారు. మైదుకూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి లోని చాపాడు మండలం చిన్నగులవలూరులో తెదేపా ఏజెంటుపై వైఎస్సార్సీ వర్గీయులు దాడిచేశారు. దాడిలో ఏజెంటు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చెక్కదిద్దారు ఈదాడిఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.

రాయచోటి నియోజకవర్గం పరిధిలోని లక్కిరెడ్డి పల్లె మండలం చవటపల్లె పోలింగ్ బూతులో వైఎస్సార్సీ, టిడిపి వర్గీయులమధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈఘటనలో పలు వాహనాలు ధ్వంసమ య్యాయి. టిడిపిఅభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసు అధికారులు అక్క డికి చేరుకుని ఇరువర్గాల వారికి నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. దీంతో మళ్లీ ఘర్షణలు జరగకుండా పోలింగ్ ముగిసేవరకు పోలీసులు భద్రత పెంచారు. సాయంత్రం 5గంటలకే కడపలో 70 శాతం పోలింగ్ నమోదు కాగా,అన్నమయ్య జిల్లాలో 65 శాతం పైగా నమోదు అయింది. ఎన్నికల్లో పులివెందుల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజంపేట పార్లమెంటుకు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, కడప పార్లమెంటుకు షర్మిల, కడప అసెంబ్లీ బరిలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాలు పోటీ చేసిన వారిలో ముఖ్యులుగా ఉన్నారు. కడప పార్లమెంటు ఎన్నిక ఆసక్తి కరంగా మారింది. ఇక్కడ ముక్కోనపు పోటీ జరిగింది. వైసీపీ తరఫున అవినాష్‌రెడ్డి, తెదేపా తరఫున భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షర్మిల బరిలో నిలిచారు. దీంతో ఇక్కడ ఎన్నికలు ఆసక్తికరంగా మారింది.


సోమవారం ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి కూలిపోయిన షామియానాలు

## ఉదయగిరిలో వర్షంలోనూ

# ఓటువేసిన జనం

**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఉదయగిరి పట్టణంలో భారీ వర్షం తాకిడికి ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ చేసే హై స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన షామియానాలు కుప్పకూలిపోయాయి. భారీ వర్షంతో ఓటింగ్ ప్రక్రియ వర్షం ఆగిన తర్వాత మళ్లీ మొదలైంది. వర్ష ప్రభావం వలన సమయాన్ని ఎన్నికల అధికారులు 7.30 గంటల వరకు పొడిగించారు. అనంతరం ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలిరావడం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసి ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు.

రాత్రి తొమ్మిది దాటిన తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు భారీ క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటును వినియో గించుకున్నారు. ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లడమే కాకుండా ఎన్నికల సిబ్బందికి కాస్త ఇబ్బందిగా మారింది. స్ట్రాంగ్ రూమును పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారులు మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలకు ఇవిఎంల రిసీవింగ్ ప్రాంతానికి మార్చారు. వర్షం కారణంగా విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసిన అధికారులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతంలో జనరేటర్లతో విద్యుత్తును పునరుద్ధరించారు. భారీ క్యూలైన్‌లో ఉన్న ఓటర్లుకు తినడానికి బిస్కెట్లు, త్రాగునీరు అందించారు. పరిస్థితికి అనుకూలంగా ఏఆర్‌ఓ నెహ్రూ బాబు సిబ్బందితో సమన్వయం చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లను చేశారు.

ముఖ్యంగా ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ అనూష తదితరులు తన సిబ్బందితో ఉదయగిరి మండల స్థాయిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు స్వచ్ఛందంగా ఓటు వేసుకునే హక్కును కల్పించారు.

# చెమట ఎక్కువగా పడుతోందా ?

కాలమేదైనా.. ఏ సీజన్‌లో ఉండే సమస్యలు ఆ సీజన్‌లో ఎదురవుతూనే ఉంటాయి. ఇక ఎండాకాలంలో తలెత్తే సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓ వైపు భానుడి భగభగలు, మరోవైపు వడగాలులు. వీటి ప్రభావంతో అడుగు బయట పెట్టాలంటేనే భయమేస్తుంది. దీనికి తోడు చెమట చికాకు. అయితే కొందరిలో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఫ్యాన్లు, కూలర్ల ముందు కూర్చున్నా కొంతమందిని చెమట సమస్య వదలదు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే డీ హైడ్రేషన్‌కి గురయ్యే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం రండి..



చెమట ఎక్కువగా పట్టడానికి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, అధిక బరువు, మధుమేహం, ఆందోళన, కోపం, శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు, మెనోపాజ్.. ఇలా వివిధ కారణాలు వల్ల చెమట ఎక్కువగా పట్టే అవకాశం ఉంటుందట! అయితే చెమట వల్ల శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోవడం మాట వాస్తవమే అయినప్పటికీ ఇది మరీ అధికంగా ఉంటే మాత్రం ఈ సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ మిశ్రమంతో..** కొంతమందికి చంకల్లో ఎక్కువగా చెమట పడుతుంటుంది. అలాంటి వారు ఈ చిన్న చిట్కా ప్రయత్నించడం మంచిది. కొద్దిగా కార్న్‌స్టార్చ్‌లో కాస్త బేకింగ్ సోడా, సరిపడినంత ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చంకల్లో అప్లై చేసి అరగంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే కొద్ది రోజుల్లో అధిక చెమట సమస్య నుంచి విముక్తి పొందచ్చు.

**జ్యూసులు ఇలా !...** ఎండాకాలంలో ఏ పండ్ల రసమైనా



లొట్టలేసుకుంటూ మరీ తాగేస్తుంటాం. కానీ ఏదైనా ఔషధ గుణాలున్న పానీయాలు తాగమంటే మాత్రం మొహం తిప్పేసుకుంటాం. అయితే అధిక చెమట సమస్యతో బాధపడేవారికి ఇలాంటి ఔషధ గుణాలున్న జ్యూసులు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా గోధుమగడ్డి జ్యూసు, టొమాటో రసం.. వంటి వాటిలో సి.బి6, బి12 విటమిన్లు, ఫోలికామ్లం, ఇతర ఖనిజాలు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. ఇవన్నీ శరీరం నుంచి ఎక్కువ మొత్తంలో విడుదలయ్యే చెమటను తగ్గిస్తాయి. తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తపడచ్చు.

**నీటి మోతాదు తగ్గకుండా ...** వేసవిలో డీ హైడ్రేషన్‌కు గురికాకుండా ఉండాలంటే నీళ్లు ఎక్కువగా తాగడం తప్పనిసరి. దీంతో పాటు పాలకూర, క్యాలీఫ్లవర్, పుచ్చకాయ, ద్రాక్ష, తర్బూజా.. వంటి కూరగాయలు, పండ్లు తీసుకోవడం తప్పనిసరి. ఇవన్నీ శరీరం నుంచి విడుదలయ్యే చెమటను తగ్గించడంతో పాటు జీవక్రియల్ని వేగవంతం చేస్తాయి. డీహైడ్రేషన్‌కి గురికాకుండా కాపాడతాయి.

**వేడి తగ్గడానికి ఇలా ...** ★. పచ్చిమిర్చి, మసాలాలు.. వంటి కొన్ని ఘాటైన పదార్థాలు కూడా శరీరంలో అధిక వేడి పుట్టించి ఎక్కువ చెమట విడుదలయ్యేలా చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వీటిని తీసుకోవడం తగ్గించాలి.

★. కెఫీన్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరంలో అడ్రిలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి కాఫీని సాధ్యమైనంత తక్కువగా తీసుకోవడం ఉత్తమం.

★ ఒత్తిడి, ఆందోళనలు వంటివి తగ్గించుకోవడం కూడా ముఖమే. అలాగే ఈ కాలంలో శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే దుస్తులు, అది కూడా కాటన్ దుస్తుల్ని ధరిస్తే సౌకర్యవంతంగా ఉంటుంది.

---

వ్యాపార కుటుంబం ఆమెది. కానీ దానిపై ఆసక్తి లేదు. నాన్న కోసం తప్పక రావాల్సిన పరిస్థితి. 'సర్లే కొన్ని నెలలు చేసి నా వల్ల కాదు' అని చెప్పేద్దాం అను కున్నారు. అలాంటి ఆమె పాదరక్షల సంస్థ 'మెట్రో'ని దేశవ్యాప్తం ఎలా చేశారు? సంస్థను లాభాల బాటలో నడిపిస్తూ దేశంలోనే సంపన్న ముస్లిం మహిళగా ఎలా ఎదిగారో తెలియాలంటే ఫరా మాలిక్ భాంజీ ప్రయాణాన్ని చదివేయాల్సిందే!



చిన్నప్పుడు సెలవులొస్తే చాలు.. వాళ్ల 'మెట్రో షూస్'కి వెళ్లేవారట ఫరా. నాన్న, తాత కస్టమర్లకు పాదరక్షలు అందిస్తూ బిజీగా ఉంటే ఈమె గల్లాపెట్టె దగ్గర కూర్చొనేవారు. వాటిలో చిల్లర డబ్బులన్నీ లెక్క పెట్టడం ఆమెకో ఇష్టమైన వ్యాపకం. ఈమెది ముంబయి. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సొంతంగా ఏదైనా చేయాలనుకుంటున్న తనను తండ్రి కుటుంబ

# దేశంలోనే సంపన్న ముస్లిం మహిళగా..

వ్యాపారంలోకి ఆహ్వానించారు. 'మెట్రో బ్రాండ్స్'.. తాతగారి హయాంలో మెట్రోషూస్‌గా ముంబయిలో ప్రారంభమైంది. పేరున్న రిటైల్ సంస్థగా ఎదిగింది. సినిమా తారలు, ప్రముఖులు, ఎయిర్‌హోస్టెస్.. అంతెందుకు, ముంబయికి కొత్తగా ఎవరొచ్చినా తప్పక చూసే వాటిల్లో మా మెట్రో కూడా ఉండేది. అంత ఫేమస్ అయినా నాకు దానిపై ఆసక్తి ఉండేది కాదు. లెక్కలంటే ప్రాణం. దానికి సంబంధించి ఏదైనా చేయాలనుకున్నా. అదే నాన్నతో చెబితే 'వ్యాపారం కూడా లెక్కలకు సంబంధించు' అన్నారు. ఆ ఆలోచన నాకు కూడా బాగానే అనిపించింది. అందుకే సరేనన్నా'నంటారు ఫరా.

**బార్‌కోడ్ ప్రవేశపెట్టి...** ఏడాది.. ఎలాగోలా కళ్లు మూసుకుంటే సరిపోతుంది అనుకోలేదు ఫరా. కొన్నాళ్లు చేసినా తనదైన ముద్ర వేయాలనుకున్నారు. అది 2000వ సంవత్సరం. మార్కెటింగ్ విభాగంలో చేరారు ఆమె. అప్పటికి వాళ్ల దగ్గర కస్టమర్లకు కాగితపు రసీదులు ఇచ్చే విధానమే ఉండేది. దాన్ని డిజిటల్ బాట పట్టించాలి అనుకున్నారామె. ఉత్పత్తులకు బార్‌కోడ్ విధానం ప్రవేశపెట్టారు. దీంతో ధర కనుక్కొని, లెక్కలేసి రసీదులిచ్చే విధానానికి స్వస్తి పలికినట్టయ్యింది. సమయం ఆదా అవడమే కాదు, వ్యాపారమూ పెరిగింది. అది చూసి ఆమెను ఈ రంగంలోనే కొనసాగేలా ఒప్పించాలి అనుకున్నారు వాళ్ల నాన్న. ఆశ్చర్యంగా.. ఫరాకీ దీనిపై ఆసక్తి కలిగింది. దీంతో ఒక్కో విభాగం గురించి తెలుసుకున్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై భిన్న కోర్సులూ చేశారు. ఒక్కో మెట్టూ ఎక్కుతూ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. వారసురాలైనా ఈ క్రమంలో ఎన్నో ఇబ్బందులు. సప్లయర్లు తనతో మాట్లాడటం కాదు.. కనీసం ముఖం చూడటానికీ ఇష్టపడేవారు కాదు. పెద్దవాళ్లతో మాట్లాడతామనో, మగవాళ్లెవ్వరూ లేరా అనో అడిగేవారట. 'మీ సందేహాలేంటో చెప్పండి. నేనవి తీర్చలేను అనిపించినప్పుడు వాళ్లనే పిలుస్తా' అనే వారట. ఎంత ఓపిగ్గా అన్నీ వివరించేవారో.. అంతే కచ్చితంగానూ వ్యవహరిస్తారట. అలా తన పని తనంతోనే అడ్డంకులను దాటుకుంటూ వచ్చారు ఫరా.

**దేశవ్యాప్తంగా స్టోర్లు...** ఆన్‌లైన్ అమ్మకాలు ఇప్పుడు సర్వసాధారణం. కానీ.. దాదాపు 15 ఏళ్ల క్రితమే దానికి శ్రీకారం చుట్టారు ఫరా. 2010లో వెబ్‌సైట్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ అమ్మకాలు ప్రారంభించారు. అంతేకాదు.. అప్పటివరకూ సొంత తయారీ, దేశీ సంస్థల ఉత్పత్తులను రిటైలింగ్ చేసేది మెట్రో. దానికి విదేశీ పాదరక్షలను జోడించి 'మెట్రో బ్రాండ్స్'గా మార్చారు. 800కు పైగా శాఖలతో సంస్థను దేశమంతా విస్తరించారు. 'సాంకేతికత సాయంతో ఏ పనైనా సులువవుతుందని నమ్ముతాన్నేను. దాన్నే అనుసరించి విజయవంత మయ్యా. ఇక ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చింది. అలాంటప్పుడు విదేశీ ఉత్పత్తులను అందుబాటులోకి ఎందుకు తీసుకురాకూడదు అనుకున్నా'నసే ఫరా స్కెచర్స్, క్రాక్స్, క్లార్క్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం చేసుకొని పాదరక్షల రంగంలో మెట్రోని లీడర్‌గా నిలిపారు. ఫ్యాషన్, ఆధునిక ధోరణులను అందిపుచ్చుకోవడంలో ఫరా ఎప్పుడూ ముందే అంటారంతా. ఆమె మాత్రం పొరపాట్లు చేస్తే నాన్న కోపపడకపోగా వెన్ను తట్టేవారు. తప్పులు చేయందే నేర్చుకోవడం ఎలా సాధ్యమనేవారు. అలా నాకు ప్రయోగాలు చేసే అవకాశం దక్కింది అని నవ్వేస్తారామె. 2021లో మెట్రోని ఐపిఓగానూ తీసుకొచ్చారు. నాయకురాలిగా ఫోర్బ్స్ జాబితా కెక్కారు. అన్నట్టూ దేశంలోనే అత్యంత సంపన్న ముస్లిం మహిళ ఫరానే! ఆమె రూ.28 వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు.

---

# తెలియకుండానే ఖర్చు !

ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కనిపించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సులు వెంటబెట్టుకొచ్చేస్తారు. అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తు న్నాయనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?

✪ కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అనుకూలించక కొనలేరు కొందరు. అదలా మనసులో నాటుకుపోతుందేమో.. సొంతంగా సంపాదించడం మొదలు పెట్టాక తెలియకుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అల మరాలు నింపేస్తారుగా అంటే.. దానికీ కారనముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వా సంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణులను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోకపోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైనట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు.



✪. బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించాలనుకుంటారు. తీరా ఏ కాటుకో, మరేదో కనిపించదు.. చూసేవాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండాలన్న తాపత్రయంలో తెలియకుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు.

✪ ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తులకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరిష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసు కోవడం ఒక్కటే మార్గం. ప్రయత్నిస్తారా మరి?

---

# తినేముందు నీళ్లలో నానబెట్టాలి!

మామిడి పండ్లను చూస్తే క్షణమైనా ఆగలేం.. వాటి రుచిని ఆస్వాదించే దాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆతృతే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ పండ్లను తినే ముందు కాసేపు నీళ్లలో నానబెట్టడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

ఎంతసేపు నానబెట్టాలి ?

.. 'ఎ', 'సి', 'ఇ', 'కె', 'బి', విటమిన్లతో పాటు ఫోలేట్..




వంటి పోషకాలు మిళితమై ఉన్న మామిడి పండ్లు రుచిలోనేకాదు ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే ! ముఖ్యంగా చర్మం, జుట్టు సంరక్షణ విషయాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అయితే ఈ ప్రయోజనాలన్నీ చూకూరాలంటే తినే ముందు వాటిని 1-2 గంటల పాటు నీటిలో నానబెట్టడం మంచిదంటున్నారు. ఒకవేళ వెంటనే తినాలనుకునే వారు కనీసం పావుగంట పాటైనా నీటిలో నానబెట్టాలట!

**చలువ చేస్తుంది ! ...** వేసవిలో తప్ప ఇతర సీజన్లలో దొరకవని కొందమంది అమితంగా వీటిని లాగించేస్తుంటారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తవుతుంది. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖంపై మొటిమలు.. వంటివి తలెత్తుతాయి. ఈ సమస్యలను దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీళ్లలో నానబెట్టాలి. తద్వారా పండ్ల నుంచి శరీరంలో వేడి ఉత్పత్తి చేసే గుణాలు తొలగిపోతాయంటున్నారు నిపుణులు.

**రసాయనాలు తొలగాలంటే...**

మామిడి పండ్లు త్వరగా పండడానికి వివిధ రకాల రసాయనాలు ఉపయోగిస్తారన్న విషయం తెలిసిందే. ఇలా వాడిని రసాయనాలు పండు తొక్కపై చేరతాయి. అది గమనించకుండా వాటిని ఆదరాబాదరాగా శుభ్రం చేసుకొని తీసుకుంటే.. ఆరోగ్యానికే ప్రమాదం! తద్వారా వివిధ ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీటిలో నానబెట్టడమొక్కటే మార్గం! తద్వారా పండు తొక్కకు అంటుకున్న రసాయనాలు తొలగిపోతాయి.

**బరువూ తగ్గచ్చు!...** మామిడి పండ్లలో ఉండే ఫైటో కెమికల్స్, బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు కణాలు కొవ్వు సంబంధిత జన్యువులపై ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలో మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల ఈ సమ్మేళనాల గాఢత తగ్గి, శరీరానికి హానికరమైన కొవ్వుని కరిగించడంలో తోడ్పడుతాయి. తద్వారా బరువూ అదుపులో ఉంచుకోవచ్చు. ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చు. అయితే బరువు తగ్గాలంటే మాత్రం పండ్లను షేక్స్, స్మూతీస్ రూపంలో కాకుండా నేరుగా తినడమే మంచిదంటున్నారు నిపుణులు.



---

# సెలవుల్లో పిల్లలకు నైపుణ్యాలు

**వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటున్నారు నిపుణులు.** ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిద్దామిలా.. ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవుతాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి.



★ పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి.

★ సెలవుల్ల కూడా తరగతులు, చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. అటా కాకుండా మీరేం నేర్పించాలనుకున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది.

★ సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాట్లాడటం, మసలుకోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయ పడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి.

---

**చెలి చిట్కా**

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది.

---

# గాజుని సులువుగా మెరిపిద్దాం !

ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటితో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.



✪ గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్, లేదా కుచ్చుల నరబష్‌తో శుభ్రపరిస్తే సరి.

✪ గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.

✪ కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు.

✪ గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహారపదార్థాలు, తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవుతాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు.

---

# బాధ్యతల నడుమే భగవద్భక్తి

ఒకసారి **రామకృష్ణ** పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు వచ్చాడు. అతడు గురువర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవంతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు అది విన్న రామకృష్ణ పరమహంస నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెంత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అల జడులు ఉండవు. ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలనే చూడు. ధాన్యం దంచుతుంటారు. రోట్లో గింజల్ని కదిలిస్తుంటారు. నలిగిన గింజల్ని పైకి తోడుతుంటారు. మరోవైపు పక్కనున్న చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలు దారులతో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా, రోకలి పోటుకు చేయి ఎక్కడ నలిగి పోతుందోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీదే ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధులు నిర్వహించాలి. మిగిలిన మూడొంతులా భగవంతుడి మీదుంచాలి అంటూ హితవు పలికారు.



ఆధ్యాత్మికం

---

# తోతాపురి మామిడి పచ్చడి

**కావాల్సినవి :** తోతాపురి పచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం-చిన్నముక్క, పచ్చిమిర్చి-నాలుగు, నువ్వులు-రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు-తగినంత, తాలింపు కోసం, జీలకర్ర, ఆవాలు-అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** మామిడికాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రంగా కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పు వేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూనె లేకుండా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు, అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది.




# టీమిండియా హెడ్ కోచ్‌కు దిగ్గజాలు ఢీ

## రేసులో ముందున్న ఎన్‌సిఎ చీఫ్ లక్ష్మణ్



**ఢిల్లీ:** క్రికెట్ జట్ల విజయాల్లో ప్రధాన కోచ్ పాత్ర కీలకంగా ఉంటుంది. ప్లేయర్లను మెరికల్లా తీర్చి దిద్దే బాధ్యత వారికి శిక్షణ ఇచ్చే కోచ్ సత్తాపైనే ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలోనే రాహుల్ ద్రవిడ్ శిక్షణ సారథ్యంలో గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు టీ 20 ప్రపంచ కప్‌లో సెమీ ఫైనల్‌లో ఓడిపోయింది. పొట్టి వరల్డ్‌కప్-2021 తర్వాత రవిశాస్త్రి స్థానం లో మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెచ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అయితే 2023 వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత అతని కాంట్రాక్ట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పొడిగించింది. త్వరలో జరిగే టీ 20 ప్రపంచ కప్‌తో ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగియనుంది. ఈ కాంట్రాక్ట్ ఈఏడాది జూన్ నెల చివరి వరకూ మాత్రమే చెల్లబాటు అవుతుంది. కానీ ద్రవిడ్‌కు మరోసారి పొడిగింపు ఇచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో టీమిండియాకు త్వరలో కొత్త ప్రధాన కోచ్ వచ్చే అవకాశం ఉంది. దీంతో టీమిండియాకు తదుపరి ప్రధాన కోచ్ ఎవరు అనే చర్చ ఇప్పుడు మొదలైంది. అదే సమయం లో కొత్తకోచ్ పదవికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా ప్రకటించారు. కొత్త కోచ్‌గా భారతీయ క్రికెటర్ లేదంటే విదేశీ ఆటగాడైనా రావొచ్చని సంకేతాలు ఇచ్చాడు. అంతేకాకుండా ద్రవిడ్ కోరుకుంటే హెడ్‌కోచ్ పదవికి మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని, అయితే మునుపటిలా ఆటోమేటిక్ పొడిగింపు ఉండదని తేల్చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని టీమిండియా ప్రధాన కోచ్ పదవికై పలువురు క్రికెట్ దిగ్గజాలు ఢీ అంటే ఢీ అంటున్నాయి. టీమిండియా కోచ్ పదవికి ముఖ్యంగా క్రికెట్‌లో దిగ్గజ ప్రముఖ ప్లేయర్లు ఐదుగురు పోటీ పడుతున్నారు. వీరిలో టీమిండియా సొగసరి బ్యాటర్, నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్ రేసులో ముందున్నాడు. గతంలో రాహుల్ ద్రవిడ్ గైర్హాజరీతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అతడికి ఇన్ ఛార్జి ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ జస్టిస్ లాంగర్ కూడా టీమిండియా ప్రధాన కోచ్ పదవికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ ఆల్ రౌండర్ టామ్ మూడీ కూడా హెడ్‌కోచ్ రేసులో ఉన్నాడు. మూడీ గతంలో శ్రీలంక క్రికెట్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ప్రపంచ కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించిన అజయ్ జడేజా కూడా భారత్ క్రికెట్‌కు కోచ్ పదవి కోసం పోటీ పడుతున్నాడు. అయితే జడేజా ఎంపికపై పెద్దగా అంచనాలు లేవు. కానీ అజయ్ జడేజా సారథ్యంలోని వన్డే ప్రపంచ కప్ అద్భుత ప్రదర్శన చేసింది. వీరితో పాటు గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా కూడా టీమిండియా కోచ్ పదవికి పోటీ పడుతున్నాడు. అతని మార్గదర్శకత్వంలో గుజరాత్ టైటాన్స్ జట్టు అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలిచింది. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈసారి కూడా గుజరాత్ బాగానే ఆడటం విశేషం.



## పరుగులో దీక్ష సరికొత్త జాతీయ రికార్డు

**ఢిల్లీ:** భారత్ ట్రాక్ అథ్లెట్ కెఎం దీక్ష మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో సరికొత్త జాతీయ రికార్డును సృష్టించింది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న సౌండ్ రన్నింగ్ ట్రాక్ ఫెస్ట్‌లో భాగంగా ముగిసిన ఫైనల్ రేసును 4:4:78 నిముషాల్లో పూర్తి చేసిన దీక్ష మూడో స్థానంలో నిలిచింది. 2021లో హర్మిలన్ బెయిన్స్ నెలకొల్పిన 4:05:39 నిముషాల రికార్డును బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో మహిళల 5వేల మీటర్ల రేసును పారుల్ చౌదరి 15:10:69 నిముషాల్లో పూర్తి చేసి ఐదోవ స్థానం దక్కించుకుంది. పురుషుల 5వేల మీటర్ల రేసులో అవినాష్ సాబ్లే 13:19:30 నిముషాల్లో పూర్తి చేసి పదో స్థానంతో సరిపెట్టుకున్నాడు.



## ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** సౌత్ ఈస్ట్రన్ కాన్ఫరెన్స్ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం దక్కింది. ఫ్లోరిడా వేదికగా జరుగుతున్న ఈ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ అథ్లెట్ పర్వేజ్ ఖాన్ స్వర్ణ పతాకాన్ని సాధించాడు. పురుషుల 1500 మీటర్ల రేసును పర్వేజ్ 3నిముషాల 42.73 సెకన్లలోనే పూర్తి చేసి ఈ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. హర్యానాలోని మేవాత్ జిల్లా చహల్కా గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన 19 ఏండ్ల ఈ కుర్రాడు ఇదే టోర్నీ 800 మీటర్ల రేసులో కాంస్యం కూడా సాధించడం విశేషం.



## పాత గొడవలకు గుడ్‌బై: కోహ్లితో గంగూలీ అలయ్ బలయ్

**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ విరాట్ కోహ్లి, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ అధ్యక్షుడు, ఢిల్లీ క్యాపిటల్స్ డైరక్టర్ సౌరవ్ గంగూలీ తమ పాత వివాదాలు, పంచాయితీలకు గుడ్‌బై చెప్పారు. గత పాత విషయాలన్నింటినీ మరిచి ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో 17లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 47 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు ఒకరికొకరు అభినందనలు తెలుపుకొంటున్న క్రమంలో సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లి ఒకరికొకరు తారసపడ్డారు. కోహ్లిని చూసిన గంగూలీ అతని గౌరవార్థం క్యాప్‌ను తీసేసి మరీ అభినందనలు తెలిపాడు. అనంతరం ఇద్దరూ హగ్ చేసుకున్నారు. దీంతో ఫ్యాన్స్ తమదైన శైలిలో స్పందిస్తున్నారు. మొన్న గంభీర్, నేడు గంగూలీ తమ పాత పంచాయితీలను మరిచి కోహ్లితో స్నేహ పూర్వకంగా మెదలడం బాగుందని కామెంట్లు చేస్తున్నారు. కాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షునిగా గంగూలీ ఉన్నప్పుడే టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తిస్తున్న కోహ్లిని దాని నుండి తప్పించారు. కోహ్లికి చెప్పే ఈ నిర్ణం తీసుకున్నామని గంగూలీ మీడియా ముందు చెప్పాడు. అయితే కెప్టెన్సీ మార్పు విషయంపై తనకు ఎవరూ సమాచారం ఇవ్వలేదని అప్పట్లో కోహ్లి అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీంతో గంగూలీ, కోహ్లి మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. తనపై ఒత్తిడి తగ్గించుకు నేందుకు కోహ్లి టీ 20 ఫార్మాట్ సారథ్య బాధ్యతలను వదిలేయగా, 2023 వన్డే ప్రపంచ కప్ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రోహిత్ శర్మను సారధిగా నియమించింది. వన్డే కెప్టెన్సీ వదులుకునేందుకు కోహ్లి సముఖంగా లేకపోవ డంతో చెప్పాపెట్టకుండా రోహిత్ శర్మ పరిమిత ఓవర్ల కెప్టెన్ అని ప్రకటించింది. ఈ నిర్ణయంపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. కోహ్లి సైతం మీడియా ముఖంగా అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశాడు. ఆ తర్వాత టెస్ట్ కెప్టెన్సీని కూడా వదులుకున్నాడు. అప్పటి నుండి కోహ్లి, గంగూలీ ఎక్కడైనా అనుకోకుండా తారసపడినా ఎడమొహం, పెడమొహంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇద్దరి మధ్య ఇప్పుడు ఏమైందో ఏమో ఐపీఎల్ 2024 పుణ్యమా అని పాత గొడవులకు స్వస్తిపలికి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని హత్తుకున్నారు.

# హెచ్చుతగ్గులున్నా లాభాల్లోనే ముగింపు

**ముంబయి, మే 13:** సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న వేళ స్టాక్ మార్కెట్ల ప్రారంభంలో కొంత హెచ్చుతగ్గులున్నప్పటికీ క్రమేపీ నిఫ్టీ, సెనెక్స్‌లు రికవరీ అయ్యాయి. 50 నిఫ్టీ సూచి 22,050 పాయింట్ల వద్ద ముగిసింది. మెటల్, ఆయిల్‌అండ్ గ్యాస్ సూచీలు మద్దతుతో రికవరీఅయింది. ఐటి రియాల్టీ స్టాక్స్ ఒత్తిడికి లోనయ్యాయి. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. వచ్చే వారం అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా రానుండటంతో స్టాక్ మార్కెట్లలో ట్రేడర్లు ఎంతో ఉత్కంఠతో ట్రేడింగ్ చేస్తున్నారు. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 260.30 పాయింట్లు పెరిగి 72,664.47 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ 50సూచి 97.70 పాయింట్లు పెరిగి 22,055.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీలో బ్యాంక్‌సూచి దిగువస్థాయిలోనే ముగిసింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.81శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచి కూడా 0.80 శాతం ముందుకు సాగింది. మార్కెట్లలో బిఎస్ఇపరంగా 2214 షేర్లు పెరిగాయి. 1591 షేర్లు కొంత మేర పతనం చవిచూసాయి. మొత్తం 126 కంపెనీల షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. 10యేళ్ల బెంచ్‌మార్క్ బాడ్లు 0.11శాతం క్షీణించాయి. 7.127కొనసాగాయి. అంతకుముందు ముగింపు 7.135గా ఉంది. విదేశీ మార్కెట్లపరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5000గా కొనసాగింది. అంతకు ముందురోజు 83.4800 కంటే కొంత మేర పెరిగింది. ఎంఎస్ఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ జూన్ ఐదో తేదీ నాటికి సెటిల్‌మెంట్ల పరంగా చూస్తే 1.65శాతం పెరిగి 72,822 రూపాయలుగా నడిచాయి. యుఎస్ పదేళ్ల బాండ్ల రాబడులు 0.16శాతం పెరిగి 4.457గా నడిచాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు జులై నాటికి చూస్తే 61 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 84.49 దార్లుగా నడిచింది. యుఎస్ డౌజోన్స్ సూచి ఫ్యూచర్స్ 87 పాయింట్లు పెరిగాయి. యూరోపియన్ స్టాక్స్ వారాంతంలో పెరిగాయి. బ్రిటన్ మాంద్యం నుంచి బయటపడటంతో జిడిపి 0.6శాతం వృద్ధి నమోదు చేసింది. ఆసియా మార్కెట్లు వాల్‌స్ట్రీట్ కదలికలకు అనుగుణంగా కొనసాగాయి. పేటిఎం షేర్లు ఐదుశాతం ఎగువన ముగిసాయి. సిప్లా 1.42శాతం క్షీణించింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ 4.44శాతం పెరిగింది. నికరలాభాల్లో వృద్ధి ఇందుకు మద్దతిచ్చింది. డా.లాల్ పాథ్‌ల్యాబ్స్ 5.38శాతం పెరిగింది. కంపెనీ లాభాలు 49.03శాతం పెరగడమే ఇందుకు కారణం. అలాగే పాలిక్యాబ్ ఇండియా కూడా 6.7శాతం పెరిగింది. ఎబ్బట్ ఇండియా 3.18శాతం పెరిగింది. రిలాక్సో ఫుట్‌వేర్ 0.92శాతం క్షీణించింది. మహానగర గ్యాస్ కూడా 2.11శాతం క్షీణించింది. ఆయా కంపెనీల త్రైమాసిక ఫలితాలే స్టాక్స్‌ను ప్రభావితం చేసాయి.



## క్షీణించిన టాటా మోటార్స్..

**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సోమవారం టాటా మోటార్స్ స్టాక్ ఒక్కసారిగా క్షీణించింది. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 9శాతానికి పైగా పతనం కావడంతో మార్కెట్ సూచీలు కూడా భారీ నష్టాలను నమోదు చేశాయి. వాస్తవానికి తాజాగా టాటా మోటార్స్ విడుదల చేసిన నాలుగో త్రైమాసిక ఫలితాల్లో క్రమంలో స్టాక్ 10 శాతం మేర క్షీణించి ఇంట్రాడేలో షేరు ధర రూ.950 స్థాయికి పడిపోయింది. జనవరి-మార్చి త్రైమాసిక కాలంలో టాటా మోటార్స్ యేడాది ప్రాతిపదికన నికర లాభం 222శాతం పెరిగి రికార్డుస్థాయిలో రూ.17,407 కోట్లకు చేరుకుంది. అమ్మకాల పెరుగుదల, ముడి సరుకుల ధరలు, ఉత్తమ పనితీరు వంటి అంశాలు నాలుగో త్రైమాసిక ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో త్రైమాసిక కాలంలో కంపెనీ ఆదాయం గత యేడాదితో పోలిస్తే 13శాతం పెరిగి రూ.1.2 లక్షల కోట్లకు చేరుకుంది. కంపెనీ



యేడాది ప్రాతిపదికన లాభాలు మూడింతలయ్యాయి. కంపెనీ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినప్పటికీ, మార్కెట్లోని ఇన్వెస్టర్లు కంపెనీ భవిష్యత్తు అమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అత్యుత్తమ పనితీరు కనబరిచినప్పటికీ, దలాల్ స్ట్రీట్‌లో ట్రేడర్లను ఆకట్టుకోవడంలో విఫలమైందని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి కంపెనీ వద్ద నగదు నిల్వలు మెరుగుపడడంతో పాటు అప్పులు తగ్గాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లపై బ్రోకరేజ్ కంపెనీల అభిప్రాయాన్ని పరిశీలిస్తే, జెపి మోర్గాన్ టాటా మోటార్స్‌పై బుల్లిష్‌గా ఉంది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను తాజాగా రూ.1,115కి పెంచింది. మరో బ్రోకింగ్ సంస్థ జెఫరీస్ టాటా షేర్లపై బై రేటింగ్ అందిస్తూ భవిష్యత్తు టార్గెట్ దరను రూ.1,250గా ప్రకటించింది. ఇదే క్రమంలో జెఎల్ఆర్ డిమాండ్ ప్రమాదాన్ని ఎదుర్కోగలదని అంచనా వేసినందున నోమురా స్టాక్‌ను బై రేటింగ్ నుంచి న్యూట్రల్‌కి తగ్గించింది.

## జేబులు ఖాళీ చేస్తున్న యుపిఐ..




**న్యూఢిల్లీ, మే 13:** యుపిఐ చెల్లింపులు చేసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంద్రప్రస్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఢిల్లీ యుపిఐ చెల్లింపులపై చేసిన అధ్యయనంలో షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. చాలా మంది ప్రజలు యుపిఐ, ఇతర డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫారమ్‌లు నగదు బదిలీ ప్రక్రియను మునుపటి కంటే చాలా సులభతరం చేశాయని అనేకమంది అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజలు యుపిఐ చెల్లింపుల ద్వారా డబ్బును ఖర్చుచేస్తున్న తీరు విషయంలో షాకింగ్ విషయాలు వెలుగులోకివచ్చాయి. చేతితో డబ్బు ఖర్చు చేయకుండా యుపిఐ చెల్లింపుల వల్ల అనవసర ఖర్చులు ప్రజలు ఎక్కువగా చేస్తున్నట్లు వెల్లడైంది. తాజా అధ్యయనం ప్రకారం యుపిఐ, ఇతర డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించడం వల్ల భారతదేశంలో చెల్లింపుల వ్యవస్థ మరో కోణం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి రావడం నగదు లావాదేవీలను చాలా సులభతరం చేసింది. ప్రజలు అధికంగా వినియోగిస్తున్న యుపిఐ పేమెంట్స్ ప్రజలు తమ డబ్బును ఖర్చు చేసే విధానంపై భారీ ప్రభావాన్ని చూపుతున్నట్లు వెల్లడైంది. రూపాయినుంచి లక్ష వరకు ఎంత చెల్లించాలన్నా ప్రజలు ఫోన్ తీసి స్కాన్ చేసి చెల్లింపుల చేసేస్తున్నారు. నేరుగా నగదును వినియోగించడం చాలా వరకు తగ్గించేశాయి. అలాగే చిన్న కిరాణా దుకాణం నుంచి ఎక్కడికి వెళ్లినా ఏ వస్తువు కొనుగోలు చేసినా 75శాతం మంది ప్రజలు ఎక్కువ ఖర్చు చేశారని వెల్లడైంది. సర్వే ప్రకారం దాదాపు 81శాతంమంది వ్యక్తులు రోజువారీగా యుపిఐ లావాదేవీలను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే యుపిఐవల్ల చెల్లింపులు సులభతరంగా మారాయని 91.5శాతం మంది ప్రజలువెల్లడించారు. ఇదేక్రమంలో వ్యక్తులు యుపిఐ ద్వారా సగటు రోజుకు రూ.200 ఖర్చు చేస్తున్నట్లు వెల్లడైంది. ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీల సంఖ్య దేశంలో 1,330 కోట్లకు చేరుకున్నాయి.


## 30% పెరుగుతున్న సిఎన్‌జి అమ్మకాలు

**ముంబై, మే 13:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిఎన్‌జి వాహనాల అమ్మకాలు 30శాతం వరకు పెరుగుతాయని అంచనా వేస్తోంది. దాంతో మొత్తం సిఎన్‌జి వాహనాల సంఖ్య 6 లక్షల యూనిట్లకు చేరుకుంటాయని కంపెనీ సీనియర్ అధికారు తెలిపారు. అంతేకాకుండా 2024-25లో కంపెనీ దాదాపు 3 లక్షల యూనిట్లను ఎగుమతి చేయాలనే లక్ష్యంతో ఉంది. దీనికోసం గతేడాది ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 4.50 లక్షల సిఎన్‌జి కార్లను తయారు చేశాము. ఈ సారి 6 లక్షల మార్కును దాటాలని ఆశిస్తున్నాం. హర్యానాలోని మానేసర్ ప్లాంటులో కంపెనీ సామర్థ్యాన్ని యేడాదికి లక్షల యూనిట్లకు పెంచడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరకుంటామని కంపెనీ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ రాహుల్ భారతీ చెప్పారు. ప్రస్తుత మార్కెట్లో ఎర్టిగా సిఎన్‌జి కార్లకు డిమాండ్ అత్యధికంగా ఉండడం వల్ల సరఫరా సమస్యలు తలెత్తాయని, దాన్ని అధిగమించేందుకే మానేసర్ ప్లాంటులో ఉత్పత్తి పెంచుతున్నట్లు రాహుల్ వెల్లడించారు. కాగా మారుతిసుజుకీ 2023-31 నాటికి యేటా 40లక్షల వాహనాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా ఉంది. ఇది ప్రస్తుతం ఉన్న దానికి రెట్టింపు కావడం విశేషం.




## జొమాటో నికర లాభం రూ.175 కోట్లు

**ముంబై, మే 13:** దేశంలోని ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ వ్యాపారంలో ఉన్న స్టార్టప్ సంస్థ జొమాటో తన మార్చి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జొమాటో జనవరి-మార్చి త్రైమాసిక కాలానికి రూ.175 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. గత యేడాది మార్చి త్రైమాసికంలో జిమాటో రూ.188 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన విషయం విదితమే. ఫుడ్ అగ్రిగేటర్ ఆదాయంలో వరుసగా నాలుగో త్రైమాసికంలో లాభదాయకంగా ఉంది. ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మందగించిన డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 73శాతం పెరిగి రూ.3,562 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ.2,056 కోట్లుగా నమోదైంది. ఫుడ్ డెలివరీ కంపెనీ స్టాక్ ధర దాని ప్రధాన వ్యాపారంలో లాభదాయకత పెరగడం, క్విక్ డెలివరీ విభాగం బ్లింకిట్ వేగవంతమైన వృద్ధి నేపథ్యంలో పుంజుకుంటోంది. అలాగే జొమాటోకు చెందిన బ్లింకిట్ లాభాలు పెరుగుతాయని గోల్డ్‌మన్ శాచ్ గ్రూప్ అంచనా వేస్తోందని విశ్లేషకుడు మనీష్ అదుకియా ఇటీవలి నోట్‌లో రాశారు. గతంలో ఇన్వెస్టర్లు జొమాటో క్విక్ కామర్స్ ప్లాన్లపై అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, మెరుగుపడుతున్న ఆదాయాలు, తాజా ఫలితాలతో ఆందోళనలు తగ్గాయి. కంపెనీ తాజాగా ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ కింద 18.2 కోట్ల షేర్లను కేటాయించేందుకు షేర్ హోల్డర్ల అనుమతి కోరింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ రూ.3,500 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. కొత్త పిఎస్ఐపి ప్లాన్ ఆమోదించబడిన తర్వాత సాధారణంగా కొన్ని సంవత్సరాల్లో ఉద్యోగులకు మంజూరు చేయబడతాయి. తాజాగా మార్చి త్రైమాసికంలో జొమాటో స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఖర్చు రూ.161 కోట్లకు పెరిగింది. గడచిన యేడాది ఇదే సమయంలో ఇది కేవలం రూ.84 కోట్లుగా ఉంది.




# వాణిజ్యం

## బోనస్ షేర్లతో కిక్ ఇస్తున్న లిక్కర్ స్టాక్

**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్మాల్ క్యాప్ లిక్కర్ స్టాక్ జిఎం బ్రూవరీస్ కంపెనీ మాత్రం ఇన్వెస్టర్లకు కిక్ ఇస్తోంది. కంపెనీ వరుసగా నాలుగో సారి షేర్ హోల్డర్లకు బోనస్ షేర్లను ప్రకటించడంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. చిన్న లిక్కర్ తయారీ సంస్థ తన పెట్టుబడి దారులకు భారీ బహుమతిని సిద్ధం చేసింది. తాజాగా అర్హులైన ఇన్వెస్టర్లకు బోనస్ రూపంలో ఉచిత షేర్లను అందించాలని చూస్తోంది. జిఎం బ్రూవరీస్ తన ఎక్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం మే 27న నిర్వహించనున్న డైరెక్టర్ల బోర్డు సమావేశంలో బోనస్ షేర్ల కేటాయింపును పరిశీలించి ఆమోదించనున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రూ.765స్థాయికి చేరుకున్నాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు నాలుగోసారి బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వబోతోంది. దీనికి ముందు




మద్యం కంపెనీ మే 2014లో 1:4 నిష్పత్తిలో తన వాటాదారులకు బోనస్ షేర్లను అందించింది. అప్పట్లో కంపెనీ ప్రతి 4 షేర్లకు ఒక బోనస్ షేర్‌ని బహుమతిగా ఇచ్చింది. దీని తర్వాత 2016లో 1:4 నిష్పత్తిలో బోనస్ షేర్లను అందించగా, చివరిగా మూడోసారి మే 2018లో కంపెనీ తన పెట్టుబడిదారులకు 1:4 నిష్పత్తిలోబోనస్ షేర్లను ప్రకటించింది. అయితే తాజాగా కంపెనీ మరోసారి అర్హులైన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించనున్నట్లు తెలిసింది. గడచిన యేడాది కాలంలో జిఎం బ్రూవరీస్ షేర్లు 35శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మే 15, 2023న రూ.569.30 వద్ద ఉన్న కంపెనీషేర్ ధర మే 13, 2024 నాటికి పెరిగి రూ.765 స్థాయికి చేరుకుంది. కంపెనీ షేర్లు గడచిన 6నెలల్లో 15శాతం కంటే ఎక్కువ పెరిగాయి. అలాగే బిఎస్ఇలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి రూ.825గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.548.65గా ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 1,370 కోట్ల రూపాయలుగా ఉంది. కంపెనీ ప్రమోటర్లు అత్యధికంగా 74.43 శాతం వాటాను హోల్డ్ చేస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.